అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్-హనుమకొండ

ములుగు, భూపాలపల్లి, జనగామ, మహబూబాబాద్

నవతెలంగాణ పాఠకులకు, ప్రకటన కర్తలకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు, కార్మికులు, ప్రజలు అందరికి

ప్రపంచ కార్మిక దినోత్సవం **మేడే శుభాకాంక్షలు**

నవతెలంగాణ మేడే ప్రత్యేక సంచిక

8 పేజీలు | బుధవారం 01 మే 2024 | www.navatelangana.com

లేబర్ కార్డును సద్వినియోగం చేసుకోవాలి



అసిస్టెంట్ లేబర్ అధికారి వి వినోద

వివరాలు 3లో...

శ్రామికవర్గ చైతన్యానికి ప్రతిరూపం మేడే



సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కట్ల నరసింహాచారి

'ఉపాధి'లో సగటు వేతనం రూ.300



(ఫైల్)

ఉత్తర్వులు సరే.. అమలేదీ..?
కూలీల్లో ఆందోళన

ఉపాధి హామీ చట్టం కమ్యూనిస్టు పార్టీల మార్గదర్శకత్వంలో యూపీఏ ప్రభుత్వం తీసుకువచ్చింది. కూలీలకు భద్రత కల్పించే ఉద్దేశంతో ఈ చట్టాన్ని అమలు చేశారు. ఈ చట్టం కింద పనిచేస్తున్న కూలీలకు సగటు వేతనం రూ.300 చెల్లించాలని గత నెలలో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కానీ ఈ ఉత్తర్వులు నేటికీ అమలు కావడం లేదు. హన్మకొండ జిల్లాలో సగటున కూలీకి రూ.160.50 మాత్రమే దక్కుతుందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ప్రపంచ కార్మికులు మేడేను ఘనంగా జరుపుకుంటున్న ఈ తరుణంలో వ్యవసాయ కూలీల దుస్థితిని 'నవతెలంగాణ' పరిశీలించి పాఠకుల ముందుకు తీసుకొస్తోంది.

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వివరాలు 6లో...



ఎన్నాండ్లు... ఎదురు చూపులు ?

బోనస్ డబ్బుల కోసం కార్మికుల నిరీక్షణ

వివరాలు 7లో...

మే డే సంబరాలను విజయవంతం చేయాలి

సీపీఎం మండల కార్యదర్శి దుండి వీరన్న



నవతెలంగాణ-మరిపెడ

ప్రపంచ కార్మికుల దినోత్సవం 138వ మే డే ఉత్సవాలను అంగన్వాడి ఉద్యోగులు, మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ కార్మికులు, కర్షకులు, మహిళలు, ప్రభుత్వ, ప్రవేట్ కార్మిక సంఘాల ఉద్యోగులు ఆటో కార్మికులు, హమాలీలు, భవన నిర్మాణ కార్మికులు తదితర కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున హాజరై బుధవారం జరిగే మేడే సంబరాలలో పాల్గొనాలని సీపీఎం మండల కార్యదర్శి దుండి వీరన్న, బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్స్ యూనియన్ మండల అధ్యక్షులు కొండ ఉప్పలయ్యలు పిలుపు నిచ్చారు. మంగళవారం మేడే ఏర్పాట్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎం-సీఐటీయూ ఆధ్వర్యంలో మండలంలోని 36 గ్రామాలలో మున్సిపాలిటీలో 10సెంటర్లలో కార్మిక జెండాలు ఎగరవేయనున్నట్లు వారు తెలిపారు. 13 రోజులలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ ప్రపంచ కార్మిక దినోత్సవం దాని యొక్క ప్రత్యేకతను గుర్తించి ఎన్నికల కమిషన్ మేడే ఉత్సవాలకు అనుమతులు ఇవ్వడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. వారు ఆదేశాల మేరకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు జరగకుండా కార్మికులు స్వచ్ఛందంగా తరలివచ్చి వారి వారి గద్దెల వద్ద జెండా ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు. కార్మిక ప్రదర్శన అనంతరం సభ ఉంటుందని వారు తెలిపారు. కావున కార్మిక సోదరులు ప్రతి ఒక్కరూ మేడే కార్యక్రమంలో పాల్గొనాలని వారు కోరారు.



కార్మిక ఐక్యతకు సంకేతం... మేడే దినోత్సవం



అమెరికా సామ్రాజ్యవాదుల శ్రమదోపిడికి వ్యతిరేకంగా 20 గంటలు పనిచేయాల్సిన దుర్భర పరిస్థితి నుండి 8 గంటల పనిదినం కోసం అమెరికన్ కార్మికవర్గం ఇచ్చిన పిలుపు యావత్ ప్రపంచ కార్మికవర్గాన్ని కదిలించింది. భూస్వామ్య పెట్టుబడీదారి వర్గాలకు వ్యతిరేకంగా శ్రామికవర్గం సాగించిన పోరాటాన్ని అణిచివేయటానికి పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ యంత్రాంగం దుర్మార్గమైనచర్యలకు పూనుకొన్నాయి. 8 గంటల పనిదినం కోసం 1886 మే 1వ తేదీ నుండి సమ్మెకు అమెరికాలోని కార్మికవర్గం పిలుపునిచ్చింది. మే 3వ తేదీన "మెకార్మిక్ హార్వెష్టర్ వర్క్స్" వద్ద సమ్మె చేస్తున్న కార్మికులపై పోలీసులు కాల్పులు జరుపగా 6గురు కార్మికులు అక్కడికక్కడే మరణించారు. ఈ సంఘటనకు నిరసనగా మే4వ తేదీన "హేమార్కెట్ స్క్వేర్"లో సభ ఏర్పాటు చేశారు. కార్మిక నాయకులు ఫార్సన్స్, స్పైస్, కార్మికులనుద్దేశించి ప్రసంగించారు. కొద్దిసేపట్లో సభ ప్రశాంతంగా ముగుస్తుందనగా పోలీసులు రంగప్రవేశం చేసి పథకం ప్రకారం బాంబు ప్రయోగించి విచ్చలవిడిగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 8 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోగా పెద్ద ఎత్తున కార్మికులకు గాయాలయ్యాయి. శ్రామిక వర్గం హక్కుల కోసం చేస్తున్న పోరాటానికి పెట్టుబడీదారి వర్గం ఇచ్చిన ప్రతిఫలం అది.

అనంతరం జరిగిన బూటకపు విచారణలో "హేమార్కెట్ స్క్వేర్"లో ప్రసంగించిన కార్మిక నాయకులు పార్సన్స్, స్పైస్లకు ఉరిశిక్ష, ఫియల్డన్, స్క్వాట్, లూయిలింగ్, ఆస్కార్ నీబ్లకు యావజ్జీవ జైలుశిక్ష విధించారు. ఉరిశిక్ష విధించిన నేపథ్యంలో సైతం, కార్మిక నాయకులు స్పైస్ కార్మిక వర్గ చైతన్యాన్ని గూర్చి హెచ్చరిస్తూ "మమ్మల్ని ఉరితీసి కార్మికోద్యమాన్ని తీరని కోరికలతో దీన స్థితిలో ఉన్న లక్షలాది కార్మికులు తమ విముక్తి సాధించుకునేందుకు సాగించే ఉద్యమాన్ని ఆపగలరనుకుంటే అలాగే ఉరితీయండి. ఇక్కడ మీరు ఒక నిప్పురవ్వను ఆర్పివేయవచ్చు కాని అక్కడ, ఇక్కడ మీ ముందు, వెనుక ఎక్కడపడితే అక్కడ అగ్నిజ్వాలలు ఎగిసిపడుతాయి. అది ఒక అంతర జ్వాల. దీనిని మీరు ఆపలేరు" అని స్పైస్ పేర్కొన్నారు. 1888 డిసెంబర్లో అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ లేబర్, ఆ తర్వాత 1889 జూలైలో 2వ అంతర్జాతీయ కార్మికసంస్థ, 1890 మే '1' తేదీన దేశవ్యాపిత సమ్మె ద్వారా "మేడే" పాటించాలని పిలుపునిచ్చాయి. మనదేశంలో మొదటిసారిగా 1862లో హౌరాలోని రైల్వే కార్మికులు 8 గంటలు పనిదినం కోసం సమ్మె చేశారు. 1923 మే1నమన దేశంలో మొట్ట మొదటి సారిగా మద్రాసు బీచ్లో కా॥సింగారవేలు చెట్టియార్ నాయ కత్వంలో మేడే జరిగింది. 1967లో పశ్చిమబెంగాల్లోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం 'మేడే'ను జీతంతో కూడిన సెలవుగా ప్రకటించింది. ప్రపంచబ్యాంకు, ఐఎమ్ఎఫ్ ప్రైవేటీకరణ విధానాల ఫలితంగా ప్రభుత్వరంగ సంస్థలప్రైవేటీకరణ, పెట్టుబడుల ఉపసంహరణ, కార్మికచట్టాలలో మార్పులు విఆర్ఎస్, పెన్షన్ సంస్కరణలు, ఉద్యోగుల సంఖ్య కుదింపు, డిఏ నిలుపుదల, ఎల్టిసి రద్దు, కంపాసినేట్ నియామకాల రద్దు, వివిధ రకాల అడ్వాన్సులు, అలవెన్సులు, సౌకర్యాలు, సదుపాయాల ఉపసంహర ణ వంటి అంశాలు కార్మిక వర్గాన్ని తీవ్ర పోరాటాల వైపు నెట్టుతున్నాయి. లాభాలు ఆర్జిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను సైతం ప్రైవేటీకరణ చేయటం ప్రభుత్వాలకు రివాజుగా మారింది. కార్మిక చట్టాలను లేబర్కోడ్లుగా మార్చుచేసే ప్రక్రియ యజమానులకు అనుకూలంగాను, కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీసేవిగాను ఉండి కార్మిక వర్గ భవిష్యత్తును సవాలు చేస్తున్నవి. దేశ కార్మిక వర్గంలో 60శాతంగా ఉన్న వ్యవసాయ కార్మికులకు సమగ్రచట్టం లేకపోగా వ్యవసాయచట్టాలలో మార్పులపేరుతో ప్రభుత్వం పెద్దఎత్తున రైతుల ప్రయోజనాలను దెబ్బతీసేందుకు ఉపక్రమించింది. ఇటీవల జరిగిన రైతాంగ పోరాటం, రైతుల, వ్యవసాయరంగ దయనీయ పరిస్థితు ను దేశ ప్రజల ముందుంచింది. సమరశీల రైతాంగ పోరాటానికి తలొగ్గి ఇచ్చిన హామీలను నెరవేర్చక పోవడంతో తిరిగి మరల దేశ రైతాంగం ఉద్యమానికి సంసిద్ధమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. దేశ కార్మిక వర్గంలో అధికశాతంగా వున్న అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించవలసివుంది. డబ్ల్యూటిఓ నిబంధనలకు తలొగ్గి దిగుమతులపై పరిమాణాత్మక ఆంక్షలు తొలగించటం వలన దేశీయ పరిశ్రమ దివాళాతీస్తోంది. చిన్న మరియు సూక్ష్మ తరహా పరిశ్రమలు అనేకం లక్ష లాదిగా మూతపడుతున్నాయి. అన్ని రకాల సీలింగులు తొలగిస్తూ, బోనస్ చెల్లింపుల చట్టానికి సవరణ తీసుకురావాలని కార్మికవర్గం పోరాటం చేస్తుండగా మరొక ప్రక్క ప్రభుత్వం పిఎఫ్పై వడ్డీ తగ్గింపు, ఏపిఎఫ్పై ఇన్కంటాక్స్ విధించటం, నూతన పెన్షన్ స్కీమ్ అమలు, పెన్షన్ నిధుల ప్రైవేటీకరణ వంటి చర్యల ద్వారా కార్మికులు సాధించుకున్న సదుపాయాలను హరిస్తున్నది. ఆర్థిక వ్యవస్థను దారిలో పెట్టాలనే సాకుతో, కఠిన నిర్ణయాలు పేరుతో ప్రభుత్వాలు ప్రకటించే కార్మిక వ్యతిరేక నిర్ణయాలను, సవాళ్ళను ఎదుర్కునే సంసిద్ధతతో కార్మికులు, ఉద్యోగులు భవిష్యత్తులో కార్యోన్ముఖు లవటం నేటి మన "మేడే" ప్రధాన కర్తవ్యం.

ఇన్సూరెన్స్, డిఫెన్స్, రైల్వేస్ వంటి కీలక రంగాలలో విదేశీ పెట్టుబడులను అనుమతించటంతోపాటుగా క్రమేపీ ఎఫ్డిఐ శాతాన్ని పెంచుతున్నారు. లాభాలలో ఉన్న పబ్లిక్రంగ సంస్థలను, దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న ఎల్ఐసి వంటి కీలక ఆర్థిక సంస్థలలో కూడా డిజిన్వెస్ట్మెంట్ విధానాన్ని అమలుచేస్తున్నారు. కార్మిక చట్టాలను లేబర్కోడ్లుగా మార్పు చేయడంతో పాటు వాటిని దేశ వ్యాప్తంగా అమలుచేయడానికి ప్రభుత్వం పూనుకుంటోంది.

సంస్కరణలను వేగవంతం చేయడంలో భాగంగా శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగాలను కల్పించే స్థానంలో "హైర్ అండ్ ఫైర్", కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానాలను అమలుపరుస్తున్న ఫలితంగా దేశంలో నిరుద్యోగం తారాస్థాయికి చేరింది. విదేశీ పర్యటనలకు ప్రాముఖ్యతనిస్తూ, పలు బహుళజాతి కంపెనీలను ఆహ్వానించటం చూస్తూనే ఉన్నాం. వ్యవసాయ రంగం కుదేలై బహిరంగంగా రైతులు ఆత్మహత్యలకు పాల్పడే దయనీయ పరిస్థితికి దేశం దిగజారింది. ప్రణాళికా సంఘాన్ని రద్దుచేయడం, "మేకిన్ ఇండియా" నినాదం, నోట్ల రద్దు, జిఎస్టి, న్యాయవ్యవస్థలో జోక్యం, బ్యాంకుల విలీనం, ఎల్ఐసి, బ్యాంకులు వంటి ఆర్థిక సంస్థల డిజిన్వెస్ట్మెంట్, రాజ్యాంగం ప్రసాదించిన ప్రజా-కార్మిక హక్కులను అణచివేయడం, పోరాటాలు, ఉద్యమాలపై నిర్బంధాలు వంటివి వివాదాస్పదంగా మారాయి.

దేశంలో కార్పొరేట్లే సంపదను సృష్టిస్తున్నారని, సంపద పంపిణీ ప్రభుత్వ బాధ్యత కాదని ప్రకటించి కార్పొరేట్ అధినేతలకి తన విధానమేమిటో తెలియపరచటంతో పాటు తీవ్రమైన ఆదాయ అంతరాలకు దారితీసే విధానాలకు ప్రభుత్వం పాల్పడుతున్నది. వివిధప్రభుత్వాలు ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, డిఏలు, పెన్షన్స్లో కోత విధించాలని నిర్ణయించాయి. కార్పొరేట్ వర్గాలకు రాయితీలు, పారిశ్రామిక వర్గాలకు ప్యాకేజీలు ప్రకటిస్తూ, కార్మిక, ఉద్యోగ వర్గ సదుపాయాలలో కోతలు విధించాలనే నిర్ణయాలు ఆమోదయోగ్యం కాదు. పాలకుల విధానాల వల్ల నష్టపోతున్న, కష్టాలకు గురి అవుతున్న వివిధ తరగతుల ప్రజానీకాన్ని ఐక్యం చేయడం ప్రభుత్వరంగ సంస్థలను, జాతీయ ఇన్సూరెన్స్ రంగాన్ని కాపాడుకోవడం, దేశ సమైఖ్యత, సమగ్రత, కార్మికవర్గ ఐక్యతకు ముప్పుతెచ్చే విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా కార్మికవర్గ ఐక్యతను నిలబెట్టుకోవడం నేటి మన "మేడే" కర్తవ్యం.

- జి.కిషోర్ కుమార్, 9440905501


14 ఏళ్లుగా కార్మిక సేవలో...

డీలర్, ప్రొప్రైటర్ ఇందుర్తి గోవిందరెడ్డి

సాయిరాం ఐరన్ అండ్ సిమెంట్ డీలర్..!

నవతెలంగాణ-మరిపెడ

కార్మికులకు నీడనిస్తూ వారికి ఉపాధి కల్పిస్తూ గత 14ఏళ్లగా కార్మిక సేవలో విశేష సేవలు అందించడం అభినందనీయం. మేడే సందర్భంగా సాయిరాం ఐరన్ అండ్ సిమెంట్ డీలర్ ప్రొప్రైటర్ ఇందుర్తి గోవిందరెడ్డిని పలకరించగా అనేక విషయాలు ఆయన **"నవతెలంగాణ"**తో పంచుకున్నారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం, జూపేడ గ్రామానికి చెందిన రైతుబిడ్డ గోవిందా రెడ్డి 2000 సంవత్సరంలో అనుకోకుండా మరిపెడ (బంగ్లా)లో సిమెంట్ డీలర్గా స్థిరపడ్డారు. ఆయన బతకడమే కాకుండా ఎంతో మందికి ఉపాధిని కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే హమాలి కార్మికులకు, ట్రాలీ, రిక్షా, భవన నిర్మాణం, సెంట్రింగ్, ఐరన్, తదితర రంగాలకు చెందిన ఎంతోమందికి రోజు ఏదో ఒక రకంగా సహాయాన్ని అందజేస్తారు. కరోనా కష్టకాలంలో 2000 మందికి ఉప్పు, పప్పు, బియ్యం కనీస వసతులు కల్పించి ఆదుకున్నారు. పనులేక పస్తులు ఉంటున్న భవన నిర్మాణ కార్మికులకు చేదోడు వాదోడుగా నిలిచి వారికి ఆర్థిక తోడ్పాటును అందిస్తూ వారికి అండగా నిలిచారు. ప్రతి ఎండాకాలంలో ఏసీ, కూల్ వాటర్ను కార్మికులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసి, చల్లని చెట్టు కింద నీడనిస్తూ ఉపాధి కల్పిస్తున్నారు. మే డే సందర్భంగా కార్మికులందరికీ టీ షర్టుల స్పాన్సర్ చేస్తూ కార్మికుల పోరాటాలకు అండగా నిలుస్తారు. ప్రపంచ కార్మికుల దినోత్సవ సందర్భంగా కార్మికులకు అందరికీ ఆయన ప్రత్యేక అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.



మే డేను జయప్రదం చేయండి



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మేడేను జయప్రదం చేయాలని సీఐటీయూ ట్రేడ్ యూనియన్ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తాడబోయిన శ్రీశైలం పిలుపు నిచ్చారు. కార్మికులు, అన్ని గ్రామాల్లో బిల్డింగ్ రంగంలో పనిచేస్తున్నటువంటి 54రకాల కార్మికులు మేడే జెండాలను ఎగురవేస్తూ ఉత్సవాల్లో పాల్గొని ప్రపంచ కార్మికుల ఐక్యత కోసం మే ఒకటి సెలవు దినాన్ని కార్మికులందరూ పాటిస్తూ మే డే రోజున చనిపోయినటు అమరవీరుల త్యాగాలు స్మరించుకుంటూ, మేడే దినాన్ని పాటించాలని తాడబోయిన శ్రీశైలం అన్నారు. 1886 చికాగో నగరంలో హే మార్కెట్లోజరిగిన కార్మిక ప్రదర్శన మేడే పునాది వేసిందని అన్నారు. కార్మికులకు ఎనిమిది గంటల పని దినాలు కోసం నినాదిస్తూ 1886 హే మార్కెట్లో చాలా మంది అనేక రంగాల కార్మికుల మద్దతుతో నాలుగు రోజులు మార్కెట్లో నిరసన చేపట్టారు. అనంతరం కార్మికులుప్రదర్శన చేస్తుండగా ప్రదర్శన పై అక్కడి యజమాన్యం అండదండలతో పోలీసులు కాల్పులు జరిపారు. పోలీస్ కాల్పుల్లో చనిపోయినటువంటి కార్మికులు చిందించిన రక్తపులో ముంచి ఎత్తిన గుడ్డ ఈనాటి కార్మికులు ఎగరవేసే ఎర్ర జెండా అన్నారు. కార్మికులు ఐక్యంగా ఉంటేనే ఉన్న హక్కు దక్కించు కుంటామని అన్నారు. రాబోయే కాలంలో తమ హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమాలు పోరాటాల ఫలితంగానే హక్కులు ఏర్పడతాయని ఆ కార్మికుల ఐక్యతతో కార్మిక చట్టాలను కాపాడుకోవాలని అన్నారు.



పని ప్రదేశంలోఉపాధి కూలికి గాయాలు

ఆస్పత్రిలో బాధితురాలికి డీఆర్డీఓ పరామర్శ

నవతెలంగాణ-మల్హర్‌రావు

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టంలో భాగంగా పని ప్రదేశంలో గడ్డపారతో మట్టిని తవ్వుతుండగా ప్రమాదవశాత్తు గునపం తగిలి విజయగిరి జయ అనే కూలికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలో ఎడ్లపల్లి గ్రామంలోని ఊర చెరువు వద్ద మంగళవారం చోటుచేసుకుంది. స్థానిక కూలీల కథనం ప్రకారం.. రోజు మాదిరిగానే జయ ఉపాధి హామీ పని చేస్తుండగా ప్రమాదవశాత్తు చేతిలో గునపం దిగడంతో తీవ్రంగా గాయపడింది. విషయం ఉపాధిహామీ ఏపీఓ హరీష్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే చికిత్స కోసం భూపాలపల్లి ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదాన్ని ఏపీఓ జిల్లా ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. భూపాలపల్లి డీఆర్డీఓ పల్లికొండ నరేష్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలును పరామర్శించారు. బాధిత ఉపాధి కూలి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చినట్టు ఏపీఓ తెలిపారు.



లేబర్ కార్డును సద్వినియోగం చేసుకోవాలి

అసిస్టెంట్ లేబర్ అధికారి వి వినోద

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లా ప్రజలు లేబర్ కార్డును సద్వినియోగం చేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అసిస్టెంట్ లేబర్ అధికారి వి వినోద తెలిపారు. మేడే సందర్భంగా ఆమె నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా మొత్తం 27658 లేబర్ కార్డులు ఉన్నాయన్నారు. ఇందులో పురుషులకు 5228, ఉండగా, మహిళలకు12428 ఉన్నాయని తెలిపారు. ఇదిలా ఉంటే ఇందులో 13964, రెన్యువల్ కాగా, 13694 మంది లేబర్ కార్డును రెన్యువల్ చేసుకోలేదన్నారు. ఇప్పటికైనా రెన్యువల్ చేసుకుని లబ్ది పొందాలని ఆమె సూచించారు. లేబర్ కార్డు వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. 18ఏళ్ల నుంచి 59 ఏళ్ల లోపు వయస్సున్న వారంతా అర్హు లేనని స్పష్టం చేశారు. లేబర్ కార్డు కల్గిన కార్మికులు సహజ మరణం చెందితే రూ.1.30లక్షల ఇన్సూరెన్స్ వస్తుందన్నారు. ప్రమాదవశాత్తు పనిచేస్తున్న క్రమంలో మరణిస్తే రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ వస్తుందన్నారు. ఇంట్లో ఇద్దరు ఆడపిల్లలుంటే ఒక్కొక్కరికి వివాహం ఖర్చుల నిమిత్తం రూ.30వేలు ప్రభుత్వం వారి తరపున బ్యాంకులో డిపాజిట్ చేస్తుందన్నారు. కార్మికులు లేబర్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

భవన నిర్మాణ కార్మిక కార్డు (లేబర్ కార్డు) ప్రయోజనాలు

వివాహ కానుక: మహిళా కార్మికురాలి వివాహం/ కార్మికుల ఇద్దరు కుమార్తెల వివాహ సందర్భంగా ఒక్కొక్కరికి రూ.30,000 కానుకగా అందజేస్తారు.

ప్రసూతి సహాయం : మహిళా కార్మికురాలకు, కార్మికుని భార్యకు, కార్మికుల ఇద్దరు కుమార్తెలకు ఒక్కొక్కరికి రూ. 30,000/- అందజేస్తారు.

ప్రమాదవశాత్తు మరణిస్తే: ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుని కుటుంబానికి రూ.6,00,000, అంత్యక్రియల నిమిత్తం రూ.30,000, రూ. 6,30,000/ ఆర్థిక సహాయం అందజేస్తారు.

సహజంగా మరణిస్తే : సహజంగా మరణించిన కార్మికుని కుటుంభ సభ్యులకు రూ.1,00,000, అంత్యక్రియల నిమిత్తం రూ. 30,000, మొత్తం రూ.1,30,000 సహాయం అందజేస్తారు.

శాశ్వత అంగ వైకల్య సహాయం:

- ప్రమాదవశాత్తు పూర్తి శాశ్వత అంగవైకల్యం కలిగిన వారికి రూ. 5,00,000/- ఆర్థిక సహాయం అందజేస్తారు.

-ప్రమాదవశాత్తు పాక్షిక శాశ్వత అంగవైకల్యం కలిగిన వారికి రూ.4,00,000 వరకు ఆర్థిక సహాయం అందజేస్తారు.

-ఎంప్లాయిస్ కాంపెన్సెషన్ యాక్టు ప్రకారం అంగ వైకల్య శాతాన్ని బట్టి ఆర్థిక సహాయం అందజేస్తారు.

తాత్కాలిక అశక్తత సహాయం : కార్మికులకు ప్రమాదం లేదా అనారోగ్యం వల్ల తాత్కాలిక అశక్తత కలిగి చికిత్స నిమిత్తం 5 రోజులు ఆపై ఆసుపత్రిలో చేరిన వారికి రోజుకు రూ. 300 చొప్పున నెలకు రూ. 4,500 మించకుండా (మూడు నెలల వరకు) మొత్తం రూ.13,500 ఆర్థిక సహాయం అందజేస్తారు.




శ్రామికవర్గ చైతన్యానికి ప్రతిరూపం మేడే

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కట్ల నరసింహాచారి

నవతెలంగాణ-వెంకటాపురం



కేంద్రం 8 గంటల పని దినాలను రద్దు చేసింది. 12 గంట లు ప్రవేశపెట్టి యజమానులకు మేలు చేయు చూసింది. పని భారం, పని గంటలు పెరుగుదల, స్వదేశీ, విదేశీ, బడా కార్పొరేట్లకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించేందుకు కార్మిక చట్టాలను సవరించింది. స్వాతంత్రోద్యమ కాలంలో కార్మిక వర్గ0 తెల్ల దొరలతో పోరాడి సాధించుకున్న సమిష్టి, బేరసారాల హక్కులను, సమ్మె హక్కును, ప్రాతినిధ్య హక్కును నాలుగు లేబర్ కోర్టును బిజెపి ప్రభుత్వం రద్దు చేసిందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కట్ల నరసింహ చారి అన్నారు. మే డే సందర్భంగా ఆయన నవ తెలంగాణతో మాట్లాడుతూ. కేంద్రం 8 గంటల పని దినాన్ని రద్దు చేసింది. 12 గంటల పని దినాలను ప్రవేశపెట్టి యజమానులకు మేలు చేసి చూసింది. పని భారం, పని గంటల పెరుగుదల, స్వదేశీ, విదేశీ బడా కార్పొరేట్ సంస్థల ఆర్థిక ప్రయోజనాలు కల్పించేందుకు కార్మిక చట్టాలను సవరించింది. స్వాతంత్ర ఉద్యమంలో నే కార్మిక వర్గం తెల్లదొరలతో పోరాడి సాధించుకున్న సమిష్టిబేర సారాలహక్కులను, సమ్మెకు, ప్రాతినిధ్య హక్కులను నాలుగు లేబర్ కోడ్స్ పేరుతో రద్దు చేసింది. ప్రభుత్వ రంగాన్ని దొంగతనం చేయడం విదేశీ, స్వదేశీ కార్పొరేట్లకు దేశ ఆర్థిక వ్యవస్థను అప్పగించడం కార్మికులను కుక్కిన పేనులా పడుండేలా మోదీ పాలన సాగుతుందన్నారు. దేశ ఆర్థిక సౌరబౌ మత్య పరిరక్షణలో కీలకపాత్ర వహించే ప్రభుత్వ రంగాలు అంతకంతకు ధ్వంసం చేయబడుతున్నది. మతోన్మాద కార్పొరేట్ బిజెపి విధానాలతో దేశంలో కుల మత వైషమ్యాలు , దురాహంకార దోరణలు పెరుగుతున్నాయి. ఇవి కార్మిక వర్గా ఐక్యతకు, విశాల కార్మిక ఉద్యమ ప్రయోజనాలకు అత్యంత ప్రమాదకరంగా మారాయి. కార్మికుల హక్కుల ఉల్లంఘన జరగకుండా మేడే స్ఫూర్తితో పోరాడి సాధించుకున్న 8గా గంటల పని దినాలను, కార్మిక చట్టాలను రక్షించుకోవాలి. కార్మిక ఐక్యతను మరింత పెంచాలి మతోన్మాద విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.



ఆఫీస్ సబార్డినేట్‌గా సకిన సేవలు మరువలేనివి

ఎస్టీయూ ములుగు జిల్లా శాఖ

నవతెలంగాణ - ములుగు



30 సంవత్సరాల నుండి ములుగు జిల్లాపరిషత్ బాలికల పాఠశాలలో విద్యార్థులకు, ఉపాధ్యా యులకు, అధికారులకు తన సేవలను అందించి ఈ నెలలో ఉద్యోగ విరమణ పొందుతున్న సకిన సేవలు మరువ లేనివని ఎస్టీయు జిల్లా శాఖ పేర్కొంది. మంగళవారం ఆమెను ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శిరుప సతీష్ కుమార్ మాట్లాడుతూ సకిన అందరి మన్ననలు పొందిందని, ఆమె భవిష్యత్ జీవితం మరింత మెరుగ్గా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ళ మధుసూధన్ ఉద్యోగ విరమణ పొందుతున్న సకినకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏసీజీఈ, సైన్స్ కోఆర్డినేటర్ జయదేవ్, పిజిహెచ్ఎం ప్రభాకర్, ఎస్టీయు భాద్యులు శాంసన్, కసన్ సింగ్, హమీద్, బండారు జగదీష్, మమత, వసంత, విద్యాసాగర్ పాల్గొన్నారు.

మేడే కార్యక్రమానికి ఏఎల్ఓ వినోదకు ఆహ్వానం

ఏఐటీయూసీ నేతలు

నవతెలంగాణ - ములుగు



మే 1న ములుగులో జరిగే మేడే కార్యక్రమానికి హాజరు కావాలని సహయ కార్మిక శాఖ అధికారి వినోధ మంగళవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆహ్వానపత్రం అందించారు. ఈ సందర్భంగా ఏఐటి యుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ మే 1వ తేదీన జరిగే మేడే వేడు కలను కార్మికులు, ఉద్యోగులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, మధ్యాహ్న భోజన వంట కార్మికులు, రెండవ ఏఎన్ఎంలు, అంగన్వాడీ , ఆశా కార్యకర్తలు గ్రామపంచాయతీ కార్మికులు, మిగితా అన్ని వర్గాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయగలరని విజ్ఞప్తి చేశారు. పోరాడితేనే హక్కులు సంపాదించుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా నాయకులు ముత్యాల రాజు, ఎండి అంజద్ పాష, పెదకాసు వినోద్, శ్రీనివాస్, అనిల్, శివ తదితరులు పాల్గొన్నారు.



మేడే ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలి

- ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులుమిట్ట గడుపుల వెంకన్న

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మేడే ప్రచార పోస్టర్‌ను హమాలీవర్కర్స్ యూనియన్ కార్యదర్శి బండి రాజు అధ్యక్షతన ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు మిట్ట గడుపుల వెంకన్న మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా 12 గంటల పని విధానాలు, జీతాల తగ్గింపు,నాలుగు లేబర్‌కోడ్‌లను నిరసిస్తూ కార్మికవర్గం 138 వ మే డే జరుపుకోవాలని భా రత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు మిట్టగడుపుల వెంకన్న కార్మిక వర్గానికి పిలుపు నిచ్చారు. నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటి సమస్యల సుడిగుండంలో కాంట్రాక్ట్ కార్మికులు జీవనాన్ని కొనసాగిస్తుంటే వారి వెతలు గుర్తించి వేతనాలు పెంచాల్సిన మోడీ ప్రభుత్వం పని గంటల పెంచి వేతనాలు తగ్గించి కార్పొరేట్ కంపెనీలకు కట్టు బానిసలు మార్చే నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేసేందుకు తీవ్ర కుట్రలు చేస్తున్నారని, ప్రజల చూపు ఏమార్చేందుకు మతో న్మాదాన్ని ఆయుధంగా తీసుకొని ఐక్యంగా ఉన్న భారతీయుల నడుమ మత వైశాల్యాలు సృష్టిస్తోందని అన్నారు. మేడే స్ఫూర్తితో సింగరేణి కాంటాక్ట్ కార్మికుల హైపవర్ కమిటీ వేతనాల అమలు హక్కుల సాధనకై ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. మేడే రోజున ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో నిర్వహించే జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొనాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కాసు సూరయ్య, కోడి పర్వతాలు, చిన్న జాటోత్ మం జుల, గట్టిగుండ్ల రజిత, భూక్యా మంజుల భూక్య పార్వతి, తుడుం ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



మే డేను జయప్రదం చేయండి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

కార్మిక దినోత్సవం మేడేను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లానాయకులు కోడెపాక యాకయ్య అన్నారు. మంగళవారం నియోజక వర్గ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ 138 సంవత్సరాల నుంచి సాధించుకున్న కార్మిక హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని అన్నారు. పెరుగుతున్న నిత్యావసరాల ధరల నియంత్రణ లేకపోగా, కార్మికుల వేతనాలు పెంచడంలేదన్నారు. కార్మిక వ్యతిరేక కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు.



సమ సమాజ నిర్మాణానికి కృషి చేసిన మహాకవి శ్రీ శ్రీ

- సంకెపల్లి శ్రీనివాస రెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్

సమ సమాజ నిర్మాణానికి కృషి చేసిన మహా కవి శ్రీ శ్రీ అని శుభోదయం సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ అధ్యక్షుడు సంకెపల్లి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళ వారం స్థానిక బ్యాంక్ కాలనీ సంస్థ కార్యాలయంలో జరి గిన సమావేశంలో శ్రీ శ్రీ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘననివాళిలు అర్పించారు. ఈ కార్యక్రమంలో కవులు కీర్తన రెడ్డి, సునీత, రమాదేవి, శ్రీ దేవీ,వెంకటరెడ్డి, శ్రీధరస్వామి, విద్యార్థులు వాసవి, ఆస్వినిక్, శ్రావణి, భార్గవి, రాధిక, సావిత్రి పాల్గొన్నారు.

అన్నదానం

నవతెలంగాణ-కాశిబుగ్గ

శ్రీమాతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం వరంగల్ బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సేవా సంస్థ అధ్యక్షురాలు ముద్దసాని మల్లికా మాట్లాడుతూ అన్ని దానాల కెల్లా అన్నదానం గొప్పదని అన్నారు. ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు ఎండల తీవ్రత దృష్ట్యా అన్నదానం నిర్వహించినట్లు తెలిపారు.

కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలను ఉధృతం చేద్దాం





నవతెలంగాణ-బయ్యారం

మోడీ ప్రభుత్వ కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు ఉధృతం చేద్దామని ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు గండెల పునేష్ పిలుపు నిచ్చారు. 138వ మేడేను పురస్కరించుకొని భారత కార్మిక సంఘాల సమైక్య జాతీయ కమిటీ పిలుపులో భాగంగా మంగళ వారం మండలంలోని వెంకట్రాంపురంలో దొరన్న స్మారక భవనం ఎదుట హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో మేడే గోడ పోస్టర్స్‌ను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో నాయకులు నందగిరి సత్యం, ఏర్పి వెంకటేష్, సింగు ఎర్రయ్య, కొత్త వెంకటేష్, గణపురం నవీన్, కశనబోయిన అశోక్, పోషబోయిన సతీష్, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాల పై పోరాడుదాం




నవతెలంగాణ-బయ్యారం


మోడీ ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరు శపథం పూరించి 138వ మేడేను జరపాలని తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్‌టియు) జాతీయ ఫెడరేషన్ కార్యదర్శి ఏపూరి వీరభద్రం పిలుపు నిచ్చారు. మోడి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు దుర్భర జీవితాలను గడుపుతున్నారని లక్షల కోట్లు దోచుకున్న అధిపతులకు మోడి సేవలు చేస్తూ బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రజలను, కార్మికులను దోపిడీ చేస్తున్నారని ఆయన విమర్శించారు. 138వ ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా ఐఎఫ్‌టియు జాతీయ కమిటీ ప్రచురించిన గోడపత్రికను యూనియన్ ఆధ్వర్యంలో మంగళ వారం సాంబశివ, మాతావైష్ణవి, పూర్ణ, వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి పెంకు ఫ్యాక్టరీలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికవర్గం 138 ఏళ్ల క్రితం 8 గంటల పనిదినం, అనేక హక్కులను, సౌకర్యాలను సాధించుకుందని ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గం అనుభవిస్తున్న 8 గంటల పనిని రద్దుచేసి 12 గంటల పనిని మోడీ ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందని అనేక పోరాటాలతో సాధించి అనుభవిస్తున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్ సంస్థలకు అనుగుణంగా నాలుగు లేబర్ కోడ్‌లను అమల్లోకి తెచ్చిందని భారత కార్మిక వర్గానికి నేడు మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద పాసిస్టు కార్మిక వ్యతిరేక ప్రజావ్యతిరేక విధానాలు ప్రమాదకరంగా ఉన్నాయని దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడాలని ఆయన అన్నారు. మే 1న ప్రపంచ వ్యాప్తంగా కార్మిక దినోత్సవం సందర్భంగా ప్రదర్శన, కార్యక్రమాలలో కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు అనుబంధ తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వైబాగుల శ్రీనివాసు, పాష, లింగయ్య, శ్రీరాములు, రాజు, సాంబ, ఆది నారాయణ, రవి, రామారావు, నాగేశ్వరరావు, కోటయ్య, వెంకన్న, కోటేష్, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.































అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని జయప్రదం చేయండి : ఆర్ఎస్‌పీ

నవతెలంగాణ-పర్వతగిరి

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ఊరు ఊరు వాడవాడలో ఎర్రజెండలు ఎగురవేసి శ్రమ దోపిడికి వ్యతిరేకంగా కార్మిక రాజ్య స్థాపన కోసం సమరశీల మిలిటెంట్ పోరాటాలు చేస్తూ అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తూ ప్రతి ఒక్కరూ ప్రతిన బూనాలని రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ పిలుపునిచ్చారు.మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అనేక సంవత్సరాలుగా పోరాటాలు చేసి త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ రద్దుచేసి కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేసేందుకు నాలుగు కోడ్‌లను తెచ్చిన బీజేపీ మోడీ ప్రభుత్వానికి పార్లమెంట్ ఎన్నికల్లో కార్మికులు, కర్షకులు రైతులు తగిన రీతిలో గుణపాఠం చెప్పాలని అన్నారు. కార్మికుల హక్కుల కోసం చికాగో అమరవీరుల అందించిన స్ఫూర్తితో రానున్న కాలములో పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. గతంలో కేంద్రంలో యూపీఏ ప్రభుత్వం హయాములో మన్మోహన్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఉద్యమాల ద్వారా సాధించుకున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టానికి తూట్లు పొడుస్తున్న బీజేపీ ప్రభుత్వం అనేక కుట్రలు చేస్తుంది నీ అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని సంవత్సరంలో 200 రోజులు పనులు కల్పించి కనీస వేతన చట్టం ప్రకారం రోజుకు రూ.లు 800 కూలి ఇవ్వాలన్నారు. పట్టణ ప్రాంతంలో ఉపాధి పనులు కల్పించాలన్నారు. కార్మికులు కర్షకులు రైతులు శ్రమజీవులు అందరూ భూస్వామ్య పెట్టుబడిదారీ కార్పొరేట్ శక్తుల దోపిడి వ్యవస్థను అంతం చేసేందుకు పోరాటాల్లో కలిసి రావాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు.



'ఉపాధిహామీ'లో సగటు వేతనం రూ.300



ఉత్తర్వులు సరే.. అమలేదీ..? కూలీల్లో ఆందోళన

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉపాధి హామి పథకం చట్టం కమ్యూనిస్టు పార్టీల మార్గదర్శకత్వంలో యూపీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టం. కూలీలకు భద్రత కల్పించే ఉద్దేశంతో ఈ చట్టాన్ని అమలు చేశారు. ఈ పథకం కింద పనిచేస్తున్న కూలీలకు సగటు వేతనం రూ.300 చెల్లించాలని గత నెలలో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాని ఈ ఉత్తర్వులు నేటికీ అమలు కావడం లేదు. హన్మకొండ జిల్లాలో ఈ పథకంలో సగటున కూలీకి రూ. 160.50 మాత్రమే దక్కుతుందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ప్రపంచ కార్మికులు మేడేను ఘనంగా జరుపుకుంటున్న ఈ తరుణంలో వ్యవసాయ కూలీల దుస్థితిని 'నవతెలంగాణ' పరిశీలించి పాఠకుల ముందు వుంచుతుంది. జిల్లాలో 58 వేల ఆక్టివ్ జాబ్ కార్డులుంటే అందులో కేవలం 3,859 కార్డుదారులకు మాత్రమే 100రోజుల పని లభించింది. ఇదీ కూలీల దుస్థితి. ఎన్డీఏ ప్రభుత్వంలో మోదీ నాయకత్వంలో ఉపాధి హామి పథకం నిర్వీర్యం చేస్తున్న పరిస్థితి వుంది. వ్యవసాయ అనుబంధ పనులపై తక్కువ ఖర్చు చేశారు.

ఉపాధిహామి పథకం వ్యవసాయ కూలీలకు గ్రామస్థాయిలో ఉపాధికి భద్రత కల్పించిన పథకం. కమ్యూనిస్టుల పోరాటాలతో నాడు వారి మార్గదర్శకత్వంలో కేంద్రంలో ఏర్పడిన యుపిఏ ప్రభుత్వం ఉపాధి హామి చట్టాన్ని అమలు చేసింది. ఇందులో భాగంగా కూలీలకు యేటా వంద రోజుల పనిని కల్పించాలనే సదుద్దేశంతో ఈ పథకం అమలు ప్రారంభమైంది. హన్మకొండ జిల్లాలో ఈ పథకం తీరుతెన్నులను గత రెండేళ్ల గణాంకాలను పరిశీలిస్తే క్షేత్రస్థాయిలో ఈ పథకం అమలు తీరును బహిర్గతమవుతుంది. 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరాల్లో జిల్లాలో ఈ పథకం ఎలా అమలైందన్న వివరాలను పరిశీలిస్తే వాస్తవాలు వెలుగుచూస్తాయి.

3,857 జాబ్‌కార్డులకే వంద రోజుల పని

హన్మకొండ జిల్లాలో 208 గ్రామాలున్నాయి. ఉపాధి హామీపథకం కింద జిల్లాలో 91 వేల జాబ్‌కార్డులను జారీ చేశారు. ఇందులో 1 లక్షా 90 వేల మంది కూలీలు జాబ్‌కార్డులు కలిగి వున్నారు. 91 వేల జాబ్‌కార్డులలో 58 వేల జాబ్‌కార్డులు చురుగ్గా నిత్యం పనులకు వస్తున్నారు. ఈ 58 చురుకైన జాబ్‌కార్డులలో 96 వేల మంది ఆక్టివ్ కూలీలున్నారు. వీరికి 2022-23లో 410 జాబ్‌కార్డులకు మాత్రమే 100 రోజుల పని లభించింది. ఈ ఏడాది అంటే 2023-24లో 3,857 జాబ్‌కార్డులకు మాత్రమే 100 రోజుల పని దొరికింది.

దినసరి వేతనం రూ.160.50

ఉపాధి హామి పథకంలో భాగంగా పనులు చేస్తున్న కూలీలకు ఒక్కో గ్రామంలో ఒక్కో విధమైన వేతనం లభిస్తుంది. జిల్లావ్యాప్తంగా సగటున కూలీకి రోజుకు కేవలం రూ.160.50 వేతనం మాత్రమే లభిస్తుందని అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. సగటు కుటుంబానికి 49.42 శాతం పనిదినాలు మాత్రమే లభిస్తున్నాయి.

తగ్గిన వ్యయం

జిల్లాలో గతంలో 3 వేల 4 పనులు పూర్తి చేస్తే, గత ఏడాది 2,919 పనులు పూర్తి చేశారు. వ్యవసాయ, అనుబంధ పనులపై గతంలో రూ.44.05 లక్షలు ఖర్చు చేస్తే, గత ఏడాది రూ.22.46 లక్షలు మాత్రమే ఖర్చు చేశారు. క్రమేణా ఈ ఖర్చు తగ్గుతుండడం గమనార్హం.

రూ.300 వేతనం అమలేదీ..?

తాజాగా ఉపాధి హామి పథకం పనులు చేస్తున్న కూలీలకు రోజుకు రూ.300 వేతనం ఇవ్వాలని ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ ఉత్తర్వులు జారీ అయి నెల రోజులు గడుస్తున్నా క్షేత్రస్థాయిలో ఉపాధి హామి కూలీలకు రూ.300 వేతనం అందడం లేదు. దినసరి పనుల పరిమాణాలపై కూలీల్లో తీవ్ర అసంతృప్తి వుంది. చేసిన పనుల సైజుల కొలతలలో సిబ్బంది కొర్రీలు పెడుతుండడం పట్ల కూలీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో కనీస కూలీ దక్కడం లేదని వాపోతున్నారు. ఈ ఉత్తర్వులను అమలు చేయడంలో అధికార యంత్రాంగం సైతం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో ఈ పథకం ఉద్దేశమే నీరుగారిపోయే ప్రమాదం ఏర్పడింది.

కార్మిక గుర్తింపుకార్డుతో అధిక లాభాలు : డీసీఎల్

నవతెలంగాణ-సుబేదారి



కార్మిక సంక్షేమం కోసం ప్రభుత్వం జారీ చేస్తున్న కార్మిక ఉపాధి కార్డు కలిగిఉన్న కార్మికులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని కార్మిక శాఖ డిప్యూటీ కమీషనర్ రమేష్‌బాబున అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను సందర్భంగా మంగళవారం ఆయన 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో 1,75,628 మందికార్డుహోల్డర్స్ ఉన్నారు. మేల్ వర్కర్స్ 94,98 8, మంది మహిళా కార్మికులు 80619 మందిఉన్నారు. ఇప్పటి వరకు వివాహాలు, మెటర్నరీ, న్యాచురల్ డెత్, ఆక్సిడెంట్ డెత్ దరఖాస్తులు 6,447 అందగా అందులో 6087 మంది కార్మికులకు వారి వారి అకౌంట్లో నగదు జమ అయినట్లు డిప్యూటి కమీషనర్ ఆఫ్ లేబర్ (డీసిఎల్) తెలి పారు. ఇంకా 360 మంది అప్లికేషన్స్ పెండింగ్ ఉన్నాయని ఆయన తెలిపా రు.2023-2024 ఆర్థిక సంవత్సరం మొత్తం కార్మికశాఖ నుండి గుర్తింపు కార్డు కలిగిన లబ్ధిదారులకువివాహ ప్రోత్సాహకాలు 1630 దరఖాస్తులకు గాను రూ.4, 89,61,036లు, 2935కేసులకు ప్రసూతి సహాయం కింద రూ.8,81,61,301 లు, ప్రమాదవశాత్తు మృతిచెందిన 141 కేసుల్లో రూ.8,88,35,320లు, సాధారణ మరణాలకు సంబంధించి 1131 కేసుల్లో రూ.14,63,92,598లు ప్రమాదాల్లో గా యపడిన ఆసుపత్రుల్లో చికిత్సపొందిన 247 మంది కార్మికులకు రూ.33,43,886 లు, పనుల్లో గాయపడి 25 శాతం, 50శాతం,100 శాతం అంగవైకల్యం ఉన్న 3 కేసుల్లో రూ.9,90,114లు అందించినట్లు వివరించారు. దరఖాస్తులు, సంబంధిత సర్టిఫికెట్లను మీసేవ కేంద్రాల్లో డాక్యుమెంట్స్ అప్లోడ్ చేసి ఫిజికల్ గా అధికారులకు అందజేయాలని డీసిఎల్ అన్నారు. లేబర్ కార్డుతో చాలా ఉపయోగాలు ఉన్నాయని అర్హులైన ప్రతి ఒక్క భవన నిర్మాణ కార్మికుడు కలిగి ఉండాలన్నారు. ఈ లేబర్ కార్డు ఉద్దేశం తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ వెల్ఫేర్‌బోర్డు ద్వారా కార్మికులకు కానుకలు, నష్ట పరిహారం ఆర్థిక సహాయం అందిస్తుంది.

భవన నిర్మాణ, నిర్మాణాల్లో, ఇతర వర్కర్లు కుఈ ఆర్థిక సహాయం చేస్తుంది. ప్రతి భవన నిర్మాణ కార్మికుడు తప్పక రిజిస్ట్రేషన్ చేసుకున్న కలిగి ఉండాలి. 18 నిండినప్పటి నుంచి 60 ఏళ్ల వయసు వరకు ఈ కార్డు పనిచేస్తుంది. లేబర్‌కార్డును 5 ఏళ్లకు ఒకసారి రెన్యూవల్ చేసుకోవాలి. 2017మే ఒకటి నుండి అమలులోకి వచ్చింది. కార్డు పొంది ఒక సంవత్సరం పూర్తయిన తర్వాత ఇవన్నీ అమల్లోకి ఉంటాయి.

కార్డుతో కలిగే ప్రయోజనాలు ...


కార్డు కలిగిన వారికి పాప గాని బాబు గాని జన్మిస్తే రూ.30 వేలు సహాయం ఇస్తుంది. రెండవసారి కూడా అందుతుంది. ఆడపిల్లలు ఉంటే పెళ్లికి రూ.30,000 వేలు, ఇద్దరు పిల్లల వివాహాలకు ఇస్తారు. సహజ మరణానికి రూ.1.30 లక్షలు ఆర్థిక సహాయం, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.6,30,000లు ఇస్తారు. ప్రమాదం ద్వారా 50శాతం అంగవైకల్యం ఏర్పడితే రూ.2.50 వేలు అందిస్తారు. 100శాతం అంగవైకల్యం ఏర్పడితే రూ.5లక్షలు అందజేస్తారు. 18 నుంచి 60 సంవత్సరాలు లోపు మధ్యలో ఉండాలి. సాధారణ మృతికి కార్మిక శాఖ నుండి జారీ చేసి గుర్తింపు కార్డు, గ్రామపంచాయతీ/మున్సిపాలిటీ నుంచి మరణ ధృవీకరణ పత్రం, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ, మృతిచెందినప్పటి ఫోటోలు. ప్రమాద మరణానికి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదై ఉండాలి. ఒకవేళ పోలీస్ కేసు ఎఫ్ఐర్ కాపీ రిపోర్టు, పోస్టుమార్టం రిపోర్టు, తహశీల్దార్ జారీ చేసిన ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, డెత్ ఫోటోలు, కార్డు పొందే సమయం లో ఎవరు పేరు అయితే నామినీలో ఉంటుందో క్లైము సమయంలో కూడా అదే పేరు వర్తిస్తుంది.

నామిని పేరుపై అప్లికేషన్ లో ఉండాలి. నామిని ఆధార్ కార్డు, రేషన్ కార్డు , ఆరు ఫోటోలు ,బ్యాంక్ పాస్బుక్ ఫోటో ఉండాలి. సాక్షులుఇద్దరు సాక్షులు కూడా కావాలి సాక్షుల ఆధారు ,మొబైల్ నెంబర్లు ఉండాలి .సాక్షులు తెలిసిన వ్యక్తులై ఉండాలి, అంతిమ సంస్కారాల్లో పాల్గొన్న వారై సాక్షులుగా ఉంటే చాలా మంచిది.నేరుగా ఆ లేబర్ డిపార్ట్మెంట్ నుంచి నామినికి ఖాతాలోకి నగదు బదిలీ అవుతుంది. చెక్కులు గాని వేరే ఇతర ఏమీ ఉండవు లేబర్ ఆఫీసు రహస్యంగా ఉంచుతారు .

వివాహ కానుక రూ.30వేలు ....

వివాహ కానుక పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి లేబర్ కార్డు రెగ్యులర్ అయి ఉండాలి. ఆ కార్డులో కార్డుదారు కుమార్తె పేరు ఉండి కార్మికుని ఆధార్ కార్డు ఉండాలి. బ్యాంక్ ఖాతా పాస్‌బుక్ రెగ్యులర్, రేషన్‌కార్డులో కూతురు పేరు, 4 పాస్ ఫొటో సైజు ఫోటోలు, వివాహ కానుకను కూతురు సంబంధించిన డాక్యుమెంట్స్ మ్యారేజ్ సమయంలో ఎస్ఎస్‌సి మెమో, పుట్టిన తేదీ సర్టిఫికెట్ / బోనఫైడ్ సర్టిఫికెట్ ఉండాలి. పెళ్లి కూతురి వయసు 18 ఏళ్లు నిండి ఉండాలి. గ్రామ పంచాయతీ / మున్సిపాలిటీ / రిజిస్ట్రేషన్ కార్యాలయం నుండి జారీ చేసిన వివాహ నమోదు సర్టిఫికెట్ ఉండాలి. పెళ్లి సమయంలో తీసిన తాళికట్టే ఒకఫోటో, దండలతో ఒక ఫోటో, గ్రూప్‌ఫోటో ఉంటే మంచిది. అమ్మాయి, అ బ్బాయి తరుపున రెండుసెట్ల పెళ్లికార్డులు, ఇద్దరుసాక్షుల ఆధార్‌కార్డులు ఉండాలన్నారు.

అంతా పకడ్బందీగా నిర్వహిస్తున్నాము : రమేష్ బాబు, డీసీఎల్



కార్డు నిరుపయోగం అవుతుందనే 'నవతెలంగాణ' అడగగా అదేం లేదు ఎఎల్ వోలు పకడ్బందీగా పరిశీలించిన తర్వాతనే కార్డులు జారీ చేస్తున్నారు. ఇప్పుడు అం తా ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవాలి. కార్మికుని వేలి ముద్ర తోనే రిజిస్ట్రేషన్ అవుతుంది. నేనువచ్చాక చాలాపెండింగ్ ఫైళ్లుక్లియర్ చేసాము.

చాలా ఆలస్యం అవుతుంది : టీ. ఉప్పలయ్య, సీఐటీయూ అనుబంధం, యూబీడబ్ల్యూయూ జిల్లా కార్యదర్శి



కార్మికులు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిజమైన కార్మికులు దరఖాస్తు చేసుకుంటే మాత్రం నెలలు పడుతూ ఉంది పైరవీకర్లు, మీసేవ నిర్వాహకులు, కార్డుకు 500 నుంచి 800 వందలు వసూళ్లు చేసి, ఏఎల్ఓ లకు ముట్ట చెప్పితే, పైరవికార్లువే ముందు చేస్తున్నారు. బయోమెట్రిక్ సిస్టంతో కార్మికులకు చాలా ఇబ్బందులు పడుతున్నారు.

మీసేవా కేంద్రం నిర్వాహకులు, పైరవీకారులు, లేబర్ అధికారులు కుమ్మక్కై త్వరగా చేస్తున్నారు. కార్మికులు, కార్మిక సంఘాలనాయకులు ఫైల్స్‌తీసుకెళ్తే చాలాకాలం పెండింగ్‌లో ఉంటున్నాయి.

మేడేను జయప్రదం చేయాలి

యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు బాపు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు అన్ని కులాల, మతాలకు అతీతంగా జరుపుకునే మేడేని యావత్ కార్మిక లోకం జయప్రదం చేయాలని (యువజన బారత సమైక్య) యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో



కార్మిక సంఘాలకు పిలుపునిచ్చారు. నరేంద్రమోదీ సర్కార్ 44 కార్మిక చట్టాలను లేబర్ కోడ్‌లుగా మార్చి స్వాతంత్ర్యం కంటే పూర్వమే కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కుల్ని కాలరాస్తోందని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో కార్మికులు మరో మేడే పోరాటానికి సిద్ధం కావాలని కోరారు.



మేడే దినోత్సవాన్ని జయప్రదం చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-ములుగు

మే డే దినోత్సవాన్ని జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. ములుగు మండలంలోని సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. తుమ్మల వెంకటరెడ్డి హాజరై మాట్లాడుతూ మే 1న ప్రపంచ కార్మిక దినోత్సవం అని దేశవ్యాప్తంగా కార్మి కులు ఐక్యంగా హక్కుల కోసం పోరాడే రోజుగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్మికులు ప్రపంచ వ్యాప్తంగా 8 గంటల పని దినం కోసం 1886లో పోరాటం చేసి సాధించుకుంటే నేడు కేంద్ర ప్రభుత్వం 12 గంటల పని దినం అమలు చేస్తుం దని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక



విధానాలను ప్రతిఘటించాలని ప్రభుత్వం 44 రకాల కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించి కార్మిక హక్కులని కాలరాస్తుందని పేర్కొన్నారు. కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని కార్మికులు డిమాండ్ చేస్తుంటే ప్రభుత్వం రూ. 12000 ఇస్తామని చట్టం చేసిందని, ఇది దుర్మార్గ చర్య అని పేర్కొన్నారు. 15 ఏండ్లుగా వేతన చట్టం సవరించలేదని స్కీం వర్కర్లని తగ్గించి వేసి ప్రైవేటీకరణకు ప్రభుత్వం ముగ్గు చూపుతుందని పేర్కొన్నారు. దీనికి వ్యతిరేకంగా కార్మికులందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మేడే రోజున జిల్లావ్యాప్తంగా గ్రామ గ్రా మాన మే డే దినోత్సవం జరుపుకోవాలని కార్మికులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) ములుగు మండల కార్యదర్శి ఎండీ గఫూర్ పాషా, సీపీఐ(ఎం) ములుగు టౌన్ కార్యదర్శి కొర్ర రాజు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్, కలువల రవీందర్, తోకల రవి, బాలేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నాండ్లు... ఎదురు చూపులు ?

తునికాకు కార్మికులు బోనస్ డబ్బుల కోసం నిరీక్షణ

నవతెలంగాణ-వాజేడు

తునికాకు సేకరణ కార్మికుల తునికాకు బోనస్ డబ్బుల ఏళ్ల తరబడి ఎదురుచూపులతోనే కాలం గడిచిపోతుంది. దేవుడు కరుణించిన పూజారి కటాక్షం లేనట్లుగా తునికాకు సేకరణ కార్మికుల పరిస్థితి మారింది. ప్రాణాలను పణంగా పెట్టి తునికాకు సేకరించిన కార్మికులకు రెండో దపా ప్రభుత్వం నుండి వచ్చే బోనస్ డబ్బులు తమ కుటుంబాల అవసరాలకు వ్యవసాయ పెట్టుబడులకు ఉపయోగ పడతాయని ఎన్నో ఆశలతో ఎదురు చూస్తున్న బోనస్ డబ్బులకు అటవీ శాఖ అధికారులు మోకాలోడ్డుతూ తునికాకు బాధితుల ఆశలు ఆవిరి చేస్తున్నారు.



(ఫైల్)

అటవీ శాఖ నుండి రాష్ట్ర వ్యాప్తంగా తుని కాకు బోనస్ విడుదలయ్యి సంవత్సర కాలం గడుస్తున్నా అధి కారుల అలసత్వంతో లబ్ధిదారులకు బోనస్ డబ్బులు అందే పరిస్థితి లేదు. రెండు మండలాలకు సంబందించిన కోట్ల రూపాయలు తమ ఖాతాలో ఉంచుకొని చేయక పోవడంతో అంతర్యం ఏంటో అని పారెస్ట్ అధికారుల పై పలు అను మానాలు వ్యక్తం అవుతున్నాయి. దాదాపు అన్ని జిల్లా లో బోనస్ నిధుల ఖాతాదారులో జమ చేశారు. ములుగు జిల్లా లో కొన్ని మండలాల్లో లబ్ధిదారుల ఖాతాలో జమ చేసి వా జేడు, వెంకటాపురం మండలాల్లో మాత్రం అధికారుల అల సత్వం చేస్తూ కాలయాపనతో లబ్ధిదారులకు ఇబ్బందులకు గురి చేస్తూన్నారు. తునికాకు కార్మికుల బోనస్ కోసం ఆందోళనలు చేసిన అధికారులలో చలనం కలగడం లేదు. రేపు ఎల్లుండి అంటూ కాలం వెల్లదీస్తున్నారే తప్ప త్వర తిగతిన లబ్ధిదారులకు బోనస్ చెల్లించాలని అధికారుల ఆలో చనలో లేనట్లు స్పష్టం అవుతుంది. జిల్లా అధికారులు స్పందిం చి తునికాకు బోనస్ డబ్బులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేయాలనీ మండల ప్రజానీకం కోరుతున్నారు.

బోనస్ నిధులు విడుదలయ్యాయి..

రెండు మండలాలకు సంబందించి తునికాకు బోనస్ నిధులు రెండు కోట్ల రూపాయలు విడుదల అయ్యాయి. లబ్ధిదారుల వివరాలు హెడ్ ఆఫీస్ కు పంపించాం. నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ అవుతాయి.

-చంద్ర మౌళి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్

అధికారుల మోకాలోడ్డుతున్నారు



ఫారెస్ట్ అధికారుల అలసత్వం వలన తునికాకు సేకరణ కార్మికులు ఇబ్బంది పడుతున్నారు. వెంటనే తునికాకు బోనస్ డబ్బులు చెల్లించాలి.

-కుర్సం ప్రవీణ్, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షులు

ఫారెస్ట్ కార్యాలయాలు ముట్టడిస్తాం



తునికాకు బోనస్ కోసం లబ్ధిదారులు ఎన్నో ఏళ్ల నుండి ఎదురు చూస్తున్నారు. అధికారులు వెంటనే తునికాకు బోనస్ డబ్బులు పంపిణీ చేయాలి. లేదంటే అటవీ శాఖ కార్యాలయాలు ముట్టడిస్తాం.

-పూనెం కృష్ణబాబు, డీవైఎఫ్ఐ జిల్లా నాయకుడు

మే డే చారిత్రక ప్రాధాన్యత... నేపథ్యం...

నవతెలంగాణ-మల్హర్‌రావు

మే డేని ఏదో సాంప్రదాయకంగా వచ్చే జండాల పండుగ లాగానో, సెలవు దొరికితే ఖుషి చేసే రోజు లాగా కాకుండా... స్వేచ్ఛ స్వాతంత్ర్యం కార్మికుల హక్కుల పరిరక్షణ, దోపిడీ నుంచి విముక్తి కోసం, పోరాటాలను ముందుకుతీసుకుపోయి మరిన్నిహక్కులు సాధించుకునే దినంగా సీఐటీయూ జరుపుకుంటోంది. కార్మిక హక్కుల కోసం, 8గంటల పనిదినం కోసం, కార్మికులు రక్తం చిందించిన ఆనాటి నుండి నేటి వరకు పోరాడిన, ప్రస్తుతం పోరాడుతున్న త్యాగధనుల స్ఫూర్తిని స్మరించుకుంటూ వారి బాటలో పయనిస్తామని పిడికిలి బిగించి ప్రతిజ్ఞ చేయాల్సిన దినం మేడే. 1886 మే4న చికాగో నగరంలో హేమార్కెట్టు సెంటర్‌లో చరిత్ర పుటల్లో శాశ్వతంగా నిలిచిపోయే ఘటన జరిగింది. 8గంటల పని దినాన్ని అమలు చేయాలని హేమార్కెట్టుసెంటరులో వేలాది మంది కార్మికులు సభ ఏర్పాటు చేసుకున్నారు. ఆ నగరమేయర్ సభకు అనుమతి కూడా ఇచ్చారు. ఐతే పోలీసులు కుట్రపూరితంగా వ్యవహరించి యాజమాన్యాలతో కుమ్మక్కయి సభ ముగిసే సమయంలో కిరాయి గూండాలను ఉసిగొల్పి బాంబులు దాడికి ఒడిగట్టారు. ఈ ఘటనలో కార్మికులతో పాటు ఒక పోలిస్ అధికారి మృతిచెందారు. నగరంలో ఇతరులు కూడా గాయాల పాలయ్యారు. ఈ దాడి ద్వారా ఉద్యమాన్ని కర్కశంగా అణచి వేసి భయానక వాతావరణం సృష్టించి కార్మిక సంఘాల, వారి నాయకులను బాధ్యులనుజేస్తూ వందలాది మంది కార్మికులను, కార్మిక నాయకులను జైళ్లలో కుక్కి చిత్రహింసలు పెట్టారు. కార్మికుల ఇళ్ళు ధ్వంసం చేశారు. లంచాలు ఇచ్చి సాక్షులను తెచ్చారు. కార్మికులకు వ్యతిరేకంగా విషప్రచారం చేశారు. దైవవ్యతిరేకులుగాను నాస్తికులు గాను, ప్రభుత్వ వ్యతిరేకులుగా నాడు పేపర్లలో కార్టూన్‌లు కూడా వేయించారు. బాంబు ధాడితో సంబంధం ఉన్నదనే నెపంతో కార్మిక నాయకులకు ఉరి శిక్షలు వేశారు. ఉరిశిక్ష నుండి బయటపడాలంటే చేసిన తప్పులు ఒప్పుకొని క్షమా భిక్ష కోరుకుంటే శిక్ష తగ్గుతుందని జడ్జి చెప్పారు. ఇందుకు అంగీకారం తెలిపిన వారికి 15సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష విధించారు. ఒకనాయకుడిని కారాగారం లోనే మందుగుండు సామగ్రితో పేల్చేచారు. మిగిలిన కార్మిక నాయకులను ఉరి తీశారు. అమెరికా లోని అన్ని ట్రేడ్ యూనియన్‌లు ఉరిశిక్షలు ఆపమని, తీర్మానాలు చేసి ప్రభుత్వానికి పంపాయి. బారీ ప్రదర్శనలు జరిగాయి. అనేకమంది ప్రముఖులు ఈ శిక్షలను నిరసించారు. ఇంగ్లాండ్, ఫ్రెంచ్, హాలెండ్, రష్యా, ఇటాలియన్, చైనా, స్పెయిన్, చికాగో కార్మికులకు మద్ధతుగా నిలిచారు. విరాళాలుకూడా సేకరించి పంపారు. చికాగోలో కార్మికులు, జైలు గోడలను బద్దలు కొట్టడానికి పూనుకున్నారు. మరణశిక్షను దుర్కొంటున్నకార్మికులు ఆలోచనలను తిరస్కరించారు. 11 వంబరు1887న ఆ వీరులు ఉరితీయబడ్డారు. వేలాది మంది కార్మికులు అంతిమ యాత్రలో పాల్గొన్నారు. 14 జూలై 1889న మేడేని అంతర్ జాతీయలేబర్ డేగా గుర్తించాలని అంతర్ జాతీయ కార్మిక సంఘాల సమాఖ్య తీర్మానించింది. 8గంటల పనిదినం, ప్రజా స్వామ్యం, కార్మిక హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చింది. ఆరోజును మత వీరులదినంగా పాటించాలని తీర్మానించింది. దానికనుగుణంగానే ప్రంపంచవ్యాప్తంగా మేడే నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మన దేశంలో, మనప్రాంతాలలో మేడేనిజరుపుకుంటున్నారు. భవిష్యత్తులో సమస్యల పరిష్కారం కోసం, కార్మిక చట్టాల పరిరక్షణ కోసం, ప్రభుత్వ సంస్థల పరిరక్షణ కోసం, ఎనిమిది గంటల పని రక్షణ కోసం, కనీస వేతనం కోసం, రెగ్యులరైజేషన్, ఉద్యోగ భద్రత కోసం, మరిన్ని ఉద్యమాలు, పోరాటాలు జేస్తామని కార్మిక వర్గం ముందు పీఠాన నిలబడుతుందని ప్రతిజ్ఞ చేద్దాం.


మేడేను జయప్రదం చేయండి

సీపీఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు చీపిరి యాకయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్

మేడే వేడుకలను జయప్రదం చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు చీపిరి యాకయ్య పిలుపు నిచ్చారు. మంగళ వారం మానుకోటలోని 30 వార్డులోని గుండ్లకుంట కాలనీలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మేడే కోసం ఆ పార్టీ జెండా గద్దెలకు రంగులు వేసి ముస్తాబ్ చేశారు. ఈ సందర్భంగా 30 వార్డు ఇంచార్జ్ చీపిరి యాకయ్య మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరిగే మేడేను మానుకోట పట్టణంలోని వాడ వాడలో జెండాలు ఎగురవేయాలని, అనంతరం పార్టీ కార్యాలయంలో మే డే సందర్భంగా నిర్వహించే సభలో ప్రతీ పార్టీ సభ్యుడు పాల్గొనాలని కోరారు. నాడు అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పని గంటలు తగ్గించాలని జరిగిన పోరాటంలో అనేకమంది అసువులు బాసారని, నేడు శ్రమకు తగ్గ వేతనం కోసం ప్రతీ అసంఘటిత కార్మికులు ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని, చికాగో నగరంలో పోరాడి ప్రాణ త్యాగం చేసిన అమరులను స్మరించుకొని వారికి ఘనంగా నివాళులర్పించాల్సిన బాధ్యత ప్రతీ కార్మికునిపై ఉందని, నాడు నేడు ఏ పోరాటంలో అయినా కార్మికులదే విజయమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గుండ్లకుంట, హెూలియ దాసర్‌బజార్ శాఖ కార్యదర్శిలు పూల సురేష్, గాడిపెల్లి శ్యాం, పార్టీ సభ్యులు మచ్చ వెంకన్న, పిట్టల ఉపేందర్, చదవాల చంద్రకాంత్, కుర్రా రవి, సూర్ణపు వీరభద్రం, బేతమల్ల వెంకటాద్రి, పూల ఉపేందర్, బొల్లంపల్లి సురేష్, కొమ్ము శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





కార్మికులు శ్రామికులు ప్రగతి నిర్మాతలు : మంత్రి కొండా సురేఖ



నవతెలంగాణ-వరంగల్ /ఎన్‌జీవోస్ కాలనీ

మేడే ను పురస్కరించుకొని కార్మికులు, శ్రామికులు ప్రగతి నిర్మాతలని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి సురేఖ అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం (మేడే) ను పురస్కరించుకొని మంత్రి కొండా సురేఖ కార్మిక లోకానికి శుభాకాంక్షలు తెలిపారు. కార్మి కులు, శ్రామికుల భాగస్వా మ్యం లేకుండా ఏ వ్యవ స్థ అభివృద్ధిచెందలేదని అన్నారు. నేడు మనం చూస్తున్న దేశ రూపురేఖలు తమ రక్తాన్ని స్వేదంగా చిందించిన కార్మికుల ఆన వాళ్ళని మంత్రి సురేఖ పేర్కొన్నారు. ఆర్థిక దోపిడీ, అసమానతలను రూపుమాపి సమసమాజాన్ని నిర్మించేందుకు కాంగ్రెస్ పార్టీ అలుపెరగని పోరాటం చేస్తున్నదని మంత్రి చెప్పారు. అనేక ప్రభుత్వరంగ సంస్థలను స్థాపించి కోట్లాది మందికి ఉపాధిని కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెచ్చిన కనీస వేతన చట్టం, ఉపాధి హామీ పథకాలు కార్మిక సంక్షేమం, వికాసం పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధికి మచ్చుతునకలని మంత్రి పేర్కొ న్నారు. కార్మిక, కర్షక వర్గాల సంక్షేమ మే లక్ష్యంగా గల్ఫ్ కార్మికులకు ప్రత్యేక బోర్డు, శ్రామిక్ న్యాయ్ (శ్రామికులకు న్యాయం), కిసాన్ న్యాయ్ (రైతులకు న్యాయం) హామీలను కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని మంత్రి సురేఖ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే శ్రామిక లోకానికి మంచి రోజులు వస్తాయని అన్నా రు. కార్మికుల హక్కులను కాలరాస్తున్న మోదీ ప్రభుత్వానికి కార్మికులంతా సంఘటితమై పార్ల మెంటు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని మంత్రి సురేఖ పిలుపునిచ్చారు.

ఆటో, బైక్‌ల చోరీలకు పాల్పడిన ఇద్దరు అరెస్ట్



నవతెలంగాణ-వరంగల్

వరుసగా ఆటో,బైకు దొంగతనాలకు పాల్పడు తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. వరంగల్ డివిజన్ ఏసీపీ నందిరామ్ తెలిపిన వివరాల ప్రకా రం వరంగల్‌లోని కొత్తవాడ తుమ్మలకుంటకు చెందిన మహమ్మద్ సాదిక్, కొంక కిరణ్, గున్న రాకేష్ అను ముగ్గురు వ్యక్తులు మద్యపానం, జల్సా లకు అలవాటు పడి, డబ్బుల కోసం వరంగల్ పరిసర ప్రాంతంలో బయట పార్కింగ్ చేసి ఉన్న ఆటో, బైకులను టార్గెట్ చేసుకొని వరుసగా దొంగతనాలుచేస్తూ వాహనాలు తనిఖీలు చేస్తున్న క్రమంలో పట్టుబడ్డారని తెలిపారు. రాకేష్ అలియాస్ గున్న అనే వ్యక్తి పరారీలో ఉన్నాడని, ఇద్దరు పట్టుబడ్డ వ్యక్తులను రిమాండ్‌కు తరలించామని పేర్కొన్నారు.సీజ్ చేసినవి మూడుఆటోలు, దొంగను పట్టుకోవడానికి ప్రతిభ కనబరిచిన మట్టువాడ సీఐ గోపి, ఎస్సై కే.కుమార్, టీ.లచ్చయ్య, ఏఎస్ఐ చంద్రమౌళి, క్రైమ్ టీం కానిస్టే బుల్స్ హరికాంత్, అలీ, తిరుపతిలను వరంగల్ డివిజన్ ఏసీపీ నందిరాం అభినందించారు.

అక్రమ కేసులకు భయపడేది లేదు

నవతెలంగాణ-కాశిబుగ్గ

అధికార పార్టీ అక్రమ కేసులకు భయపడేది లేదని వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. మంగళవారం గ్రేటర్ వరంగల్ 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్లి రవి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే నరేందర్ పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పార్టీకి చెందిన కార్పొరేటర్ మరుపల్లి రవిపై అక్రమంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి జైలుకు పంపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రవి కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో విజ్ఞాన భారతి విజయ కేతనం



నవతెలంగాణ-పర్వతగిరి

మంగళవారం విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో విజ్ఞాన భారతి విద్యాలయం విజయకేతనం ఎగురవేసింది. మండలంలోని చింత నెక్కొండ గ్రామానికి చెందిన విజ్ఞాన భారతి విద్యాలయం విద్యార్థిని నూనావత్ ప్రసన్న 9.7 గ్రేడ్ పాయింట్లు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల కరస్పాండెంట్ అక్కినపెల్లి సతీష్‌కుమార్ తెలిపారు. పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, గ్రామస్తులు విద్యార్థినిని అభినందించారు.

పదో తరగతి ఫలితాల్లో గౌతమి విద్యానికేతన్ విద్యార్థుల ప్రభంజనం



నవతెలంగాణ-నెక్కొండ

మండల కేంద్రంలోని గౌతమి విద్యార్థి హైస్కూల్ విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో మరోసారి తమ సత్తా చాటారు. నెక్కొండకు చెందిన విద్యార్థి బూరుగుపల్లి సహజల్ యోధన్ శాస్త్రి 9.8 జీపీఏతో పాఠశాల టాపర్ గా నిలవగా బాదావత్ నూతనవర్మ తోకల హర్షిత్‌లు 9.7 జీపీఏ సాధించి ద్వితీయ, తృతీయ ర్యాంకులు కైవసం చేసుకున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ అనంతుల మురళీధర్, ప్రిన్సిపాల్ అనంతుల కల్పనలు తెలిపారు అప్పలరావపేటకు చెందిన గోనె కృతిక 9.5, నెక్కొండకు చెందిన మహమ్మద్ వహీదా, బోడ రామ్‌చరణ్, కల్వచర్ల షాబుగ్నలు 9.3 జీపీఏ సాధించినట్లు పాఠశాల యాజమాన్యం ప్రకటించింది. పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, కృషి చేసినఉపాధ్యాయులను వారు అభినందించారు. ఫలితాల అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విద్యార్థులకు మెమొంటోలు అందజేసి శాలువాలతో సత్కరించి అభినందించారు.

ఎస్ఎస్సీ పరీక్షల ఫలితాల్లో అభ్యాస్ హైస్కూల్ విద్యార్థుల విజయకేతనం



నవతెలంగాణ-నర్సంపేట

10వ తరగతి వార్షిక పరీక్ష ఫలితాలలో అభ్యాస్ హైస్కూల్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించి విజయకేతనం ఎగరవేశారు. మంగళవారం సెకండరీ బోర్డు వెల్లడించిన ఫలితాలలో పాఠశాలకు చెందిన పుప్పాల చరణ్ 9.5 జీపీఏ సాధించి మొదటి స్థానంలో నిలువగా గుంటి ఉదయ కిరణ్ 9.3 జీపీఏతో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ నరహరి రాజేందర్ రెడ్డి, కరస్పాండెంట్ స్వాతి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. విద్యార్థులు చక్కటి ఫలితాలను సాధించడానికి ఉపాధ్యాయుల ఉత్తమ బోధన, పాఠశాల యాజమాన్యం నిరంతర పర్యవేక్షణ దోహదపడిందని చైర్మన్ రాజేందర్ రెడ్డి తెలిపారు.

వంద శాతం ఉత్తీర్ణత సాధించిన బాలికల సెకండరీ ఉన్నత పాఠశాల విద్యార్థులు

నవతెలంగాణ-నర్సంపేట

10వ తరగతి పరీక్ష ఫలితాలో పట్టణంలోని జిల్లా ప్రజాపరిషత్ బాలికల సెకండరీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు 100 శాతం ఉత్తర్ణత సాధించారు. దౌపాటి చైతన్య 9.5 అత్యుత్తమ జీపీఏతో సాధించగా మిగతా 61మంది విద్యార్థులు ఉత్తమ గ్రేడ్ పాయింట్‌లతో ఉత్తర్ణులయ్యారు. వందశాతం ఉత్తీర్ణులు కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోడెం కాంతారావు సంతృప్తిని వ్యక్తం చేశారు. దౌపాటి చైతన్యశ్రీ అనే వి ద్యార్థినీకి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శీలం మల్లయ్య, దౌపాటి యాకూబ్ పాల్గొన్నారు.

వరంగల్ మార్కెట్ నూతన కార్యదర్శిగా జి.రెడ్డి



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ నూతన ఉన్నతశ్రేణి కార్యదర్శిగా గుగులోతు రెడ్డి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఇక్కడ ఉన్నత శ్రేణి కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న సంగయ్య పదవీకాలం నేటితో ముగియడంతో ప్రస్తుతం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న గుగులోతు రెడ్డికి పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టారు.

సుబేదారి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థుల ఘన విజయం

నవతెలంగాణ-సుబేదారి

సుబేదారి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పది ఫలితాలలో లో ఘన విజయం సాధించిందని హెచ్ఎం జి.నెహ్రూ తెలిపారు. ఈ సంవత్సరం 53 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 49 విద్యార్థులు పాస్ అయ్యారు. 92 శాతం ఉత్తీర్ణత సాధించారు. అందులో 9.8 కె.నిధి, 9.7 నవ్య, హరిప్రియ, 9.0 సాత్విక్, ఐశ్వర్య సాధిచారని హెచ్ఎం తెలిపారు.

స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు : ఎన్నికల అధికారి పి. ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

స్వేచ్ఛాయుత వాతావరణంలోనే పార్లమెంటు ఎన్నికలు నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల అధికారి, వరంగల్ కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. మంగళవారం వరంగల్ కలెక్టరేట్‌లో కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్‌ఝూతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రావీణ్య మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శక సూత్రాల ప్రకారం ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎన్నికలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో 58మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా, 48 మంది అభ్యర్థుల నామినేషన్లను ఆమోదించడం జరిగిందన్నారు.ఆరుగురు అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకోగా, పోటీలో 42 మంది అభ్యర్థులున్నారన్నారు. వారికి ఎన్నికల గుర్తులను కేటాయించడం జరిగిందన్నారు. 18 లక్షల 24 వేల 466 మంది ఓటర్లు

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో ఏప్రిల్ 26వ తేదీ వరకు తుది ఓట్ల జాబితా ప్రకారం 18 లక్షల 24 వేల 466 మంది ఓటర్లున్నారన్నారు. 1,026 మంది సర్వీస్ ఓటర్లున్నారన్నారు. నియోజకవర్గంలో 1900 పోలింగ్ కేంద్రాలున్నాయన్నారు. 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో యువ, దివ్యాంగులు, మహిళ మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

247 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు

నియోజకవర్గంలో 247 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించామన్నారు. 1,309 పోలింగ్ కేంద్రాలలో లైవ్ వెబ్ క్యాస్టింగ్, 397 పోలింగ్ కేంద్రాల బయట సీసీటీవీ కవరేజ్, 497 మైక్రో అబ్జర్వర్లు, అధిక భద్రతసిబ్బంది ద్వారా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు.

8,685 మంది సిబ్బంది

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో మే 13న ఎన్నికలు నిర్వహించడానికి 8,685 మంది సిబ్బందిని నియమించామన్నారు. పోలింగ్ సిబ్బందికి మొదటి శిక్షణ, రాండమైజేషన్ పూర్తయ్యిందని, రెండో ర్యాండమైజేషన్ చేసి నియోజకవర్గస్థాయిలో రెండోదఫా శిక్షణ నిర్వహించి మూడో ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాల వారీగా సిబ్బందిని కేటాయిస్తామన్నారు.

రూ.6.33 కోట్లు పట్టివేత

ఎన్నికల నియామావళి అమలులో భాగంగా ఇప్పటి వరకు 7 అసెంబ్లీ నియోజవకారగ్ల పరిధిలో 6 కోట్ల 33 లక్షల 31 వేల నగదు, బంగారం, గంజా, మద్యం పట్టుకోవడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన 385 మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా 143 ఫిర్యాదులు, సివిజిల్ ద్వారా 41, సోషల్ మీడియా ద్వారా 1, రాతపూర్వకంగా 3, ఎన్‌జిఎస్ పోర్టల్ ద్వారా మొత్తంగా 817 ఫిర్యాదులు వచ్చాయన్నారు. వాటిని పరిష్కరించామన్నారు. ఏప్రిల్ 25వ తేదీ నుండి ఇంటింటికీ పోలింగ్ చిట్టీల పంపిణీ ప్రారంభించినట్లు తెలిపారు. మే 8వ తేదీలోపు ఈ పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరుగుతుందన్నారు.

మే 3 నుండి హోం ఓటింగ్

మే 3వ తేదీ నుండి 8వ తేదీ వరకు 85 ఏళ్లకు పైబడ్డ ఓటర్లు ఫారం 12 డి కింద హెూం ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్న వారికి హెూం ఓటింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. 85 ఏళ్లకు పైబడ్డ వారు 1,010 మంది, 796 మంది పిడబ్ల్యుడి ఓటర్లకు హెూం ఓటింగ్ నిర్వహిస్తున్నామన్నారు. 12 వేల మంది ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్, 33 మంది అత్యవసర ఓటర్ల జాబితాలో ఫారమ్ 12 ద్వారా నమోదు చేసుకున్నారన్నారు.

ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్, నియోజకవర్గాలకు చెందినవి జనగామలో, భూపాలపల్లికి చెందినవి భూపాలపల్లి జిల్లా కేంద్రంలో, అదేవిధంగా హన్మకొండ జిల్లాలోని వరంగల్ పశ్చిమ, పరకాల అసెంబ్లీ సెగ్మెంట్లు, వరంగల్ జిల్లాలోని వరంగల్ తూర్పు, వర్ధన్నపేట డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు వరంగల్ ఎనుమాముల మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

జూన్ 3న ఎనుమాములలో ఓట్ల లెక్కింపు

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్ జూన్ నెల 3వ తేదీన ఏనుమాముల మార్కెట్ యార్డులోని 17, 18, 19 నెంబర్ల గోడౌన్‌లలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

భారీ బందోబస్తు : వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో పోలీసు కమిషనరేట్‌కు సంబంధించి 3 జిల్లాలు వస్తాయని, ఈ మూడు జిల్లాల్లో ఎన్నికలు నిష్పాక్షపాతంగా నిర్వహించడాని కి భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో, స్ట్రాంగ్ రూం కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేస్తామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతరం సీసీ కెమెరాలనిఘా, ప్రత్యేక సాయుధ బలగాల పహారా వుంటుందన్నారు.

ఈ సమావేశంలో సహాయ ఆర్‌ఓ, డిఆర్‌ఓ శ్రీనివాస్, జిల్లా పౌరసంబంధాల శాఖాధికారి అయూబ్ అలీ, విశ్వనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో జనగామకు నాలుగోస్థానం



- పదవ స్థానంలో హనుమకొండ జిల్లా

స్థానం	జిల్లా	పరీక్షలకు హాజరైనవారు బాలురు	బాలికలు	మొత్తం	ఉత్తీర్ణులైనవారు బాలురు	బాలికలు	మొత్తం	ఉత్తీర్ణత శాతం
4	జనగామ	3,152	3,540	6692	3076	3493	6569	98.16
10	హన్మకొండ	6395	5625	12020	6074	5464	11538	95.99
12	మహబాద్	4262	3916	8178	3998	3740	7738	94.62
13	ములుగు	1614	1467	3081	1494	1416	2910	94.45
16	భూపాలపల్లి	1782	1755	3537	1645	1643	3288	92.96
22	వరంగల్	4832	4613	9445	4403	4305	8708	92.20

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని జనగామ జిల్లా పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో నాలుగో స్థానంలో నిలిచింది. హన్మకొండ జిల్లా 10వ స్థానం, మహబూబాబాద్‌లో 12, ములుగు 13, భూపాలపల్లి 16, వరంగల్ జిల్లా 22వ స్థానంలో నిలిచాయి. జనగామ జిల్లా పదో తరగతి ఫలితాల్లో 98.16 శాతం ఉత్తీర్ణతాశాతాన్ని సాధించి నాలుగో స్థానంలో నిలిచింది. హన్మకొండో 95.99 శాతం, మహబూబాబాద్ 94.62, ములుగు 94.45, భూపాలపల్లి 92.96, వరంగల్ 92.20 శాతం సాధించాయి.

అసైండ్ భూమిలో రేకుల షెడ్డును కూల్చివేత



నవతెలంగాణ-నర్సంపేట

పట్టణంలోని అసైండ్ భూమిలో నిర్మాణం చేసిన రేకుల షెడ్డును రెవిన్యూ, మున్సిపల్ అధికారులు కూల్చేశారు. మంగళవారం 'నవతెలంగాణ'లో 'అసైండ్ భూముల ఆక్రమణపై నోటీసులు బేఖాతర్' అనే స్టోరీ ప్రచురితం కాగా అధికారులు స్పందించారు. అధికారుల ఆదేశాల ప్రకారం ఏఆర్ఐ ఎండీ.రజాక్, టౌన్ ప్లానింగ్ అధికారి వీరస్వామి తదితర సిబ్బంది నెక్కొండ రోడ్డులోని సర్వే నెంబర్ 702 అసైండ్ భూమిని సందర్శించారు. జేసీబీతో రేకుల షెడ్డును కూల్చివేశారు. అనుమతి లేకుండా నిర్మాణాలు, అసైండ్ భూములను ఆక్రమణ చేసి కట్టడాలు చేపడితే తెలంగాణ ఆక్రమిత నిషేద చట్టం 1905 ప్రకారం కూల్చేయాల్సి వస్తుందని అధికారులు హెచ్చరించారు.

దళితుడిపై అగ్రవర్ణాల దాడి ఖండించాలి



నవతెలంగాణ-చెన్నారావుపేట

మాదిగ దళితునీ పై కులం పేరుతో దూషిస్తూ కర్రలతో దాడి చేసిన అగ్రవర్ణాల నాయకులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, హత్య ప్రయత్నం కేసు పెట్టి కఠినంగా శిక్షించాలని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాంకాల యాదగిరి డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని ఉప్పరపల్లిలో ఎమ్మార్పీఎస్ డివిజన్ ఇంచార్జి ఆకులపల్లి ఉప్పలయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ ఉప్పరపల్లి గ్రామానికి చెందిన దళితుడైన మంద మధు మధుకర్‌పై అగ్రవర్ణాల చెందిన వట్టే శ్రీనివాసరెడ్డి, వట్టే కరుణాకర్ రెడ్డి, వట్టే రవి కిరణ్ రెడ్డి, కట్కూరి రాజిరెడ్డిలు శనివారం మధ్యాహ్నం బ్రాందీ షాపులో మద్యం సేవిస్తూ నీ పాత అప్పు చెల్లిస్తానంటూ మంద మధుకర్‌పై ఫోన్లో అసభ్యకర వ్యాఖ్యలు చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తూ, అంతటితో ఆగకుండా ఇంటి వద్దనున్న మధుకర్ పై ఇనుపరాడ్లు, కర్రలతో హతమార్చేందుకు ప్రయత్నం చేసిన అగ్రవర్ణాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. వెంటనే వారిపై పోలీస్ అధికారులు తక్షణమే స్పందించి ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ హత్య ప్రయత్నం కేసు పెట్టి దళితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మహబూబాద్ జిల్లాప్రదాన కార్యదర్శి భోడ ఏ ఎల్లయ్య, ఉప్పరపల్లీ గ్రామ అంబేడ్కర్ యువజన సంఘ సభ్యులు, ప్రజా, కుల సంఘాలు పాల్గొన్నాయి.

చింతనెక్కొండ లో నేత్ర వైద్య శిబిరం



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింతా నెక్కొండలో మంగళవారం హిత కారిణి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేశారు . ఈ నేత్ర వైద్య శిబిరం హనుమకొండ శరత్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో 10 మందికి శస్త్ర చికిత్స ల నిమిత్తం శరత్ ఆసుపత్రికి రెఫర్ చేశారు. ఈ కార్యక్రమం చింత నెక్కొండ బ్రాంచ్ వ్యవస్థాపక అధ్యక్షుడు గటిక మల్లయ్య శారీరంలోని జ్ఞానేంద్రియాలలో అతి ప్రధానమైన నేత్రాలను జాగ్రత్తగా కాపాడుకోవాలని అన్నారు.

ఈ కార్యకమంలో ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు సంకినేని ధర్మారావు, జూలపెల్లి దేవేందర్‌రావు, గటిక స్వామి,నాగెల్లి ఉప్పలయ్య, శరత్ ఆసుపత్రి సిబ్బంది సతీష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

రాజుపేటలో రామయ్యకుంట దర్జాగా కబ్జా..!

రాజుపేట ఏజన్సీలో రియాల్టర్‌ల పాగా..

1/70, పెసా చట్టం ఉల్లంఘన..

తొంగి చూడని ఐబీ ఇంజనీర్లు..రెవెన్యూ అధికారులు



నవతెలంగాణ-నర్సంపేట

రాజుపేట ఏజన్సీ గ్రామ శివారులోని రామయ్య కుంటను దర్జాగా కబ్జా చేస్తున్నారు.రియాల్టర్‌ల కన్ను పడితే చాలు అది చెరువు, కుంట అయినా ఆక్రమించాల్సిందే.. సొమ్ము చేసుకోవాల్సిందే.. 1/70, 1996 పెసా చట్టాలు అమలు పరిధిలో ఉన్న రాజుపేట ఏజన్సీ గ్రామ పరిధిలోని ప్రధాన రహదారుల వెంట అసైండ్, చెరువు కుంటల భూములు ఎక్కడిక్కడా ఆక్రమణకు గురైతున్నాయి..నర్సంపేట పట్టణానికి కూత వేటు దూరంలో ఉన్న ఈ ఏజన్సీ గ్రామంలో ప్రభుత్వ భూములు క్రమేపి అన్యాక్రాంతమవుతూ వస్తున్నాయి..ఇటివల జిల్లా ఆసుపత్రి, వైద్య కళాశాల నిర్మాణాలు పూర్తి దశకు చేరుకొని ప్రారంభానికి సిద్ధంగా ఉండడంతో పాకాల రోడ్డులోని రాజుపేట ఏజన్సీ గ్రామ పరిధిలోని భూముల విలువ ఎకరా ధర రూ.కోట్లల్లో పలుకుతుంది. ఇదే అదునుగా రియాల్టర్‌లు కుంటలను కూడా విడిచిపెట్టడడం లేదు. ఏజన్సీలో ప్రత్యేక చట్టాలను అమలు చేయాల్సిన సాగునీటి ఇంజనీరు, రెవిన్యూ, పంచాయతీ అధికారులు కన్నెత్తైనా చూడకపోవడం వల్ల విలువైన భూములే కాదు చెరువు కుంటలు కూడా మాయమవుతున్నాయనే విమర్శలు వెలువడుతున్నాయి.

సర్వే నెంబర్ 116లోని రామయ్య కుంట ఆక్రమణ..

పాకాల రోడ్డులోని గ్యాస్ గోదాముకు ఎదురుగా ఉన్న రామయ్య కుంటను కొన్నేండ్ల క్రితం కొందరు ఆక్రమణ చేయడంపై పత్రికలలో వెలువడిన కథనాలతో ఐబీ ఇంజనీరు, రెవిన్యూ అధికారులు కేసులు నమోదు చేశారు. ఈ ఆక్రమణ కొంత కాలం పాటు నిలిచిపోయింది. ఇటివల తిరిగి ప్రధాన రహదారి పక్కన ఇటివల సర్వే నెంబర్ 116 అసైండ్ భూమి పరిధిలో ఉన్న రామయ్య కుంటను మట్టితో పూడ్చేసి ఆక్రమించారు. నీటి వనరుగా నిల్వాల్సిన కుంటను కబ్జా చేస్తున్నా ఇటుగా అధికారులు కన్నెత్తైనా చూడడం లేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పేదోడు తలదాచుకొనేందుకు గుడిసె వేసినా, చిరు వ్యాపారం కోసం డబ్బాలు పెట్టినా అప్పటికప్పుడే తలగించడం, కేసులు పెట్టే అధికారులు యధేచ్చగా కబ్జాచేస్తున్నా పట్టించుకోకపోవడంలో మతలబు ఏమిటాని ప్రశ్నలు ఉత్పన్నమౌతున్నాయి.

ఇప్పటికైన జిల్లా కలెక్టర్, అధికారులు కబ్జాకు గురైతున్న నీటి వనరులను కాపాడడానికి తక్షణ చర్యలు చేపట్టాలని సర్వత్రా కోరుతున్నారు.

కరువు తెచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక సాగునీరు అందక, త్రాగునీరు లేక కరువు వచ్చిందని, కరువు తెచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పార్లమెంటు ఎన్నికల్లో తగిన బుద్ధిచెప్పాలని వరంగల్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. మండలంలోని గట్ల కానిపర్తి, కొత్తగట్టు సింగారం, మందారి పేట గ్రామాల్లో మంగళ వారం ఉపాధి పనుల ప్రదేశాల వద్దకు జెడ్పీ చైర్‌పర్సన్ జ్యోతి వెళ్లి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సుధీర్ కుమార్‌ను గెలిపించాలని ఉపాధి కూలీలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మే 13న జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో సుధీర్ కుమార్‌ను గెలిపించుకొని మన హక్కులను సాధించుకోవాలని కోరారు. సీఎం కేసీఆర్ 10 ఏళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాల అందిస్తూ, అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ముందు వరుసలో నిలిపాడని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలలో రైతుబంధు భరోసా, 2 లక్షల రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లకు ఐదు లక్షల నిధులు, రూ.4వేల ఆసరా పింఛన్లు, ఇంతవరకు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. మాటలతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఓట్లతో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బొమ్మకంటి సాంబయ్య, పిఏసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, పరకాల ఏఎంసి మాజీ డైరెక్టర్ నిమ్మల మహేందర్, నాయకులు కొమ్ముల శివ, సంతోష్ పాల్గొన్నారు.

కేయూకు సెలవులు ప్రకటిస్తే పరిపాలన భవనాన్ని ముట్టడిస్తాం

- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ యూనివర్సిటీకి సమ్మర్ సెలవులు ప్రకటిస్తే పరిపాలన భవనం ముట్టడిస్తామని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు స్టాలిన్ మంద శ్రీకాంత్ అన్నారు మంగళవారం రోజున కాకతీయ యూనివర్సిటీ లోని క్యాంటీన్ దగ్గర ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్ధాంతరంగా వేసవి సెలవులు ప్రకటిస్తూ అదేసెలవుల్లో మళ్లీ ఆన్లైన్‌తరగతులు అని కాకతీయ యూనివర్సిటీ పాలకులు కొత్త పాట పాడుతున్నారని విమర్శించారు రానున్నది పోటీ పరీక్షల సమయమని ఈ సమయాల్లో యూనివర్సిటీలో చదివే విద్యార్థులంతా కూడా ప్రభుత్వ ఉద్యోగాలకు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారని ఇలాంటి సమయంలో యూనివర్సిటీకి



సెలవులు ప్రకటించడం అనేది వారి యొక్క ప్రిపరేషన్ పై తీవ్రమైన ఒత్తిడి పడుతుందని అన్నారు అలాగే సెలవులు ప్రకటించినప్పుడు మళ్లీ ఆన్లైన్ తరగతులు ఎందుకని ప్రశ్నించారు ఆన్లైన్ తరగతులు అనేవి కేవలం సిలబస్ పూర్తయిందని చెప్పుకోవడానికి నామమాత్రపు తరగతుల నిర్వహణగా మాత్రమే ఉపయోగపడతాయని విమర్శించారు ఇప్పటికే ఎన్నోసార్లు అర్ధాంతరంగా తమ సొంత ప్రయోజనాల కొరకు సెలవులను ప్రకటిస్తూ యూనివర్సిటీలను బంద్ చేస్తూ విద్యార్థులు ఇంటి దగ్గర ఉండగానే ఆ సెలవులను పొడిగిస్తూ విద్యార్థుల యొక్క అకాడమిక్ క్యాలెండర్ పై వారు తరగతులపై తీవ్రమైన ఒత్తిడిని పెంచారని అన్నారు. ఇప్పటికైనా యూనివర్సిటీ పాలకులు వేసవి సెలవులపై పునర్ ఆలోచన చేయాలి బేషరతుగా యూనివర్సిటీని ఎండాకాలం మొత్తం నడపాలని డిమాండ్ చేశారు. ఒకవేళ విశ్వవిద్యాలయానికి సెలవులు ప్రకటిస్తే పరిపాలన భవనాన్ని ముట్టడిస్తామని యూనివర్సిటీ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు పురుషోత్తం, సాయికిరణ్, ఉపాధ్యక్షులు బిరెడ్డి జశ్వంత్, పరిమళ, అతిరం నిరోషా, సాయి, అనూష, సందీప్, రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-ఆత్మకూర్



సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మండలంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను మంగళవారం సాధారణ ఎన్నికల పరిశీలకురాలు బండారి స్వాగత్‌రన్వీర్ చంద్ తొలుత కటాక్షపూర్ చెక్ పోస్ట్ ను సందర్శించారు. అనంతరం నీరుకుళ్ళ, అక్కంపేట గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగే విధంగా తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పరకాల, పరకాల ఏసీపీ కిషోర్ కుమార్, ఆత్మకూర్ సిఐ క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్‌సీ ఫలితాల్లో ఎస్సార్ స్కూల్స్ విద్యార్థుల విజయభేరి



నవతెలంగాణ-హనుమకొండ

2023-24 ఎస్ఎస్‌సీ పరీక్ష ఫలితాల్లో ఈసారి కూడా జిల్లాలో, రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తూ 124 మంది ఎస్సార్ స్కూల్స్ విద్యార్థులు 10/10 జీపీఏ సాధించి మరోసారి ఎస్సార్ విద్యాసంస్థలఆధిపత్యాన్ని కొనసాగించారని ఎస్సార్ విద్యా సంస్థల చైర్మన్ వరద రెడ్డి తెలిపారు. మంగళవారం ఎస్ఎస్‌సీ ఫలితాలు విడుదల సందర్భంగా హన్మకొండ ఎస్సార్ విద్యా సంస్థల ఆవరణలో ఎస్సార్ విద్యా సంస్థల చైర్మన్ వరదారెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎస్ఎస్‌సీ ఫలితాల్లో 124 మంది విద్యార్థులు 10/10 సాధించడం సాధన విషయం కాదని మా విద్యాసంస్థల పటిష్టమైన పాఠ్య ప్రణాళిక, అంకితభావం కలిగిన ఉపాధ్యాయ బృందంతో ఇంతటి విజయానికి కారణం అయిందని ఉపాధ్యాయ బందాన్ని అభినందించారు. ప్రస్తుత పరిస్థితులలో విద్యావ్యవస్థలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ వాటిని ఆచరణ పరుస్తూ ఒత్తిడి లేని వాతావరణంలో క్రమశిక్షణ, సృజనాత్మకతతో కూడిన విద్యను విద్యార్థులకు అందిస్తూ మా విద్యాసంస్థలలో పోటీ పరీక్షలను ఎదుర్కొనే విధంగా ఎస్ఎస్సి విద్యార్థులకు ఐఐటి మరియు మెడికల్ ఫౌండేషన్‌లో ఎక్కువ శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులను అన్ని పోటీ పరీక్షలకు సిద్ధం చేయడానికిగాను ఒక బహత్తర పద్ధతిలో ప్రైమ్ స్కూల్స్ వంటి సంస్థలను రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించామని ఈ అఖండ విజయాన్ని సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సార్ విద్య సంస్థల డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, సంతోష్ రెడ్డి విద్యాసంస్థల ప్రిన్సిపల్స్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో ఎంజేపీ విద్యార్థుల ప్రతిభ







నవతెలంగాణ-శాయంపేట

పది పరీక్ష ఫలితాలలో మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఎం. సంజయ్ సాహిత్, ఎం. నాగ చైతన్య, ఎం. గుణశేఖర్ లు 10 జిపిఎ సాధించగా, 78 మంది విద్యార్థులు 10 పరీక్షలు రాయగా 100శాతం ఉత్తీర్ణత సాధించారని, 7 గురు విద్యార్థులు 9.8 జిపిఎ సాధించినట్లు ప్రిన్సిపాల్ మోతే రాజకుమార్ తెలిపారు. సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 65 మంది విద్యార్థులు 10 పరీక్షలు రాయగా 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ సుభాషిని దేవి తెలిపారు. బోడ లావణ్య 9.7 జిపిఎ సాధించగా, 14 మంది 9 జిపిఎ సాధించినట్లు తెలిపారు. కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో 34 మంది విద్యార్థులకు 29 మంది ఉత్తీర్ణత సాధించగా 85 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు స్పెషల్ ఆఫీసర్ మాధవి తెలిపారు. ఎం. శిరీష, జి. సౌమ్యలు 8.5 జిపిఎ సాధించినట్లు తెలిపారు. మండలంలోని పెద్దకోడపాక, గంగిరేణి గూడెం, పత్తిపాక, కాట్రపల్లి, శాయంపేట గ్రామాలలోని ప్రభుత్వ బాలికల, బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు, కాట్రపల్లి సీఎస్ఐ పాఠశాల విద్యార్థులు 10 ఫలితాలలో 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఇన్చార్జి ఎంఈఓ రమాదేవి తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

పదవ తరగతి ఫలితాల్లో 'శివాని' విద్యాసంస్థల ప్రభంజనం







నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ రాష్ట్రంలో మంగళవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో శివాని విద్యాసంస్థల విద్యార్థులు విజయభేరీ మోగించారు. 100 శాతం పాస్ పర్సంటేజీతో శివాని విద్యాసంస్థలను సక్సెస్ కు మారుపేరుగా మార్చిన విద్యార్థులకు అభినందనలు అని శివాని విద్యాసంస్థల కరస్పాండెంట్ టి.స్వామి అన్నారు. ఎ.అక్షయ 9.8, ఎ.నించిత 9.8, పి.సంజన 9.8, యు.సాయినాథా 9.7, టి.శ్రీసాయి హిమవరి 9.7, ఎం.మేఘన 9.7, జి.రష్మిక 9.7లు సాధించారని తెలిపారు. అనంతరం శివాని విద్యాసంస్థల యాజమాన్యం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సురేందర్ రెడ్డి, చంద్రమోహన్, రాజు, రమేష్, మురళీధర్, సురేష్, సంతోష్ రెడ్డి, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల బైండోవర్

నవతెలంగాణ-చెన్నారావుపేట

పార్లమెంట్ ఎన్నికల కారణంగా కాంగ్రెస్ పార్టీ నాయకులను మంగళవారం మండల పరిధిలోని తహసీల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేసినట్లు గ్రామ అధ్యక్షుడు తాళ్ల పెల్లి నరసయ్య మంగళవారం తెలిపారు. అనంతరం ఎమ్మార్వో ఎదుట హాజరైనట్లు వారు తెలిపారు.

ఏబీవీపీ మతోన్మాద మూకదాడిని ఖండించండి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్

నవతెలంగాణ-హన్మకొండ

సమూహ ఆధ్వర్యంలో కాకతీయ విశ్వవిద్యాలయంలో ఆదివారం జరిగిన సదస్సు మీద ఫాసిస్టు బిజెపి, ఏబీవీపీ, కార్యకర్తల దాడులను దళిత, బహుజన, ప్రగతిశీల, ప్రజాస్వామికవాదులు ఖండించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ పిలుపునిచ్చారు. మంగళవారం కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శ్రీశ్రీ శతజయంతి ఉత్సవాలు సంఘం జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సంపత్ కాళోజికి పాలాభిషేకం చేసిన అనంతరం మాట్లాడుతూ సమూహ సదస్సులోని ప్రముఖకవులు డాక్టర్ పసునూరి రవీందర్, నరేష్‌కుమార్ సూఫీ, మెర్సీ మార్గరెట్ లను లక్ష్యంగా చేసుకుని చేసిన బిజెపి దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలని ఇది కొద్ది మంది మేధావుల మీద జరిగిన దాడికాదని ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా చూడాలని కోరారు.

బీజేపీ దాని అనుబంధ విద్యార్థి సంఘాలు మతోన్మాద ముసుగులో రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛ, భావప్రకటన స్వేచ్ఛకు భంగం కలిగిస్తూ తన మతోన్మాద ఆర్ఎస్ఎస్ ఎజెండాను బలవంతంగా ఈదేశ ప్రజలపై రుద్దడానికి, ఇలాంటి దాడులకు పాల్పడుతుందని ఆరోపించారు. తన విధానాలకు వ్యతిరేకంగా మాట్లాడిన చాలామంది మేధావులను హత్యలు చేసి, కొందరిని జైల్లో పెట్టారని ఈరోజు లౌకిక అభ్యుదయ రచయితలు కవులపై, మహిళలు అని కూడా చూడ కుండా ఈ మతోన్మాద గుండాలు దాడులు చేయడాన్ని చూస్తుంటే రోజు రోజుకు బీజేపీ తన నిజ స్వరూపాన్ని బయట పెడుతుందన్నారు. శాంతి భద్రతలు కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం



కూడా వారిపట్ల ఉదాసీన వైఖరి అవలంబించడం చాలా దారుణమని ఇంతవరకు కూడా వారిని అరెస్టు చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని పాలకవర్గాల కుట్రకు ఇది నిదర్శనమన్నారు. ఇప్పటికైనా సమూహ సదస్సుపై దాడి చేసిన వారిని వెంటనే వారిని అరెస్టు చేసి, కేంద్ర యువ సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పసునూరి రవీందర్, ఇతర రచయితలు కవులపై దాడులు చేసిన గుండాలపై ఎస్సీ, ఎస్టి అత్యాచార నిరోధక చట్టం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి అధికారం వచ్చినప్పటి నుండి దేశంలోని అనేక ప్రాంతాలలో, ముఖ్యంగా బిజెపి పాలిత రాష్ట్రాలలో దళితులపై హత్యలు, అత్యాచారాలు, ప్రేమవివాహం చేసుకుంటే కుల దురహంకార హత్యలు 50 శాతం పెరిగాయని, దళితులు తినే ఆహారం పైన, పెళ్లి ఊరేగింపుల పైన ఆంక్షలు విధిస్తూ మతోన్మాద గుండాలు తన తన ఫాసిస్టు మతోన్మాద ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేయడానికి ప్రయత్నిస్తుందని ఆరోపించారు. విద్యా కేంద్రంగా, ఉద్యమాలకు పుట్టినిల్లుగా, మేధావులకు నిలయంగా విలసిల్లుతున్న కాకతీయ విశ్వవిద్యాలయంలో ఇలాంటి దాడులు జరగడం దురదష్టకరమని, లౌకిక విలువల పట్ల బిజెపి దాని అనుబంధ సంస్థలకు ఉన్న అసలు రూపం బయటపడిందని, రాబోవు ఎన్నికల్లో బీజేపీ మతోన్మాద విధానాలను, ప్రజా వ్యతిరేక విధానాలను అన్నివర్గాల ప్రజలకువిస్తృతంగా ప్రచారం చేసి బిజెపిని చిత్తు చిత్తుగా ఓడించేందుకు కేవీపీఎస్ జిల్లా కమిటీ కార్యచరణ రూపొందిస్తున్నట్లు మంద సంపత్ అన్నారు.

ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, రజక వత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి కంచర్ల కుమారస్వామి, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గబ్బెట రామ్ కుమార్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు రమేష్, కెవిపిఎస్ జిల్లా నాయకులు సతీష్ విజయ ,జ్యోతి, శాంతి, సుజాత, ఎండి.కుదన్ తదితరులు పాల్గొన్నారు.

2023-24 ఎస్ఎస్‌సీ ఫలితాల్లో బాలికలే టాప్

- హనుమకొండ జిల్లాలో 95.99 శాతం ఉత్తీర్ణత
- దామెర మండలం 98.40 శాతంతో టాప్
- కమలాపూర్ మండలం 89.58 శాతంతో లాస్ట్

నవతెలంగాణ-హన్మకొండ

మంగళవారం ప్రకటించిన 2023-24 ఎస్ఎస్‌సీ పబ్లిక్ పరీక్షలలో హనుమకొండ జిల్లాలో బాలికల ముందున్నారని జిల్లాలో 95.99 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ అబ్దుల్ హై తెలిపారు. గత మార్చి 18 నుండి ఏప్రిల్ 2వ తేదీ వరకు జరిగిన పదవ తరగతి స్పాట్ వాల్యుయేషన్ ఫలితాలలో 95.99 శాతం మంది విద్యార్థులు విజయం సాధించారని జిల్లాలో 12,032 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా 12,020 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. పరీక్ష రాసిన వారిలో బాలురు 94.98శాతం ఉత్తీర్ణత సాధించగా బాలికలు 97.14 శాతం ఉత్తీర్ణత సాధించారని బాలుర కంటే బాలికలు 2.16శాతం ఎక్కువ ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. జిల్లాలో ఈ సంవత్సరం 65 ప్రభుత్వ పాఠశాలలు 86 ప్రైవేట్ పాఠశాలలు మొత్తం 151 పాఠశాలల విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు.

'పదవ తరగతి'లో ఏకశిలకు అత్యుత్తమ ఫలితాలు



నవతెలంగాణ-హసన్‌పర్తి

పదవ తరగతి ఫలితాలలో ఏకశిల విద్యా సంస్థల విద్యార్థులు అత్యంత ప్రతిభకనబర్చి ఉత్తమ ఫలితాలు సాదించినట్లు ఏకశిల విద్యా సంస్థల చైర్మెన్ గౌరు తిరుపతిరెడ్డి తెలిపారు. పదిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల అభినందన సభ మండలంలోని పెంబర్తి ఏకశిలా టెక్నో స్కూల్‌లో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా పది ఫలితాలలో అత్యంత ప్రతిభకనబర్చి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పది ఫలితాల్లో నూటికి నూరు శాతం మంది ఉత్తీర్ణత సాధించగా వారిలో 11మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించినట్లు వెల్లడించారు. విద్యార్థుల మెరుగైన భవితకై ఏకశిలా విద్యాసంస్థలు అహర్నిశలు కృషి చేస్తాయన్నారు. పటిష్టమైన బోధన పద్ధతులు, చక్కటి ప్రణాళిక విద్యార్థులకు అత్యుత్తమైనటువంటి వనరులు సమకూర్చుతూ, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేస్తున్నామని తెలిపారు. అత్యుత్తమ జిపిఎ సాధించిన విద్యార్థులను భవిష్యత్తులో కూడా చక్కటి ప్రతిభ చూపి తల్లిదండ్రులు తమ మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవడం కొరకు అహర్నిశలు కష్టి చేసి జీవితంలో ఉన్నత స్థాయిలో నిలబడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ గౌరు సువిజారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ కేడి.స్వర్ణరాజ్, అకాడమిక్ ఇంచార్జ్ జి.రాంప్రసాద్, ఉపాధ్యాయులు రవి, కీర్తన, అరవింద్, రాజేందర్‌తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్ఎస్‌సీ ఫలితాల్లో అంచనాలను అధిగమించిన షైన్ విద్యార్థులు

విద్యార్థులను అభినందించిన చైర్మన్ మూగల కుమార్



నవతెలంగాణ-హనుమకొండ

కార్పొరేట్ విద్యాసంస్థలను తలదన్నే విధంగా 2024 ఎస్ఎస్సి ఫలితాలలో విశిష్ట సంస్థగా పేరు అందిన షైన్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి వరంగల్ జిల్లాకే తలమానికంగా నిలిచారని షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగల కుమార్ అన్నారు. మంగళవారం 2023 - ఎస్ఎస్సి ఫలితాలు విడుదల సందర్భంగా హన్మకొండ బాలసముద్రంలోని షైన్ జూనియర్ కాలేజీ ఆవరణలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. షైన్ అంటే కేవలం ఐఐటీ నే కాదని అన్నిరంగాల్లో మా విద్యాసంస్థలే ముందు ఉంటాయని మరోసారి రూఢీ అయిందని తెలిపారు. ఎస్ఎస్సి ఫలితాల్లో 10లో10 జీపీఏ పాయింట్లు సాధించడంలో షైన్ ఎప్పుడు అగ్రస్థానంలో నిలుస్తుందని ఇప్పుడు కూడా మరోసారి రుజువైందని అన్నారు. జిల్లాలోనే అత్యధికంగా 40 మంది విద్యార్థులు 10 జీపిఏ సాధించడం ఆనందంగా ఉందని అన్నారు. అంతేకాకుండా 56 మంది 9.8 జీపిఏ, 50 మంది 9.7 జీపిఏ , 56 మంది 9.5 జీపిఏ, 43 మంది 9.3 జీపీఏ, 55 మంది 9.2 జీపిఏ సాధించారని కుమార్ తెలిపారు. శ్రీ నగరంలోనే గాక రాష్ట్రంలోనే అగ్రస్థానంలో తెలుగులో 222, హిందీలో 166, ఇంగ్లీషులో 125, మ్యాథమెటిక్స్ లో 265, సైన్స్ లో 248, సోషల్ లో 213 మంది అత్యధిక పరిగ్రేడ్ పాయింట్లు సాధించిందని తెలిపారు. దేశంలోని ప్రతిష్టాత్మక కళాశాలలో షైన్ విద్యార్థులు ఉండాలని దానికి క్రమశిక్షణతో కూడిన విద్యాబోధనే కారణమని డైరెక్టర్ పి రాజేంద్రకుమార్ తెలిపారు. ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ మానసిక వికాసం విలువలతో కూడిన విద్యను అందిస్తూ నూతన సమాజ నిర్మాణానికి షైన్ యాజమాన్యం కషి చేస్తుందని డైరెక్టర్ మూగల రమ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఐఐటి కోఆర్డినేటర్ మూగలరమేష్, షైన్ ఎర్రగట్టు గుట్ట చైర్మన్ జే.శ్రీనివాస్, షైన్ ప్రిన్సిపాల్స్ జి.రాజ్‌కుమార్, బి.సంపత్, పి.విశాల్ కవితారాణి, దినేష్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

కేయూలో సావిత్రిబాయి పూలే విగ్రహ ఆవిష్కరణ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



విశ్వవిద్యాలయ మహిళా కళాశాలలో సావిత్రిబాయి పూలే విగ్రహ ఆవిష్కరణ కళాశాల వార్షికోత్సవం మహిళలు చదువుతోపాటు సామాజిక సమస్యలకు పరిష్కరించడంలో కూడా ముందుండాలని సావిత్రిబాయి పూలే విగ్రహ ఆవిష్కరణలో ముఖ్య అతిథిగా పాల్గొని కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్ పేర్కొన్నారు. సావిత్రిబాయిపూలే జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని ఆమె జీవితం మొత్తం మహిళలకు విద్యతో పాటు, వారికి సమాన హక్కులు కలిగి ఉండాలని పోరాటం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అతిథిగా ఆచార్య పి.రవికుమార్, ఎన్ఐటి వరంగల్ , విశ్వవిద్యాల మహిళా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బిఎస్ఎల్ సౌజన్యజి, విశ్వవిద్యాలయ మహిళ కళాశాల మాజి ప్రిన్సిపాల్స్ ఆచార్య రాజిరెడ్డి, ఆచార్య ధరావత్ సక్రియ, ఆచార్య తిరుమల దేవి పాల్గొన్నారు. 2021-23 విద్యా సంవత్సరానికి 8 కోర్సులకు సంబంధించి కోర్స్ టాపర్స్ కి బంగారు పథకంతో పాటు సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. విశ్వవిద్యాలయ మహిళా కళాశాలలో జరిగిన క్రీడోత్సవాలలో 112 మంది క్రీడాకారునిలకు బహుమతులను ప్రధానం చేశారు. సాంస్కృతిక-సాహిత్యపరమైన అంశాలలో విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు.

ఈ కార్యక్రమంలోఅధ్యాపకులు డాక్టర్ ఎడెల్లి రవీందర్, డాక్టర్ కె భాగ్యలక్ష్మి, డాక్టర్ కే.కవిత, డాక్టర్ మధుశ్రీ, డాక్టర్ వావిళ్ళ కుమారస్వామి, డాక్టర్ లలిత కుమారి, డాక్టర్ నాగరాజు, డాక్టర్ రాజేందర్, డాక్టర్ జోష్న, డాక్టర్ రజిత బోధనేతర సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

ఎస్ఎస్‌సీ ఫలితాల్లో 'న్యూ లయోలా' విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

న్యూ లయోలా హై స్కూల్ ,కుమార్ పల్లి మార్కెట్, హనుమకొండ, ఎస్ఎస్‌సి పరీక్ష ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి హనంకొండ జిల్లాలో టాప్ ప్రాంతం సాధించినందుకు న్యూ లయోలా కరస్పాండెంట్ తాడిశెట్టి క్రాంతికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు శ్రీజ, వర్షిత్ సాయి, ధనేశ్వరి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

'కిండర్ ల్యాండ్'లో వార్షికోత్సవ సంబరాలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ నగరంలోని ఎక్సైజ్ కాలనీలోని సుబేదారి ప్రాంతంలో కిండర్ ల్యాండ్ స్కూల్ అన్యువల్ డే నత్యాలు,ఆటపాటలతో కూడిన సంబరాలు నిర్వహించుకున్నామన్నారు. డైరెక్టర్ టామీ మాట్లాడుతూ ట్రై సిటీలో ఎంతో పేరు ప్రఖ్యాతలు పొందినట్లు ఆయన వెల్లడించారు. అలాంటి తరుణంలో విశ్లేషణాత్మకమైన మాతభాషలో, ఆంగ్లభాషలో విద్యార్థినీ విద్యార్థులకు సులభతరంగా అభ్యసించేందుకు కృషిచేస్తున్నట్లు వివరించారు. విద్యతోపాటు వినోదము, ఆటలు, సజనాత్మకను పెంపొందించేందుకు నిష్ణాతులైన ఉపాధ్యాయులతో బోధిస్తున్నట్లు విద్యార్థుల మేధస్సును పదును పెట్టేందుకు శాస్త్ర సాంకేతిక వైజ్ఞానిక అంశాలతో నూతన ఒరవడి అవలంబించేందుకు అన్ని సదుపాయాలు కల్పించామని తెలిపారు. విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే ఉన్నతమైన విలువలను, క్రమశిక్షణ, గౌరవం వంటి అలవాట్లను నేర్పుతూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలలో రాణించేందుకు పాఠ్యాంశాలతో పాటు సామాజిక అంశాలను కూడా అలవర్చుకునే విధంగా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థినీలు ఉన్నత లక్ష్యాలతో ఎదగాలి

కనిష్క మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వెంకట్ గౌడ్



నవతెలంగాణ-హసన్‌పర్తి

విద్యార్థినిలు ఉన్నత లక్ష్యాలతో ఎదిగినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని కనిష్క మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వెంకట్ గౌడ్ అన్నారు. మండలంలోని రామారం ఎంటీఆర్ గార్డెన్ లో మంగళవారం డిగ్రీ కళాశాల విద్యార్థినీల వీడ్కోలు సమావేశం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డిగ్రీలో అత్యంత ప్రతిభకనబర్చిన విద్యార్థినీలకు జ్ఞాపికలను అందజేసి అభినందించారు. ప్రతిభకనబర్చిన విద్యార్థులు తమ అనుభవాలను తోటి విద్యార్థులతో పంచుకున్నారు. డిగ్రీ పూర్తి అయిన వెంటనే వివాహం చేసుకోకుండా గొప్ప లక్ష్యాలను ఎంచుకొని లక్ష్య సాధనకు కషిచేసి ఇదే కలహాలకు ముఖ్య అతిథిగా వచ్చి కళాశాల గొప్పతనాన్ని చాటాలన్నారు. అనంతరం విద్యార్థినిలు ప్రదర్శించిన పలుసాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ చీర్ల రమేష్ రెడ్డి, ఎం.గోవర్ధన్, కళాశాల భోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

ఎస్ఎస్‌సీ ఫలితాల్లో శ్రీనివాస్ గురుకుల్ విద్యార్థుల హవా

నవతెలంగాణ-హనుమకొండ



మంగళవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో హనుమకొండ బాలసముద్రంలోని శ్రీనివాస గురుకుల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని పాఠశాల కరెస్పాండెంట్ చిదరాల సోమరత్నం అన్నారు. మొత్తం 27మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అరిగెల లాస్య 9.8, 14మంది విద్యార్థులకు 9 అంతకంటే ఎక్కువ జీపీఏ సాధించారని ఆనందం వ్యక్తం చేశారు. 100 శాతం విద్యార్థులు తెలుగులో 8 మందికి 10/10 జీపీఏ , హిందీలో 6గురికి 10/10 జీపీఏ, గణితంలో 14 మంది కి 10/10 జీపీఏ, సైన్స్ లో 9 మందికి 10/10 జీపీఏ, సాంఘిక శాస్త్రంలో ఆరుగురు 10/10 జీపీఏ సాధించారని 100శాతం ఫలితాలు సాధించినందుగాను ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

మండల్ టాపర్లుగా వేలేరు జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

నవతెలంగాణ-వేలేరు

మంగళవారం వెలువడిన తెలంగాణ రాష్ట్ర పదవతరగతి పరీక్షా ఫలితాలలో జెడ్పిహెచెస్ వేలేరు విద్యార్థులు ఇద్దరు, టిఎస్ఆర్ఈఐఎస్ విద్యార్థులు ముగ్గురు 9 .7 జీపిఏ సాధించి మండల టాపర్లుగా నిలిచారు. జెడ్పిహెచెస్ వేలేరు నుండి పల్లా సాహిత్య, సాహితిలు, టిఎస్ఆర్ఈఐఎస్ వేలేరు నుండి కె వరుణ్ సందేశ్, జి.కృష్ణ, ఎస్.సంజయలు 9.7 జీపీఏ ఐదుగురు సాధించారు. మండలంలో 251 మంది పరీక్షలకు హాజరు కాగా 232 మంది ఉత్తీర్ణత సాధించారు. వేలేరు మండల ఉత్తీర్ణత శాతం 92 .43 ఉంది.



కార్మికులే దేశాభివృద్ధికి పునాదులు

- పాత పెన్షన్ విధానం అమలు చేయాలి
- టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యెనగందుల వజ్రయ్య



నవతెలంగాణ-లింగాలఘనపురం

కార్మికులు దేశ ఆర్థిక, రాజకీయ, సామాజిక మార్పులో క్రియాశీల పాత్ర పోషిస్తారని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు యెనగందుల వజ్రయ్య అన్నారు. మంగళవారం **'నవతెలంగాణ'**తో మాట్లాడుతూ మేడే ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్మికులు సంఘటిత పోరాట స్ఫూర్తిని ప్రదర్శిస్తూ రాజకీయంగా కూడా రాణించవలసిన అవసరం ఉందన్నారు. కార్మికులే దేశాభివృద్ధికి పునాది అని, ఉద్యోగ, కార్మికులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, కార్మికులకు ప్రమాదం బీమా కోటి రూపాయలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి పాలక ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు.

కలెక్టర్‌ను కలిసిన డీఈవో, ఉపాధ్యాయులు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



పదవ తరగతి పరీక్షల్లో జనగామ జిల్లా రాష్ట్ర స్థాయిలో 4వ స్థానం కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రాముతో పాటు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది, పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు కలెక్టర్ రిజ్వాన భాషా షేక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షల్లో సాధించిన ఉత్తీర్ణత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఉత్తమ ఫలితాలు సాధించడంలో కృషి చేసిన జిల్లా విద్యాశాఖ అధికారికి, సిబ్బందికి, ఉపాధ్యాయులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. మంగళవారం విడుదలైన ఎస్ఎస్సి ఫలితాల్లో జిల్లా విద్యార్థులు 98.16 శాతం ఉత్తీర్ణత సాధించారు. 3152 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 3076 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయినట్లు డీఈవో ఒక ప్రకటనలో తెలిపారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-దెస్క్

మండలంలోని కళ్లెం గ్రామంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీసుకురావడానికి, వరంగల్ ఎంపీగా కడియం కావ్యని భారీ మెజారిటీతో గెలుపొందించడానికి మంగళవారం సుమారు 30 మంది బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరారు. చేరిన వారిలో మాజీ సర్పంచ్ జిల్లెల రామ కృష్ణారెడ్డి, బెదబుడగా జంగల కుల పెద్దమనిషి సిరిగిరి జాలయ్య, కొండబోయిన పరుశురాములు, రోశయ్య, మదరబోయిన నాగయ్య, మరపాక మనోహర్, సిరిగిరి కృష్ణ, నక్కర్త శ్రీను, రాజోజు కృపాకర్, ఆలకుంట్ల యాదగిరి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో లింగాలఘనపురం మండలాధ్యక్షులు కొల్లూరి శివకుమార్, కాంగ్రెస్ మండల ఇన్‌చార్జి బూడిద సదానందం, స్టేట్ నాయకులు దిలీప్ రెడ్డి, మాజీ సర్పంచ్ సాధం మనోహర్, కుందారం ఎంపీటీసీ ఉపేందర్, కళ్లెం గ్రామ శాఖ ముమ్మాడి శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు తిప్పారపు ప్రసాద్, జీడికల్ దేవాదాయ శాఖ చైర్మన్ ఏలే మూర్తి, పీఏసీఎస్ డైరెక్టర్ తిప్పారపు గణేష్, మాజీ ఎంపీటీసీ తాటిపాముల రమేష్, కొల్లూరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



జక్కుల అనిత ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు, 17వ వార్డు కౌన్సిలర్ జక్కుల అనిత వేణుమాధవ్ మంగళవారం తన వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. భువనగిరి పార్లమెంట్ స్థానం నుండి పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. సంక్షేమ పథకాలు, 6 గ్యారంటీ పథకాలకు విస్తృత ప్రచారం చేస్తూ రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని కోరారు.



కడియం కావ్య గెలుపే లక్ష్యం

- ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కనకం రమేష్

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

కాంగ్రెస్ పార్టీలో పాత కొత్త అనే బేధం లేకుండా కడియం కావ్య గెలుపే లక్ష్యంగా పని చేస్తామని ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కనకం రమేష్ అన్నారు. మంగళ వారం ఆపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జరగబోయే లోకసభ నియోజకవర్గం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన లకడియం కావ్యకు, మాదిగ సామాజిక వర్గం మద్దతుగా లేరని ఆరోపణలు వాస్తవం కాదని అన్నారు. మాదిగలంతా గతం నుంచి కాంగ్రెస్ లోనే ఉన్నారని, మాదిగల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఎనలేని కృషి చేసిందని వివరించారు. మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య,ఎమ్మెల్యేగా ఉండి తన స్వార్థానికి, కేవలం రాజకీయ లబ్ధి కోసమే మాట్లాడుతున్నారని అన్నారు. మంద క్రిష్ణ మాదిగ కులాల మధ్య చిచ్చు పెట్టి, రాజకీయ పబ్బం గడుపుకోవడం తప్ప మరొకటి లేదన్నారు. ఇటీవల ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ నియమించిన నియోజక వర్గ మండలాల కోఆర్డినేటర్లు దళితులలో ఎవ్వరూ లేరా... కేవలం తన తమ్ముడికి మాత్రమే ఇచ్చారని, ఇది స్వార్థ రాజకీయం కాదా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి నియోజక వర్గ అభివృద్ధి కోసం మాత్రమే పార్టీ మారారే కానీ, అందులో మరొక ఆలోచన లేదని అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కడియం కావ్య గెలుపు తథ్యమని అన్నారు.కడియం కావ్య గెలుపు కోసం అందరం కలసి కట్టుగా పనిచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు కుందూరి వెంకట్ రెడ్డి, సింగాపురం వెంకటయ్య, నీరటి ప్రభాకర్, చింత ఎల్లయ్య, నారగోని పద్మ, కుందూరి జ్యోతి, సున్నం యాదగిరి, గట్టు కోటేశ్వర్, దుబాయ్ ఎల్లయ్య, పాపయ్య, గద్దె అనిల్, భూషణ్, గాండ్ల మల్లిఖార్జున్, చింత భాస్కర్, జాకబ్, పాపయ్య, జోసెఫ్, చేరాలు, చిన్ని పాల్గొన్నారు.



అంగ వైకల్యం, వయోవృద్ధులకు ఓటు హక్కు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

అంగ వైకల్యం, 85ఏండ్ల వయోవృద్ధులకు ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉందని స్టేషన్‌ఘనపూర్ ఆర్డీఓ డీఎస్ వెంకన్న అన్నారు. మంగళవారం నియోజక వర్గ కేంద్రంలో అన్ని మండలాల తహశీల్దార్లు ఎన్నికల సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 3నుంచి 5వరకు హోం ఓటింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈవీఎంలకు బాలెట్ పేపర్ పొందుపరిచి, కంట్రోల్ యూనిట్, వీవీ ప్యాడ్‌లను, బాలట్ యూనిట్‌కు అనుసంధానం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు వెంకటేశ్వర్లు, యుగంధర్, కొమి, సదానందం, ఆంజనేయులు, డీటి విజయ్ కుమార్, రాజేష్, ఆర్ఐలు అర్జున్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి కవిత

నవతెలంగాణ-బయ్యారం

ఇల్లందు నియోజకవర్గం బయ్యారం మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంగళవారం బీఆర్ఎస్ మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి మాలోత్ కవిత పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మే 1న మహబూబాబాద్‌లో జరిగే మాజీ సీఎం కేసీఆర్ రోడ్డు షోలో మండల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తక్కళ్ళపల్లి రవీందర్ రావు, మాజీ ఎమ్మెల్యే హరిప్రియ హరిసింగ్ నాయక్, జడ్పీ చైర్ చైర్మన్ ఆంగోత్ బిందు నాయక్, మండల అధ్యక్షుడు తాత గణేష్, మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

'పది' ఫలితాల్లో జనగామ విద్యార్థుల ప్రతిభ

- రాష్ట్రంలో నాలుగవ స్థానం - 98.16 శాతం ఉత్తీర్ణత
- అభినందించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

నవతెలంగాణ-జనగామ

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జనగామ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. మంగళవారం ప్రకటించిన పదవ తరగతి వార్షిక ఫలితాల్లో జనగామ విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు. 98.16 ఉత్తీర్ణత శాతం సాధించి జనగామ జిల్లా రాష్ట్రంలో నాలుగవ స్థానంలో నిలిచింది. జిల్లాలోని మొత్తం 182 పాఠశాలల నుండి 6692 విద్యార్థులు పరీక్షలు రాయగా 6569 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా 123 మంది ఫెయిలయ్యారు. ఇందులో బాలికలు 3540 మంది పరీక్ష రాయగా వారిలో 3493 మంది పాసయ్యారు.అలాగే 312మంది బాలురు పరీక్షకు హాజరుకాగా 3076 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 182 పాఠశాలల్లో 108 పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణతను సాధించాయి. అలాగే 10/10 జీపీఏ 133 మంది విద్యార్థులు పొందారు. పదవ తరగతి ఉత్తీర్ణతలో జిల్లాను రాష్ట్ర స్థాయిలో నాలుగవ స్థానంలో నిలిపినందుకుగాను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ డీఈఓ రాముతో పాటు జిల్లా విద్యాశాఖను అభినందించారు.



పాలకుర్తి నాలుగవ స్థానం - పాలకుర్తిలో 98.15 శాతం...

విద్యాశాఖ నోడల్ అధికారి నర్సయ్య

డెస్క్ : పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో రాష్ట్రంలో జనగామ జిల్లా నాలుగోవ స్థానం సాధించగా, పాలకుర్తి మండలం జనగామ జిల్లాలో నాలుగవ స్థానాన్ని సాధించి 98.15 శాతం ఉత్తీర్ణతను విద్యార్థిని, విద్యార్థులు సాధించారని విద్యా శాఖ నోడల్ అధికారి పోతుగంటి నర్సయ్య తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పాలకుర్తి మండలంలో 12 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, మూ డు ప్రభుత్వ బాలికల గురుకులాలు, ఐదు ప్రైవేటు ఉన్నత పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. మొత్తం 20 ఉన్నత పాఠశాలల్లో 706 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని 693 మంది ఉత్తీర్ణులు కాగా 13 మంది ఫెయిల్ అయ్యారని తెలిపారు. 20 ఉన్నత పాఠశాలలో 10 పాఠశాలలు మాత్రమే 100 శాతం ఉత్తీర్ణతను సాధించాయని తెలిపారు. పాలకుర్తి, ముత్తారం, బమ్మెర, దర్దేపల్లి, మల్లంపల్లిలతో పాటు గూడూరులో గల గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణతను సాధించారని తెలిపారు. సుధాటెక్నో స్కూల్ పాఠశాలలో ఇద్దరు విద్యార్థులు 10 కి 10 జీపీఏ సాధించడంతో 100 శాతం ఉత్తీర్ణతను సాధించారని, కార్మెల్ కాన్వెంట్ స్కూల్‌లో ఒక విద్యార్థి పదికి పది జీపీఏ సాధించడంతో 100 శాతం ఉత్తీర్ణతను సాధించారని, సిద్ధార్థ విద్యాలయం విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 9.8 జీపీఏతో పాటు 100 శాతం ఉత్తీర్ణతను సాధించారని తెలిపారు. చెన్నూరు మహర్షి విద్యా మందిర్ 100 శాతం ఉత్తీర్ణతను సాధించారని అన్నారు. పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

లింగాలగణపురంలో 98 శాతం ఉత్తీర్ణత

లింగాలగణపురం : పదవ తరగతి ఫలితాల్లో మండల పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో 382 మంది విద్యార్థులకు 370 మంది విద్యార్థులు మంగళవారం విడుదల చేసిన ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి 98 శాతం నిలిచింది. నవాబుపేట పాఠశాలలో ఆర్ సేహ్న 10/10 జిపిఏ సాదించి మండల టాపర్‌గా నిలిచింది. రుషిక, భవ్యశ్రీ 9.7, యం.కావ్య 9.0, బి.స్పందన 8.2, నెల్లుట్ల రాంచరణ్ తేజ 9.2, తేజస్విని, స్రవంతి, సాహిత్య 9.0, తెలంగాణ మాడల్ స్కూల్ పూజిత, యోగిని, కృష్ణ ప్రసాద్, అంజలి 9.7 కళ్లెం, చీటూరు, కుందారం, వనపర్తి, మాడల్ స్కూల్, పివిఆర్, ఎస్‌పిఆర్ పాఠశాలలు వంద శాతం, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, నవాబుపేట, 98 శాతం, లింగాలఘనపురం 97 శాతం, నెల్లుట్ల 93 శాతం, జీడికల్ 85శాతం ఉత్తీర్ణత సాధించారు. నవాబుపేట ప్రభుత్వ పాఠశాలలో 10/10 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచిన వడ్డిచర్ల గ్రామానికి చెందిన రేగు స్నేహను అభినందించి పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు.

కాంగ్రెస్, బీజేపీలకు ప్రజలే బుద్ధి చెప్తారు

- మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య
- బీఆర్ఎస్ పార్లమెంటు అభ్యర్థి సుధీర్ కుమార్

నవతెలంగాణ-జఫర్‌గడ్



ఐదు నెలల్లోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో పూర్తి వ్యతిరేకత, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వంపై వ్యతిరేకత ఏర్పడిందని ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో ఇరు పార్టీలకు తగిన బుద్ధి చెప్తారని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, బీఆర్ఎస్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి సుధీర్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కునూర్‌లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లెపాటి జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కడియం శ్రీహరి ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయల్లో ఒక శకుని అని, రేవంత్ రెడ్డి ముఖ్యనాయకులను పంపించి కాంగ్రెస్‌లో చేరమంటే చేరిన కడియం శ్రీహరి రేపు నరేంద్రమోడీ రమ్మంటే కూడా బీజేపీ పార్టీలోకి వెళ్తావు కదా..? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి సుధీర్ కుమార్ గెలుపుతో గుంటనక్క కడియంకు బుద్ధి చెప్పాలని, మాదిగలంతా ఏకం కావాలి-కడియం కావ్యను ఓడించాలని అన్నారు. రేవంత్ రెడ్డి రెడీగా ఉండు.. నీ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసేందుకు ఇచ్చిన సవాల్‌ను మాజీ మంత్రి హరీష్ రావు స్వీకరించారు. హామీలను ఆగస్టు15లోపు అమలు చేయలనే సవాలుకు సిద్ధంగా ఉండాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతుబంధు కోఆర్డినేటర్ కదారి శంకర్, మాజీ మార్కెట్ డైరెక్టర్ పెంతల రాజ్ కుమార్, జక్కుల సంపత్, మాజీ మండలాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, అశోక్, చందు, ఎల్లమ్మ పాల్గొన్నారు.

వ్యవసాయ భూమిలో షాట్ సర్క్యూట్

- కాలిన రైతు కొబ్బరి చెట్లు, వ్యవసాయ పైపులు, వరి

నవతెలంగాణ-బచన్నపేట



మండలములోని కట్కూరు గ్రామ రైతు శాడగొండ కరుణాకర్ రెడ్డి వ్యవ సాయ భూమిలో మంగళవారం మధ్యాహ్నం విద్యుత్ వైర్ల ఫేస్ టు ఫేస్ వలన కొబ్బరి చెట్లు, వ్యవసాయ వాటర్ పైపులు, వరి కాలిపోయాయి. రైతు పొలంలో గల విద్యుత్ లైన్లు చాలా ప్రమాదకరంగా మారాయి. పాత కాలంలో చుట్టుప్రక్కల రైతులకు విద్యుత్ సరఫరా కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ లైన్లు ఇప్పటి వరకు మరమత్తులు చేయక పోవడంతో వైర్లు చాలా సాగి తరచుగా ఫేస్ టు ఫేస్ అవుతూ ప్రతీ సంవత్సరం ఏదో ఒక నష్టం జరుగుతూనే ఉంది. గతంలో గడ్డివములు, కోతకి వచ్చిన వరి కాలిపోయాయి. అప్పుడప్పుడు విద్యుత్ షాక్ రావడం తరుచుగా జరుగుతున్నవి. కొత్తగా విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసేటప్పుడు నిబంధనలు పాటించకపోవడం, నాణ్యత లేకుండా తాత్కాలిక పనులు చేయడం, కాంట్రాక్టర్ వర్క్ చేసేటప్పుడు అధికారుల ఉదాసీనత వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా పనులు చేయడానికి అధికారులు అనుమతులు ఇవ్వడం వలన రైతులకు శాపంగా మారిందని, ఈ సంఘటనపై అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఏకశీల పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

- 33 మంది విద్యార్థులకు 10/10 జీపీఏ-100 శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-జనగామ

పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఏకశిలా పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మంగళవారం బోర్డ్ ఆఫ్ సెకండరీ హైదరాబాద్ వారు ప్రకటించిన పదవ తరగతి వార్షిక పరీక్షా ఫలితాల్లో జనగామ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డు ఏకశిలా పబ్లిక్ స్కూల్ విద్యా కుసుమాలు 100 శాతం ఉత్తీర్ణతను సాధించారు.పాఠశాలలో 150మంది విద్యార్థులు పదవతరగతి వార్షిక పరీక్షలకు హాజరు కాగా 150 మంది విద్యార్థులు ఉత్తీర్ణతను సాధించారు. వీరిలో 33 మంది విద్యార్థులు 10/10 జీపీఏ సాధించగా 33 మంది విద్యార్థులు 9.8, 19 మంది విద్యార్థులు 9.7, 10 మంది విద్యార్థులు 9.5, 12 మంది విద్యార్థులు 9.3, 10 మంది విద్యార్థులు 9.2, 10 మంది విద్యార్థులు 9.0, జీపీఏ సాధించారు. కాగా 127 మంది విద్యార్థులు 9.0 జీపీఏ పైగా సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ సి ఇందిరా ఈ సందర్భంగా తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా పాఠశాల సెక్రటరీ సి. ఉపేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ సి.ఇందిరా అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా సెక్రెటరీ, ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి విజయకేతనాన్ని ఎగరవేసిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.





పదిలో మైనారిటీ గురుకుల ప్రతిభ

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని నమిలిగొండలో మైనారిటీ గురుకుల ఆశ్రమబాలికల పాఠశాల పదవ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ నల్లంటి మాధవీలత అన్నారు. ప్రథమ స్థానం 9.8 జీపీఏ షిరీన్, హారిక, మీరునిషా, ద్వితీయ స్థానం 9.7జీపీఏ షఫీజాస్మిన్, నవ్య, కళ్యాణి, సాయి పూజ ఉత్తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాధవీలత, అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.



బాలయేసు పదిలో వందశాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-దేవరుప్పుల

మండల కేంద్రంలోని ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్షలో వందశాతం ఉత్తీర్ణత సాధించారని పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు తెలిపారు. ఇందులో కున్సోత్ జాన్సీబాయ్, టి.హేమలత ఇద్దరు పది జీపీఏ సాధించగా ఎస్.సుస్మిత, ఎస్.శ్రావణ్, సిహెచ్.యమిని, టీ.శ్రీ నందిని 9.8 సాధించారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

మండల టాపర్‌గా ఆదర్శ పాఠశాల విద్యార్థులు

నవతెలంగాణ-బచ్చన్నపేట

పదిలో మండల టాపర్‌గా మండలంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థి వి.వరుణ్ నిలిచిందని పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణవేణి తెలిపారు. అలాగే మండల కేంద్రంలో వాణి హై స్కూల్ ఎం.మణిచంద్ మండల సెకండ్‌గా నిలిచిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ సుమలత తెలిపారు. ఈ సందర్భంగా సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని బిషపు తుమ్మ బాల స్కూల్ విద్యార్థులు పరీక్షలు రాసిన వారందరూ ఉత్తీర్ణులయ్యారని పాఠశాల ప్రిన్సిపల్ టి.జోసెఫ్ తెలిపారు.మండల టాపర్‌గా నిలిచినవారికి పలువురుశుభాకాంక్షలు తెలిపారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-లింగాలగణపురం

మండలంలోని కొత్తపెల్లి గ్రామనికి చెందిన మాజీ సర్పంచ్ తుంగ స్రవంతి భర్త తుంగ నాగరాజు మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. వారి మృత దేహానికి పూలమాలవేసి జనగమ జిల్లా కాంగ్రెస్ నాయకులు పొరెడ్డి మల్లారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు బస్వాగని శ్రీనివాస్ నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జనగామ ఉపేందర్, మండల నాయకులు, గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

10 ఫలితాల్లో పై చేయి సాధించిన కార్మెల్ కాన్వెంట్ హై స్కూల్

- 10/10 జీపీఏ సాధించిన శివగాయత్రి



నవతెలంగాణ-దెస్క్

10 పరీక్ష ఫలితాల్లో కార్మెల్ కాన్వెంట్ హై స్కూల్ పై చేయి సాధించింది. మంగళవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో చెన్న శివగాయత్రి పదికి పది జీపీఏ సాధించగా, ముస్కు శ్రీకర్ 9.8, కుదురుపాక ప్రదీప 9.8, గిరుక స్రవంతి 9.8, మిట్టపల్లి రచన 9.7, గొల్లపల్లి అభిజ్ఞ శ్రీ 9.7 జీపీఏ సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ లిజ్ బెత్ తెలిపారు. పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. పదవ తరగతి ఫలితాల్లో పదికి పది జీపీఏ సాధించిన విద్యార్థితో పాటు ప్రతిభను కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

పదవ తరగతి ఫలితాలలో 'ఓయాసిస్' విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



మండల కేంద్రంలోని ఓయాసిస్ ప్రయివేట్ పాఠశాలలో పదవ తరగతి అభ్యసిస్తున్న విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ సతీష్ రెడ్డి తెలిపారు. కె అంజలి 10జీపీఏ, ఎం.ఇంద్రజ 9.8జీపీఏ, ఏ. నవ్య 9.8 జీపీఏ సాధించినట్లు పేర్కొన్నారు. గత పన్నెండ్లుగా పదవ తరగతి ఫలితాల్లో గాకుండా, గణిత, సైన్స్, సోషల్, టాలెంట్ టెస్టుల్లో ప్రతీ ఏటా తమ విద్యార్థులు రాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంకులు సాధిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సతీష్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం కమలాకర్, భాను ప్రకాష్, రవీందర్, ప్రసాద్, స్రవంతి, శ్రీలత కలిసి ఉత్తమ ప్రతిభను చాటుకున్న విద్యార్థులను అభినందించారు. వారి తల్లితండ్రులను కృతజ్ఞతలు తెలిపారు.



పది ఫలితాల్లో ప్రతిభ కనబరచిన సుధా టెక్నో స్కూల్ విద్యార్థులు

నవతెలంగాణ-పాలకుర్తి

మండల కేంద్రంలోని సుధా టెక్నో స్కూల్ పదవ తరగతి విద్యార్థులు మంగళవారం వెలువడిన ఫలితాల్లో 10/10 జీపీఏ సాధించారు. పాఠశాలలో పదవ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. పదవ తరగతి ఫలితాల్లో సుధా టెక్నో స్కూల్లో చదివిన విద్యార్థులు ముస్కు చిస్మంత్, దొంగరి అశ్వితలు పదికి పది జీపీఏ సాధించి పాఠశాలకు ప్రత్యేక గుర్తింపును సాధించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో అనుభవం గల ఉపాధ్యాయులచే విద్య బోధన అందిస్తూ 2014లో స్థాపించబడిన సుధా స్కూల్ పాఠశాల అత్యుత్తమ ఫలితాలు సాధించడంలో ఆదర్శంగా నిలిచింది. 2014 నుండి 2023-24 వరకు మూడు పర్యాయాలు పదికి పది జీపీఏ సాధించి విద్యార్థిని, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుంది. పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులను తీర్చి దిద్దడంతో పాటు ఉన్నత శిఖరాలకు ఎదగాలని లక్ష్యంతో విద్యార్థిని, విద్యార్థులకు నవోదయ, సైనిక్ పాఠశాలలకు ఎంపిక కోసం పాఠశాలలోనే కోచింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడంలో సుధా టెక్నో స్కూల్ పై చేయి సాధించింది. నవోదయ, సైనిక్ పాఠశాలల ఎంట్రెన్స్ పరీక్షల్లో నవోదయకు ఆరుగురు విద్యార్థులు సైనిక్ పాఠశాలకు ఇద్దరు విద్యార్థులు ఎంపిక అయ్యారు. ఉత్తమ ఫలితాలు సాధించడంపై సుధా టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ రాపాక విజయ్ హర్షం వ్యక్తం చేశారు. పదికి పది జీపీఏ సాధించిన విద్యార్థులను అభినందించారు. పదవ తరగతి విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.



సెయింట్ పాల్స్ విద్యార్థుల విజయకేతనం

- 13 మంది విద్యార్థులకు 10/10 జీపీఏ 100% ఉత్తీర్ణత

నవతెలంగాణ-జనగామ

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో సెయింట్ పాల్స్ పాఠశాల విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు. జనగామ పట్టణంలోని నెహ్రూ పార్క్‌లో గల వరంగల్ దయాసిస్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సెయింట్ పాల్స్ పాఠశాల విద్యార్థులు మంగళవారం బోర్డ్ ఆఫ్ సెకండరీ హైదరాబాద్ వారు ప్రకటించిన పదవ తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలలోని పదవ తరగతి చదువుతున్న 1508 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా వారిలో అందరూ ఉత్తీర్ణతను సాధించారు. వీరిలో 13 మంది విద్యార్థులు 10/10 జీపీఏ సాధించగా, 20 మంది 9.8, 17 మంది విద్యార్థులు 9.7, 15 మంది 9.5, 22 మంది 9.3,9 మంది 9.2, ఏడుగురు విద్యార్థులు 9.0 జీపీఏ లను సాధించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ ఫాదర్ మరియ జోసెఫ్ అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఫాదర్ మరియ మాట్లాడుతూ పాఠశాలఉపాధ్యాయులు,విద్యార్థుల, తల్లిదండ్రుల కృషి ఫలితంగానే అత్యుత్తమ ఫలితాలు సాధించగలిగామన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

నవతెలంగాణ-బయ్యారం



మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యులుగా కలిగి ఉండి 59 సంవత్సరాలలోపు చనిపోయిన వారికి గ్రూప్ ఇన్సూరెన్స్ క్రింద 50,000 రూపాయల చెక్కును సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి చేతుల మీదుగా మంగళవారం బాధితులకు అందజేశారు. మండలంలోని ఇర్సులపురం గ్రామపంచాయతీ సంకపల్లి యాకుబ్ రెడ్డి భార్య సంకపల్లి విజయలక్ష్మికి సొసైటీ ఆవరణలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టలు వేల్పుల శ్రీనివాస్, తిరుమల ప్రభాకర్ రెడ్డి,వేముల కళింగ రెడ్డి, రైతులు చేరుకుపల్లి నర్సయ్య, తమ్మిశెట్టి వెంకటపతి, సంఘం సీఈఓ, సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ సిబ్బందికి వాటర్ కూలర్ ఏర్పాటు



నవతెలంగాణ-మహబూబాబాద్

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి సౌజన్యంతో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వాటర్ కూలర్‌ను మంగళవారం జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ప్రారంభించి మాట్లాడారు. ఎండాకాలం పోలీస్ సిబ్బంది చల్లని నీరు అందించాలనే ఉద్దేశ్యంతో ఆర్ఐ (వెల్ఫేర్)సాంబాశివరావు చొరవతో తాగు నీటి వాటర్ కూలర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ బి.నెహ్రూ నాయక్, డాక్టర్ ఎస్. సురేష్ సెక్రటరీ, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ రూప్ లాల్, డాక్టర్ ప్రమోద్ రెడ్డి, డాక్టర్ వైదేహి (ట్రెజరర్), ఏఆర్ డిఎస్పీ విజయ ప్రతాప్, ఆర్ఐలు సాంబ శివరావు, సోమల్లు, అనిల్, భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

కుమారస్వామి సేవలు మరువలేనివి



నవతెలంగాణ-గార్ల

పంచాయతీ కార్యదర్శిగా కె.కుమారస్వామి సేవలు మరువలేని వని ఎంపిడివో మంగమ్మ అన్నారు. గార్ల గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి కె.కుమారస్వామి పదవి విరమణ కార్యక్రమాన్ని ఎంపిడివో కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ పంచాయతీలో ఉన్న పలు సమస్యలపై సమాచారం ఇవ్వగానే స్పందించి అభివృద్ధి పనులు చేశారని, కార్యదర్శిగా అంకితభావం కలిగిన కుమారస్వామి సేవలు మరువలేని వని అన్నారు. అనంతరం కుమారస్వామి దంపతులను శాలువలు, పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు సుధాకర్, పంచాయతీ కార్యదర్శులు, మాజీ సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, ఉప సర్పంచ్ మహేశ్వరావు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.

విధులపట్ల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు : ఎస్ఈ

నవతెలంగాణ-మరిపెడ

ఎలక్ట్రిసిటీ బోర్డు 24 గంటల సర్వీస్ అని విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి కేటాయించిన పనిలో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యం చేయకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ సిబ్బందికి ఎస్ఈ నరేష్ సూచించారు. మంగళవారం మరిపెడ పట్టణ శివార్ స్థానిక ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల ఆవరణంలో జిల్లాలో ఉన్న విద్యుత్ ఉద్యోగులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన నరేష్ మాట్లాడుతూ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమల్లోకి వచ్చిన తరువాత జీరో బిల్లులు ఇవ్వడంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కొంత మంది ఉద్యోగులు పనిలో ఉంటూనే సమస్య వచ్చినప్పుడు స్పందించడం లేదని పలు గ్రామాల రైతుల నుండి ఫిర్యాదులు వస్తున్నాయని, ఇప్పటికే సిబ్బంది కొరత కారణంతో వారిపై ఏలాంటి చర్యలు తీసుకోవడం లేదని, నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని ఆయనహెచ్చరించారు. ఈ సమావేశంలో డిటి టెక్నికల్ డిఈ సునీత,తొర్రూరు మధుసూదన్, ఏడిఈ లోకనాథ్ రెడ్డి, సబ్ డివిజన్ ఏఈలు పావని అజయ్, పాండు నాయక్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సుస్థిర పాలన సాధ్యం

- ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్

నవతెలంగాణ-దంతాలపల్లి

కాంగ్రెస్‌తోనే సుస్థిరపాలన సాధ్యమని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ అన్నారు. మంగళవారం మండలంలో 15 గ్రామాల్లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి బలరాంనాయక్‌ను గెలిపించాలని కోరారు. బిజెపి,బిఆర్ఎస్ అసత్య ప్రచారాలుచేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇలాంటి వారి మాటలు నమ్మొద్దన్నారు. రైతులని ఆదుకొని కడుపులో పెట్టుకోని చూసుకుంటామన్నారు. కాంగ్రెస్ రైతు పక్షపాతి ప్రభుత్వం మని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాము, కాంగ్రెస్ మండలాధ్యక్షులు బట్టు నాయక్, జిల్లా నాయకులు కుమ్మినేని రవీందర్, ఎం పీటీసీ కొమ్మినేని సతీష్, తండా చిన్న రాములు, చిల్ల సహదేవ్, కుమ్మరికుంట్ల గ్రామ శాఖ అధ్యక్షులు ఏర్కొండ యాకన్న, కారుపోతుల అనిల్, కోట నరేష్, చిల్ల వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

మల్లయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

నవతెలంగాణ-తొర్రూరు

పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు,మాజీ వార్డు సభ్యులు జంజీరాల మనోహర్ తండ్రి మల్లయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని టీపీసీసీ మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు హనుమాండ్ల తిరుపతి రెడ్డిలు అన్నారు. కాంగ్రెస్ నాయకులు మంగళవారం మనోహర్ కుటుంబాన్ని పరామర్శించి మల్లయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లయ్య మొదటి నుండి కాంగ్రెస్‌లో పని చేశాడని, ఆయన సేవలను పార్టీ ఎప్పటికీ మరువదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు సోమ రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, పెదగాని సోమయ్య, చాపల బాపురెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, కందాడి అచ్చిరెడ్డి, నడిగడ్డ శ్రీనివాస్, నల్లపు రాజు, ముద్దసాని సురేష్ పాల్గొన్నారు.

వేసవి తరగతులు నిర్వహిస్తున్న పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

వేసవి కాలంలో తరగతులు నిర్వహించి, విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడితే సహించేది లేదని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లకు వత్తాసు పలుకుతున్న జిల్లా విద్యాశాఖాధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమ్మర్ క్యాంప్ పేరుతో విచ్చలవిడిగా ఫీజుల వసూలు చేస్తు, మానసికంగా విద్యార్థులను వేధిస్తున్నారని మండిపడ్డారు. విద్యార్థులకు వేసవి తరగతులు నిర్వహించడం పై విద్యార్థి శాఖ అధికారులు ఏం చేస్తున్నట్లు..? అని ప్రశ్నించారు. విద్యరంగాన్ని గాలికి వదిలేసిన విద్యాశాఖ అధికారులు తక్షణమే జిల్లాలో వేసవి తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. లేనియెడల పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.



అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసిన ఆర్జెడి

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని భూపతి పేట, కొత్తపల్లి, తేరియా నాయక్ తండ, గూడూరు-2, పాల్త్యతండా, శివ నాయక్ తండ అంగన్వాడి సెంటర్లను ఐసిడిఎస్ ఆర్జెడి ఝాన్సీ, రాష్ట్ర బృందం పరిశీలకులు ప్రదీప్, శివలు వేరువేరుగా తనిఖీ చేపట్టారు. అంగన్వాడి కేంద్రాల నిర్వహణ ఎన్‌హెచ్ టీఎస్, పోషన్ ట్రాకర్ సర్వే, అంగన్వాడీ టీచర్ల విధి నిర్వహణ తీరుపై పిల్లల పెరుగుదలపై క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. వారి వెంట ఐసిడిఎస్ సూపర్వైజర్లు రాజేశ్వరి, జ్యోతి, అంగన్వాడీ టీచర్లు ఆయాలు ఉన్నారు.

నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ నగర్‌లో అంగన్వాడి ఆయాగా పని చేస్తున్న నిరు పేద కుటుంబానికి చెందిన తుడుం సరిత (సైదమ్మ) గత నెల రోజుల క్రితం ప్రమాదవశాత్తు లారీ ఢీకొని వరంగల్ ఎంజీఎం హాస్పటల్లో చికిత్స పొందుతూ ఏప్రిల్ 20న మృతి చెందారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మంగళవారం బయ్యారం మిత్ర బృందం ఆధ్వర్యంలో మణి జనరల్ హాస్పిటల్ యజమాని బచ్చలకూరి కర్నాకర్ ఇల్లందు సహకారంతో 50కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మణి జనరల్ హాస్పిటల్ యజమాని బచ్చలకూరి కర్నాకర్, ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు సోమవరపు రవి, మిత్ర బృందం వ్యవస్థాపకులు తుడుం రాజేష్, తుడుం రవి, పోతురాజు బ్రహ్మం పాల్గొన్నారు.

ఒకే చోట 18 సంవత్సరాలు సర్వీస్ అందించడం అదృష్టం : అంబరీష

నవతెలంగాణ-గూడూరు

ఒకే ప్రాంతంలో 18 సంవత్సరాలు సర్వీస్ అందించడం అదృష్టమని మహబూబాబాద్ డిప్యూటీ డిఎంహెచ్ఓ ఏ.అంబరీష అన్నారు మంగళవారం మండలంలోని అయోధ్యపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆప్తాలమిక్ ఆఫీసర్ ఆర్.ప్రకాశం పదవీవిరమణ అయోధ్యపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి యమునా అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ డిఎంహెచ్వో అంబరీశ్ మాట్లాడుతూ 38 సంవత్సరాలు వైద్య శాఖలో సేవలందించి పదవి విరమణ పొందుతున్న ప్రకాశం సేవలు వైద్య ఆరోగ్య శాఖకు మరువలేని అన్నారు. 38 సంవత్సరాల సర్వీసులో 18 సంవత్సరాలు అయోధ్యపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సేవలందించడం గుర్తింపును తెచ్చాయన్నారు.హైదెపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ప్రకాశంను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళీధర్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ విజయ్ కుమార్, చంద్రశేఖర్, టీఎన్జీవో అధ్యక్షులు శ్రీనివాస్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల ఖర్చును తప్పక నమోదు చేయాలి

- ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



నవతెలంగాణ-మహబూబాబాద్

పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చును తప్పని సరిగా నమోదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రచిత్ రాజ్, వ్యయ పరిశీలకులు ఉమాకాంత త్రిపాఠీ, రాం కుమార్ గోపాల్, పోలీస్ అబ్జర్వర్ చరణ్ జిత్ సింగ్ సమక్షంలో ఎన్నికల బరిలో నిలిచిన అభ్యరులు, వారి ప్రతినిధులకు ఎన్నికల వ్యయంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అబ్జర్వర్లు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాలను ఖచ్చితంగా పాటించాలని, ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి, కేంద్ర బలగాలతో చెక్ పోస్టుల వద్ద నిరంతరం 24/7 పటిష్ట బందోబస్తు నిర్వహిస్తుంటారని, సర్టిఫికేషన్ అనుమతులను నిర్ధారిత సమయంలో పొందాలని, తప్పకుండా ఎన్నికలకు సంబంధించిన ప్రతీ ఖర్చును రిజిస్టర్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు సహాయ రిటర్నింగ్ అధికారులు లెనిన్ వత్సల్ టొప్పో, ఎం.డేవిడ్, మహబూబాబాద్ ఆర్డీఓ ఎల్.అలివేలు, తహసీల్దార్ భగవాన్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో పాలకుర్తి సత్తా చాటాలి

- కడియం కావ్యను లక్ష మెజారిటీతో గెలిపించాలి
- నాయకులకు దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



నవతెలంగాణ-తొర్రూరు

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో ఉన్న కడియం కావ్యకు పాలకుర్తి నియోజకవర్గం నుండి లక్ష మెజారిటీ ఇవ్వాలని, పాలకుర్తి నియోజకవర్గం సత్తా చాటాలని, ఆ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని మండల, పట్టణ, వివిధ గ్రామ, యూత్ అధ్యక్షులతో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సమీక్ష సమావేశం నిర్వహించి యూత్ నాయకులకు దిశనిర్దేశం చేశారు. ఎంపీ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గ సత్తా చాటాలి లక్ష మెజారిటీ దిశగా మీరంతా పని చేయాలని, కడియం కావ్యను అఖండ మెజారిటీ అందించి సీఎం రేవంత్ రెడ్డికి బహుమతిగా అందిద్దాం అని ఆమె తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్‌లను బొంద పెట్టాలని, రాష్ట్ర అభివృద్ధి మన కాంగ్రెస్ కే సాధ్యం, బీజేపీ, బీఆర్ఎస్ రహిత నియోజకవర్గంగా పాలకుర్తి నియోజకవర్గన్ని తీర్చిదిద్దడమే మా ప్రధాన లక్ష్యం అని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షులు రాజేష్ నాయక్, వివిధ మండలాధ్యక్షులు హరీష్, యకేశ్, ప్రవీణ్, మహేష్, హరికిష్ట, రాజేష్ యాదవ్, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-మరిపెడ

మండలంలో ఉన్న ఏడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుంచి 319మంది విద్యార్థులు పది పరీక్షలు రాయగా 278మంది ఉత్తీర్ణత పొందినట్లు మరిపెడ ఎంఈవో పూల్‌చంద్ తెలిపారు. ప్రథమంగా మరిపెడ మోడల్ స్కూల్ 100శాతం ఉత్తీర్ణత సాధించగా, చివరగా తానంచర్ల జడ్పీఎస్ఎస్ పాఠశాల 55 శాతం ఉత్తీర్ణత సాధింంచింది. మొత్తంగా మండలం నుంచి 87 శాతం ఉత్తీర్ణత పొందినట్లు ఎంఈవో తెలిపారు. మోడల్ స్కూల్‌కు చెందిన భూక్య అఖిల్, జాటోత్ రాజశేఖర్ 9.8 మార్కులతో ప్రభుత్వ పాఠశాలల తరఫున టాపర్లుగా నిలిచారు. జడ్పీఎస్ఎస్ మరిపెడ నుంచి బీ.నవ్య 8.7, అభిలాష పాల్ 8.5, బి.లోకేష్ 8.3, జడ్పీఎస్ఎస్ యల్లంపేట నుంచి 9.5 ఏ.సింధూజ, ఈ వీరేష్, ఎస్.శిరీష, బి.దీపికా, బీ.సారవ్య, పీ.మేఘనా 9.2, పి.వివేక్ 9.0, జడ్పీఎస్ఎస్ రాంపురం నుంచి బోర గణిత 7.5, ఏ.మణిదీపిక 7.2, వై.మణి దీపిక7.0, జడ్పీఎస్ఎస్ గుండెపుడి నుంచి ఎం.లావణ్య 9.5, పి.ప్రవళిక 9.5, జడ్పీఎస్ఎస్ చిల్లంచర్ల బి.గణేష్, పి.నాగరాజు 8.0, డి.అరవింద్, సీహెచ్.దీక్షిత 7.8, షేక్ రిజ్వాన 7.3, జడ్పీ ఎస్ఎస్ వీరారం కే.సౌమ్య 8.2, ఏ. సింధూ, సీహెచ్.భవిక 8.0, అఖిల్ 7.5, జడ్పీ ఎస్ఎస్ సీతారంపురం జి.సిరివెన్నెల 9.3, బి.సందీప్ 9.2, బి.దివ్య 9.0, జడ్పీఎస్ఎస్ తానంచర్ల నుంచి టి.స్ఫూర్తి 8.0, కేజీబీవీ మరిపెడ నుంచి జి. అంకిత 8.8, బి.రాజేశ్వరి 8.5, బి.భావన 8.3, టీఎస్ఎంఎస్ మరిపెడ నుంచి భూక్య అఖిల్,జాటోత్ రాజశేఖర్ 9.8, బానోత్ వాలి 9.7 గ్రేడింగ్ సాధించి ఆయా పాఠశాలల్లో టాపర్లుగా నిలిచారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎంఈవో, ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్లు అభినందనలు తెలిపారు.

మండల టాపర్‌గా గులోతు చందు

మండల కేంద్రంలోని సెయింట్ ఆగస్టీన్ విద్యార్థులు గుగులోతు చందు పదికి జీపీఏ సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానం పొందినట్లు దీన తెలిపారు. 13 మంది 9 గ్రేడ్ పాయింట్లకు అధికంగా మార్కులు సాధించి ప్రతిభ చూపారని తెలిపారు.

గార్ల : మండలంలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలకు చెందిన 304 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరు కాగా 292 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇవో బి.పూల్ చందు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక నిర్మల హైస్కూల్‌కు చెందిన కె.తమన్నా జైన్ అనే విద్యార్థి 9.8 జిపిఏ సాధించి మండల ప్రథమ స్థానంలో సాధించగా, నిర్మలా స్కూల్‌కు చెందిన బి.విన్నిలా, విశ్వశాంతి స్కూల్‌కు చెందిన ఉయ్యాల హర్షిత 9.7 జిపిఏతో సమానంగా ద్వితీయ, విశ్వశాంతి పాఠశాలకు చెందిన పి.శివ మహర్షి తృతీయ స్థానంలో నిలిచారు. నిర్మలా స్కూల్‌లో 51 మంది విద్యార్థులు, విశ్వశాంతి స్కూల్‌కు చెందిన 24 మందికి 24 మంది, బిఎస్ఎస్ స్కూల్‌కు 6 మందికి గాను 5 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

ప్రభుత్వ పాఠశాలల ప్రభంజనం

పెద్ద కిష్టాపురం పాఠశాలలో 16 మందికి 16 మంది, 17 మందికి 16 మంది, సీతంపేట స్కూల్‌లో 20 మందికి 18 మంది, మద్దివంచలో 5 మందికి 5గురు, కొత్తపోచారంలో 12 మందికి 12 మంది, పుల్లూరులో 5 మందికి 5 గురు, బాలికల పాఠశాలలో 18 మందికి 17 మంది, ముల్కనూరులో 22 మందికి 21 మంది, బాలుర పాఠశాలలో 12 మం దికి 9 మంది, ఆశ్రమ పాఠశాలలో 56కు 55 మంది, కెజిబివిలో 27కు 22 మంది ఉత్తీర్ణత సాధించారు. ఆశ్రమ పాఠశాలలో పూనెం పూజిత 8.8 జిపిఎ, యం.స్వాతి 8.5జిపిఎ సాధించారు.

గూడూరు మండలంలో 98 శాతం ఉత్తీర్ణత...

గూడూరు : మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో మొత్తం 485 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 479 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 98 శాతం ఉత్తీర్ణత సాధించారు. జడ్పిపిఎస్ బాలుర గూడూరు పాఠశాలలో 38 మంది విద్యార్థులు, జెడ్పిపిఎస్ అయోధ్యపురం పాఠశాలలో19, జెడ్పిపిఎస్ బాలికల గూడూరులో 30, జెడ్పిపిఎస్ మచ్చర్ల పాఠశాలలో 13, గూడూర్ ఆశ్రమ పాఠశాలలో 8, ఉట్ల మట్టెవాడలో 11, టీటీడబ్ల్యూఆర్జెసి దామరవంచ పాఠశాలలో 74, మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలలో 73 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఏజెన్సీ సీతానగరం ఆశ్రమ పాఠశాలలో 51కి 50 మంది ఉత్తీర్ణులయ్యారు. గూడూరు బాలికల ఆశ్రమ పాఠశాలలో 50 పరీక్షలకు హాజరు కాగా 48 మంది తీర్ణత సాధించారు. జెడ్పిపిఎస్ పోనుగోడు పాఠశాలలో 46 మంది 1 ఫేలయ్యారు, జెడ్పిపిఎస్ తీగల వేణి పాఠశాలలో 28 పరీక్షలకు హాజరు కాగా 1 ఫేయిలయ్యారు. కేజీబీవీలో 23 మందికి రాను 22 మంది ఉత్తీర్ణులు కాగా 1 పేలయ్యారు. మండల కేంద్రంలోని ప్రైవేట్ అరబిందో పాఠశాలలో 25 మంది హాజరు కాగా అందరూ ఉత్తీర్ణులయ్యారు.

మండల టాపర్‌గా జ్యోతిరావు పూలే విద్యార్థులు..

మండలంలోని మహాత్మా జ్యోతిరావు పూలే విద్యార్థులు ఏ.శృతి, ఏ.సుప్రియలు 10/10 జిపిఎ సాధించి మండల టాపర్లుగా నిలిచారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేత టాపర్లుకు శుభాకాంక్షలు తెలిపారు. జెడ్పిపిఎస్ బాలుర పాఠశాల పూణెం వరుణ్ తేజ్, జెడ్పిపిఎస్ అయోధ్యపురం పాఠశాలఈ.జ్యోతి, జడ్పిపిఎస్ తీగలవేణి పాఠశాలలో బి.మహేష్, జెడ్పిపిఎస్ బాలికల గూడూరు పాఠశాలలో కుంచపు షర్మిల, జెడ్పిపిఎస్ మచ్చర్ల పాఠశాల సిహెచ్ ప్రణదీప్, ఏ.అర్జున్ తేజ, కేజీబీవీ బాలికల పాఠశాలలో మాలోత్ పూజా భారతి, జడ్పీపీఎస్ పోనుగోడులో బానోత్ జస్వంత్, టి.జస్వంత్, ఏ.కళ్యాణ్, ఆశ్రమ పాఠశాల బాలుర గూడూరులో కే.సతీష్, ఉట్ల మట్టేవాడ పాఠశాల అశోక్, దేవేందర్, టిటిడబ్ల్యూఆర్జెసి దామరవంచ పాఠశాల ధరావత్ గుణశేఖర్, గూడూరు ఆశ్రమ బాలికల పాఠశాల బాదావత్ పూజ, దామరవంచ ఆశ్రమ పాఠశాలలో బి.పూర్ణ అరవింద ప్రైవేట్ పాఠశాల నుండి అక్కనపల్లి కార్తీక్, కొమురవెల్లి రితిక్‌లు పాఠశాల టాపర్లుగా నిలిచారు.

కొత్తగూడ మండలంలో 85శాతం ఉత్తీర్ణత

మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో 85 శాతం ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 253 మంది విద్యార్థులు హాజరు కాగా 241 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా 12 మంది విద్యార్థులు ఫెయిలయ్యారు. జడ్పిటిఎస్ పోగులపల్లి పాఠశాలలో 42 విద్యార్థులకు 2 ఫెయిల్, జెడ్పిటిఎస్ ఓటాయి పాఠశాలలో 8 మందికి 6 ఉత్తీర్ణులు 2ఫెలయ్యారు.జడ్పీపిఎస్ ఈదులపల్లి పాఠశాలలో 6 ఆరుగురు హాజరు కాగా 1 ఫెయిల్, జెడ్పిఎస్ బత్తులపల్లి పాఠశాలలో 4 పరీక్షకు హాజరు హాజరు కాగా 2 ఉత్తీర్ణులు 2 ఫెయిల్, ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల బాలుర పాఠశాలలో 20 మంది పరీక్షకు హాజరుకాగా 17 మంది ఉత్తీర్ణులు 3 ఫెయిల్, ట్రైబల్ వెల్ఫేర్ రాష్ట్ర పాఠశాల కొత్తగూడ 22 మంది విద్యార్థులకు 20 ఉత్తీర్ణత సాధించగా ఇద్దరు ఫెయిల్ అయ్యారు. ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల బాలికల కొత్తగూడలో 22 మందికి 20 మంది ఉత్తీర్ణత సాధించగా 2 ఫెయిల్ అయ్యారు. కేజీబీవీ కొత్తగూడ పాఠశాలలో 31, టిఎస్ఆర్ఎస్ ఎస్టి బాలికల కొత్తగూడ పాఠశాలలో 107, ఆశ్రమ పాఠశాల సాదిరెడ్డిపల్లిలో 13 మంది పరీక్షలకు హాజరై 100 శాతం ఉత్తీర్ణత సాధించారు.


గంగారం మండలంలో 93 శాతం ఉత్తీర్ణత

ఏజెన్సీ మండలంలోని విద్యార్థులు 93 శాతం ఉత్తీర్ణత సాధించి ప్రతిభను కనబరిచారు. కేజీబీవీ గంగారం పాఠశాలలో 37 మందికి 37 మంది ఉత్తీర్ణులయ్యారు. ఆశ్రమ పాఠశాల బాలికల పాఠశాలలో 39కు 38 మంది ఉత్తీర్ణత సాధించారు. ఆశ్రమ పాఠశాల మడేగూడెం పాఠశాలలో 23 విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 18 మంది ఉత్తీర్ణత సాధించారు. మండల టాపర్లుగా కేజీబీవీ పాఠశాల నుండి ఎం.చరణ్య, హెచ్ఎస్ బాలికల గంగారం పాఠశాల నుండి జై.అంజలీలు మండల టాపర్లుగా నిలిచారు.

శ్రీ వివేకావర్ధిని విజయ దుందుభి...



కేసముద్రం రూరల్ : మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ విద్యార్థులు మహబూబాబాద్ జిల్లాలోనే ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల కరస్పాండెంట్ శ్రీ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు. పాఠశాలకు చెందిన శ్రీ వేదవ్యాస శ్రీకర్, కంది శివకుమార్, కాసు యామినిలు 10 జీపీఏ సాధించినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా 9.8 5గురు, 8 మంది9.7, 6 గురు విద్యార్థులు 9.5 సాధించగా 9 పైగా 33 మంది విద్యార్థులు జీపిఏ పొందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపల్ చిర్ర నరేష్, ఉపాధ్యాయులు అభినందించారు.




ఇనుగుర్తి : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో అత్యున్నత ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ బి.భాగ్యం ఆనందం వ్యక్తం చేశారు. పాఠశాలలో చదువుతున్న కొనుకటి మేఘన తండ్రి మహేందర్ విద్యార్థిని 10/10 సాధించి తల్లిదండ్రులకు, గురువులకు ఘన కీర్తిని తెచ్చారని భాగ్యం తెలిపారు. మధు శ్రీ 9.7, అమూల్య 9.7, శృతి 9.7, నందిని 9.5 ,సింధు ప్రియా 9.5, అక్షయ 9.2, వైష్ణవి 9.2 ,సోనీ 9.0 ,లహరి 9.0, జస్మిక 9.0, శ్రీదేవి 9.0 ,అక్షయ 9.0 ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ భాగ్యం ఉపాధ్యాయులు టి.మాధవి, ఎస్. స్వప్న పుష్పగుచ్చంతో అభినందించారు.

నెల్లికుదురు : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సత్కరించినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం తెలిపారు. ఆదర్శ పాఠశాలలో బల్లం సౌమ్య, ఎండి సమీనాలు 9.5 జీపిఏ సాధించారు. ఈ పాఠశాలలో మొత్తం 101 మందికి 100 మంది పాసయ్యారు.

ఉన్నత స్థాయికి ఎదగాలి : ఎంఈఓ రాము

ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంఈఓ గుగులోతు రాము అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్లో మొత్తం 55 మంది విద్యార్థులకు 55 మంది పాసయ్యారు. జడ్పీఎస్ఎస్ మునగలవీడు గ్రామ పాఠశాలలో 26 మంది విద్యార్థులకు 22 మంది పాసయ్యారు. జడ్పీఎస్ఎస్ మేచరాజుపల్లిలో 31 మందికి 29 మంది ఉత్తీర్ణులయ్యారు. జడ్పిఎస్ఎస్ ఆలేరు పాఠశాలలో మొత్తం విద్యార్థులు 40 మంది 38 మంది పాసయ్యారు. జడ్పీఎస్ఎస్ చిన్న ముప్పారం పాఠశాలలో మొత్తం విద్యార్థులు 34 మందికి 34 మంది పాసయ్యారని, జడ్పీఎస్ఎస్ రాజుల కొత్తపల్లి పాఠశాలలో మొత్తం విద్యార్థులు ఏడుగురికి ఏడుగురు పాసయ్యారు. జడ్పీఎస్ఎస్ నెల్లికుదురు పాఠశాలలో 65 మందికి 59 మంది పాసయ్యారు. మండల కేంద్రానికి చెందిన కేజీబీవీ పాఠశాలలో 39 మందికి 39 మంది పాసయ్యారు.

అమ్మ కష్టం ఫలించింది...



కేసముద్రం రూరల్ : ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న తండ్రి దిక్కులేని స్థితిలో కూలీగా మారిన తల్లి కంది నిర్మల,తండ్రి వెంకటేశ్వర్లు దంపతుల కొడుకు కంది శివకుమార్ పదవ తరగతి ఫలితాలలో 10కి10 పాయింట్లు సాధించారు. మండలంలోని ఉప్పరపల్లిలో వ్యవసాయ కూలీగా మారి తన ఇద్దరు కుమారులను విద్యావంతులు చేయాలని లక్ష్యంతో రాజ్ కుమార్, పిజి చదువుతున్నాడు.

పది ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్‌లోని శ్రీ చైతన్య విద్యార్థులు 2024 పదవ తరగతి ఫలితాల్లో ముగ్గురు విద్యార్థులు 10 జీపీఏ సాధించి మహబూబాబాద్‌లోనే అత్యంత ఉత్తీర్ణత శాతం సాధించి అసాధారణ ప్రతిభ చూపారని ప్రిన్సిపాల్ దాసరి మరియు తెలిపారు. శ్రీ చైతన్య స్కూల్ నుండి 78 మంది హాజరుకాగా అందులో చాగంటి ప్రణత్ వంశీ, డి.సరయువర్మ కొప్పుల రాం దీక్షిత్ రెడ్డి ముగ్గురికి 10 జిపిఏ, 9.8 ముగ్గురికి, 9.7 పది మందికి, 9.5 ఎనిమిది మందికి, 9 ఆపైన జీపీఏ మొత్తం 47 మంది అత్యంత ప్రతిభ కనబరిచి విజయ దుందుభి మోగించారని అన్నారు. పాఠశాల ఆవరణలో జరిగిన అభినందన సభలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి మధు సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలను సృష్టించడంలో శ్రీ చైతన్య ఎల్లప్పుడూ ముందుంటుందని దానికి ఈ ఫలితాలే నిదర్శనమని కొనియాడారు. ఇంతటి విజయాన్ని అందించిన తల్లిదండ్రులకి, ఉపాధ్యాయ బృందానికి, యాజమాన్యానికి, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ చైతన్య యాజమాన్యం ఎల్లప్పుడూ పిల్లల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడడంతో పాటుగా వారి అభివృద్ధిని, వారు ఎంచుకున్న లక్ష్యాలని చేరువ చేయడంలో తమ పాఠశాల ఉపాధ్యాయ బృందం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్ కోఆర్డినేటర్ కృష్ణారావు, డీన్ లక్ష్మీనారాయణ, పదవతరగతి ఇన్‌చార్జి నాగేశ్వరావు, సి బ్యాచ్ ఇన్‌చార్జి ఎస్విఆర్, ప్రైమరీ ఇన్‌చార్జి, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జి, పీఈటీ యాకన్న, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

లిటిల్ ఫ్లవర్ ప్రభంజనం...



తొర్రూరు : ఎస్ఎస్‌సి 2024 ఫలితాల్లో లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ ప్రభంజనం సృష్టించింది. మంగళవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణతతో పాటు టెన్ బై టెన్ జీపీఏ సాధించిన జుమేరియాని, నైన్ పైన జీపీఏ సాధించిన 20 మంది విద్యార్థులను పాఠశాల కరస్పాంటెండెంట్ అనుమాం దేవేందర్ రెడ్డి, డైరెక్టర్ నాగిరెడ్డి, సంపత్, ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

మతాల పేరుతో చిచ్చు పెడుతున్న బిజెపిని ఓడించాలి

- మే 3న జిల్లా కేంద్రంలో పార్లమెంటు స్థాయి బహిరంగ సభ
- సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి

నవతెలంగాణ-నెల్లికుదురు

మతాల పేరుతో చిచ్చు పెడుతున్న బిజెపి పార్టీని ఓడించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి విజయసారథి అన్నానిఐ. ఇండియా కూటమి బలపరిచిన మానుకోట కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను గెలిపించాలని మంగళవారం మండలంలోని శ్రీరామగిరి మునిగలవీడు నెల్లికుదురు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి అనుసరిస్తున్న విధానాలు ఏ ఒక్కరి కూడా మేలు లేవని బిజెపి ప్రభుత్వంపై మండిపడ్డాడు. లోకసభ ఎన్నికలు జరగబోతున్నందున మళ్లీ ప్రజల మోసం చేసి పెద్ద నేక్కాలని చూస్తున్న మోడీ ప్రభుత్వాన్ని ప్రజల గమనిస్తున్నారని అన్నారు. బిజెపి పార్టీ మోడీ ప్రభుత్వం మాయమాటలతో కాలయాపన చేశారని, తప్ప రైతులకు గాని ప్రజలకు గాని చేసిన మేలు ఏమి లేదని అన్నారు. ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను బలపరిచి భారీ మెజార్టీతో గెలిపిస్తే దేశంలో సూపరిపాలన అందిస్తామని హామీ ఇచ్చారు. సిపిఐ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు తెలిపారు. మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి బలరాం నాయకులు భారీ మెజార్టీతో గెలిపించాలని, బలరాం నాయక్ గెలుపును కోరుతూ మే 3న మానుకోట జిల్లా కేంద్రంలో సిపిఐ ఎన్నికల బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి వరిపల్లి వెంకన్న, మండల సహాయ కార్యదర్శిలు తూటి వెంకట్రెడ్డి, బైస స్వామి సీనియర్ నాయకులు చిర్ర సత్యనారాయణ,మాలోత్ రవీందర్ నాయక్, గార అనిల్ పాల్గొన్నారు.

వడ్లకొండ భద్రయ్య సేవలు మరువలేనివి

- సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మరి జీవి వడ్లకొండ భద్రయ్య సేవలు మరువలేనివి అని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు అన్నారు. మంగళవారం కర్కాల గ్రామ మాజీ సర్పంచ్ విశేషాలు భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ నాయకులు, వడ్లకొండ భద్రయ్య వరంగల్‌లోని గాంధీ హాస్పిటల్‌లో మృతిచెందారు.విషయం తెలుసుకున్న తమ్మెర విశ్వేశ్వరరావు, ఏఐటియూసి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ఒమ బిక్షపతి, సిపిఐ తొర్రూర్ మండల సహాయ కార్యదర్శి కామ్రేడ్ బందు మహేందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కామ్రేడ్ ఘనపురం లక్ష్మను తదితరులు, కర్కాల గ్రామానికి వెళ్లి వడ్లకొండ భద్రయ్య మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ తమ్మెర విశ్వేశ్వరరావు రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు మాట్లాడుతూ గతంలో వడ్లకొండ భద్రయ్య దాదాపు 40 సంవత్సరాలు, భారత కమ్యూనిస్టు పార్టీలో ఎనలేని సేవలు అందించి, వ్యవసాయ కార్మిక సంఘ నిర్మాణంలో, వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారంలో అగ్రభాగాన్ని నిలిచి, ఆ గ్రామ సర్పంచిగా ఎన్నికై, గ్రామంలో ఎనలేని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించిన వ్యక్తి భద్రయ్య సిపిఐ పార్టీలో లేకున్నా వామపక్ష భావజాలాన్ని అవలింపు చేసుకొని, శ్రామిక రైతాంగపు సమస్యల పరిష్కారం కోసం ఎనలేని కృషి చేసిన ఇతని మరణం వామపక్ష ఉద్యమానికి ముఖ్యంగా కర్కాల గ్రామ ప్రజలకు నష్టమని కొనియాడారు భద్రయ్య సేవలను స్మరించు కుంటూ, వారి యొక్క పోరాట చరిత్రను తెలుసుకొని, భవిష్యత్తులో వామపక్ష భావజాలం వైపు యువత రావాలని కోరుకుంటూ, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, కుటుంబానికి అండగా ఉంటామని విశ్వేశ్వరరావు అన్నారు.

అభివృద్ధి చేసే అభ్యర్థులను గెలిపించాలి : సతీష్



నవతెలంగాణ-ఇనుగుర్తి

అభివృద్ధి చేసే వ్యక్తులను గుర్తించి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ ఇనుగుర్తి మండలాధ్యక్షుడు కురెళ్ళి సతీష్ కోరారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు జన్నరెడ్డి భరత్ చందర్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఆదేశాల ప్రకారం మండల కేంద్రంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలోఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షుడు కురెల్లిసతీష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతీ ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అన్నారు. పోరిక బలరాం నాయక్ ఎంపీగా ఉన్న కాలంలో అనేక అభి వృద్ధి కార్యక్రమాలను చేపట్టారని అన్నారు. ఇంతకు ముందు ఎంపీలుగా చేసిన వారు సీతారాం నాయక్, మాలోతు కవితలు ఏం అభివృద్ధి చేశారో ప్రజలు ఒక్క సారి ఆలోచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తమ్మెడపల్లి రజిని కుమార్, జిల్లా నాయకులు చిన్నాల కట్టయ్య, బైరు అశోక్ గౌడ్, గుజ్జునూరి బాబురావు, కొట్టం మహేందర్, మహిళా అధ్యక్షురాలు ఒర్రె కవిత, టౌన్ అధ్యక్షురాలు దేవులపల్లి యాకలక్ష్మి, ఉపాధ్యక్షుడు దేవులపల్లి వెంకన్న, ప్రధాన కార్యదర్శి వల్లముల మురళి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మహంకాళి రాము, వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు నాగెల్లి సుధీర్, కొంచెం ప్రభాకర్ మరియు కార్యకర్తలు మండ,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
13
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
బుధవారం మే 01, 2024 www.navatelangana.com

జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రటరీ కన్నయ్య లాల్‌ను కలిసిన లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు



నవతెలంగాణ - ములుగు

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి టి కన్నయ్య లాల్‌ను మంగళవారం లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు మర్యాద పూర్వకంగాకలిసి, మొక్క ను అందజేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్, డిఎల్ఎస్ఏ సిబ్బంది పాల్గొన్నారు.

బలరాంనాయక్‌ను ఆదరించాలి

మాజీ, తాజా ఎమ్మెల్యేల ప్రచారం



నవతెలంగాణ- వెంకటాపురం

మహబూబాద్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను ఆదరించాలని కోరుతూ భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే పొందేం వీరయ్య మంగళవారం మండల కేంద్రంలో ఇంటిఇంటి ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన గ్యారెంటీ లను ప్రజలకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నల్లపు దుర్గా ప్రసాద్,పీ ఏ సీఎస్ అధ్యక్షులు చిడెం మోహనరావు, జెడ్పీటీసీ పాయం రమణ,మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, చెడెం సాంబశివరావు, మన్యం సునీల్, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

పేద వర్గాల అభివృద్ధి కాంగ్రెస్‌కే సాధ్యం

రాహుల్ గాంధీ ప్రధాని కావడంమే లక్ష్యంగా పనిచేయాలి
2లక్షల మెజార్టీతో ఎంపీ అభ్యర్థి కావ్యను ఆదరించాలి
రేగొండ జన జాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి

కాంగ్రెస్ తోనే పేద వర్గాల అభివృద్ధి జరుగుతుందని, రాహుల్ గాంధీని ప్రధాని కావడమే లక్ష్యంగా పనిచేయాలని, రెండు లక్షల మెజార్టీతో ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండల కేంద్రంలో వరంగల్ ఎంపీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధ్యక్షతన జన జాతర బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపుతో కార్యకర్తల బాధ్యత తీరలేదన్నారు. మీ బాధ్యత ఇంకా మిగిలే ఉందనీ కార్యకర్తలకు గుర్తు చేశారు. జరగబోయే ఫైనల్స్‌లో మోదీని ఓడించి కాంగ్రెస్ జెండా ఎగరేయాలన్నారు. వరంగల్ కు ఔటర్ రింగు రోడ్డు రాలేదన్నారు. రావాల్సిన ఎయిర్ పోర్టు ను మోదీ అడ్డుకున్నారుని తెలిపారు. ఇదేమని ప్రశ్నించిన నాపై అక్రమ కేసులు పెట్టాలని చూస్తున్నారనీ ఆరోపించారు. కేసీఆర్ నన్ను అక్రమ అరెస్టు చేసినట్లే... మోదీ కూడా అదే పద్ధతి అవలంభిస్తున్నారనీ తెలిపారు. ఎస్సీ,ఎస్టీ,ఓబీసీ రిజర్వేషన్లు రద్దు చేసేందుకు బీజేపీ కుట్ర చేస్తోందన్నారు. అందుకే 400 సీట్లు కావాలని బీజేపీ కోరుతోందన్నారు.బీసీ జనగణన చేపట్టి రిజర్వేషన్లు పెంచాలని కాంగ్రెస్ నిర్ణయం తీసుకుందన్నారు.అమిత్ షాను కేసీఆర్ ఆవహించినట్లున్నారన్నారు. అందుకే గాంధీ భవన్‌కు ఢిల్లీ పోలీసులను పంపించారనీ, నన్ను అరెస్టు చేయాలని పోలీసులకు ఆదేశించారనీ ఆరోపించారు. బీజేపీ నాయకులుగుజరాత్ పెత్తనమా..? తెలంగాణ పౌరుషామా? తేల్చుకుందాం అని సవాల్ విసిరారు. రాజాకార్లను దిగంతాలకు తరిమిన చరిత్ర ఈ తెలంగాణ గడ్డది అని తెలిపారు. ఈ ఎన్నికలు గుజరాత్ పెత్తనానికి.. తెలంగాణ పౌరుషానికి మధ్య జరుగుతున్నవి అన్నారు. ఢిల్లీ పోలీసులను కాదు.. సరిహద్దులో సైనికులను తెచ్చుకో.. భయపడేది లేదనీ స్పష్టం చేశారు. ఈ ఫైనల్స్ లో మనం గెలవాలి.. మనం నిలవాలనీ పిలుపునిచ్చారు. దేశంలో 400 ఎంపీ సీట్లు అని మాయమాటలు చెప్పి ఎన్నికల్లో గెలవడం కోసం ప్రజలను మోసం చేస్తున్నారని, గెలవగానే ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లు, రాజ్యాంగాన్ని మార్చే కుట్ర బిజెపి చేస్తుందని పేర్కొన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని గడిచిన 10 ఏళ్లలో 20 కోట్ల ఉద్యోగాలు ఏమైనాయని ప్రశ్నించారు. దేశ సంపదను నరేంద్ర మోడీ ఆదాని అంబానికి దోచిపెడుతున్నారని మండిపడ్డారు.య 12 సీట్లు ఇస్తే హంగ్ వస్తుందని.. నామా నాగేశ్వరరావు మంత్రి అవుతారని కేసీఆర్ అంటున్నారనీ,ఇండియా కూటమిలో కేసీఆర్ ను చేర్చుకునే ప్రసక్తి లేదన్నారు.ఇక ఆయన కలిసేది బీజేపీ తోనే అనే విషయం స్పష్టమైందన్నారు. బీజేపీ, బీఆరెస్ ఒక్కటేఅని బీజేపీతో చీకటి ఒప్పందం చేసుకున్న కేసీఆర్ ఎన్నికల తరువాత బీజేపీతో పొత్తు పెట్టుకోబోతున్నారన్నారు. బీఆరెస్‌కు ఒక్క ఓటు వేసినా.. అది మురిగిపోతుందని తెలిపారు. కారును జుమ్మేరాత్ బజార్ లో తూకానికి అమ్మాల్సిందే అన్నారు. కడియం కావ్యను రెండు లక్షల మెజారిటీతో గెలిపిస్తే వరంగల్ ను అభివృద్ధి చేసే బాధ్యత తనదని హామీ ఇచ్చారు.

ఓట్లు అడిగే నైతిక హక్కు బీఆర్ఎస్, బీజేపీకి లేదు
: ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

తెలంగాణలో ఓట్లు అడిగే నైతిక హక్కు టిఆర్ఎస్, బిజెపికి లేదని ప్రజలు మేధావులు అప్రమత్తం కావాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భారతదేశం ప్రజాస్వామ్య దేశం అని నరేంద్ర మోడీ చేసిన హామీలు అధికారంలోకి వచ్చిన ఏ ఒక్కటి అమలు కాలేదని విమర్శించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి పది సంవత్సరాల కాలంలో 20 కోట్ల ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం దగా చేసి నిరుద్యోగుల మరణాలకు కారణం అయ్యాడని విమర్శించారు. రైతు ప్రభుత్వం అని రైతే రాజు అని చెప్పే ఎన్డీఏ ప్రభుత్వం నల్ల చట్టాలు తీసుకువచ్చి రైతులకు కార్మికులకు వ్యతిరేకంగా, సింగరేణి ,బిఎస్ఎన్ఎల్ రైల్వే ను రైతులు పండించే పంటలను అంబానీ అదానిలకు అప్పగించారని ఆరోపించారు. భూపాలపల్లి నియోజకవర్గంలో అకాల వర్షానికి నష్టపోయిన కుటుంబాలకు బిజెపి టిఆర్ఎస్ పార్టీలు కనీస అవసరాలు తీర్చలేదని ఆరోపించారు. స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నష్టపోయిన బాధిత రైతులకు నష్టపరిహారంతో పాటు ఇంటికో గేదె పంపిణీ చేయడం జరిగింది అన్నారు. 124 చెరువులకు మరమ్మత్తులతోపటు 250 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం జరిగిందని వివరించారు. ఎన్నికలు కాగానే అభివద్ధికి నిధులు కేటాయించాలని సీఎంను కోరారు. వరంగల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

బీజేపీ పాలనలో అభివృద్ధి శూన్యం... : కడియం కావ్య

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ..... గత పదేళ్ల బిజెపి పాలనలో అభివద్ధి శూన్యమని పదేళ్ల చీకట్ల నుండి మండే సూర్యుడిలా సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రానికి వెలుగులు తెచ్చారన్నారు. రాహుల గాంధీ జోడో యాత్ర చేస్తుంటే, బీజేపీ భారత్ తోడో యాత్ర చేస్తుందన్నారు.బీజేపీ ప్రజల్లో మత విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుతుందన్నారు. ఓట్ల కోసం వచ్చే బిజెపి నాయకులను ఇక్కడ వారు చేసిన అభివద్ధి ఏంటో ప్రజలు ప్రశ్నించాలని పిలుపునిచ్చారు.దేశ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ త్యాగాల చరిత్ర కలిగి ఉందన్నారు. బిజెపి అభ్యర్థి ఒక భూ కాసురుడని, బిజెపికి ఓటు వేస్తే ప్రజలు మరింత నష్ట పోతారన్నారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి కషి చేస్తానని, తనను ఆశీర్వదించి మెజారిటితో ఎంపీగా గెలిపించాలని కోరారు. మంత్రులు కొండా సరేఖ, ధనసరి అనసూయ (సీతక్క), దుద్దిల్ల శ్రీధర్ బాబు తో పాటు వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కె ఆర్ నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జె .వెంకటేష్, సీపీఐ కేంద్ర కమిటీ సభ్యులు చాడ వెంకటరెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కలపల్లి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయితే ప్రకాష్ రెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు, సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, లతోపాటు కాంగ్రెస్ సీపీఐ(ఎం), సీపీఐ జిల్లా నాయకులు పాల్గొన్నారు.



R SAIBHAVYA 10/10



E VEDHASHRI 10/10

పదవ తరగతి ఫలితాలలో బ్రాహ్మణి విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా ఇంచెర్ల గ్రామంలో ఉన్న బ్రాహ్మణి విద్యాలయం పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించి జిల్లాలో నే ప్రథమ స్థానంలో నిలిచింది. ఇందులో ఇద్దరు విద్యార్థులకి 10/10 జిపిఏ సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలవడంతో పాటు 100 శాతం రిజల్ట్ సాధించారు. ఈ సందర్భంగా 10 జిపిఏ సాధించిన రామగిరి సాయి భవ్య (జంగాలపల్లీ), ఇప్పలపల్లి వేద శ్రీ (కమలపూర్) లను విద్యాలయ ప్రదానోపధ్యాయులు కర్ర రాజేందర్‌రెడ్డి, డైరెక్టర్ కనుకుల చంద్రారెడ్డి, ఉపాద్యాయులు మంగళవారం ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.



బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ- ములుగు

పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలలో ములుగు బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ప్రతిభ కనబర్చారని పాఠశాల కరెస్పాండంట్, ప్రిన్సిపాల్ అంబటి కోటి రెడ్డి, ఎండీ హాఫీజ్‌లు మంగళవారం తెలిపారు. విద్యార్థిని కందికొండ నిహారిక 9.8/10 సాధించి స్కూల్ ప్రథమస్థానంలో నిలిచిందని, అల్లం హాసిని 9.7/10, బోనాల వైష్ణవి 9.7/10, మొహమ్మద్ ఇశ్రత్ 9.5/10 జీపీఏ సాధించారాని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించింది.



సన్ రైజర్స్ హైస్కూల్ ప్రభంజనం

నవతెలంగాణ - ములుగు

ఎస్ఎస్సి పరీక్ష ఫలితాలలో ములుగు సన్‌రైజ్ హై స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సష్టించారని పాఠశాల కరస్పాండెంట్ పెట్టం రాజు తెలిపారు. సముద్రాల భాను తేజ 10/10 జీపీఏ, బక్క జస్వంత్ 9.8/10, జాటోత్ అజయ్ 9.7/10 జిపిఏ,9.5/10 జిపిఏ కొనుకటి అరవింద్, శ్యామల సిరి చందన, గజ్జి దినేష్, కె. అభినవ్ నలుగురు విద్యార్థులు,9.3/10 జిపిఏ ఇద్దరికీ,9.2/10 జిపిఏ ముగ్గురు విద్యార్థులు సాధించారన్నారు. వీరితోపాటు మిగతా విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత పొందారన్నారు.10/10,9.8/10 సాధించిన విద్యార్థులను అభినందించి వారి తల్లిదండ్రులతో పాటుగా వారిని పాఠశాల కరస్పాండెంట్ పెట్టెం రాజు సన్మానించారు. వైస్ ప్రిన్సిపల్ బలుగూరి జనార్ధన్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రయివేట్ పాఠశాలలదే హవా..

నవతెలంగాణ-మహదేవపూర్

పదవ తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో మండలంలో ప్రైవేట్ పాఠశాలల హవా కొనసాగింది. మంగళవారం వెలువడిన పదవ తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో మండల కేంద్రంలోని గుడ్ మార్నింగ్ పాఠశాలలో నలుగురు ఠాకూర్ మధు శ్రీ, అక్షయ్, రుచిక, శ్రావ్య శ్రీ 10/10జిపిఏ తో, గ్రీన్ వుడ్ పాఠశాలల్లో మోక్షిత, మణికుమార్ 9.8జిపిఎ సాధించగా ఆయా పాఠశాలల్లో 100% ఉత్తీర్ణత సాధించారు. మరోవైపు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో 44 మంది విద్యార్థులకు గాను 37 మంది ఉత్తీర్ణత సాధించారు. ఏడుగురు ఫెయిలయ్యారు. బాలికల పాఠశాలలో 56 విద్యార్థులకు గాను 47శాతం ఉత్తీర్ణత సాధించారు. 9 మంది ఫెయిలయ్యారు. ఉర్దూ మీడియం లో ఒకరు ఉత్తీర్ణత సాధించారు. కాళేశ్వరం లో 33 మంది విద్యార్థులకు గాను 16 మంది ఉత్తీర్ణత సాధించగా 17 మంది ఫెయిల్ అయ్యారు. సూరారంలో పాఠశాలలో47 విద్యార్థులకు గాను 37 మంది ఉత్తిర్ణత సాధించగా ఐదుగురు ఫెయిలయ్యారు. అంబటిపల్లిలో 17 కు గాను పదిమంది ఉత్తీర్ణత సాధించగా ఏడుగురు ఫెయిల్ అయ్యారు. బొమ్మపూర్ లో 14మందికి గాను 9 మంది పాస్ అవ్వగా ఐదుగురు ఫెయిల్ అయ్యారు. కస్తూరిబా గాంధీ పాఠశాలలో 45కు గాను 35 మంది ఉత్తీర్ణత సాధించగా పదిమంది ఫెయిలయ్యారు. కాళేశ్వరం ఆశ్రమ పాఠశాలలో 18 మందికి గాను 14 మంది ఉత్తీర్ణత సాధించగా నలుగురు ఫెయిల్ అయ్యారు. దీంతో ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత శాతం తగ్గినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. గుడ్ మార్నింగ్ గ్రీన్ వుడ్ పాఠశాలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఆయ పాఠశాలల కరస్పాండెంట్లు ఎంఎం శశి, చీర్ల శ్రీనివాస్ రెడ్డి, మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత శాతం తగ్గడంతో విద్యార్థుల విద్య పట్ల ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇదే కాకుండా నవోదయ, గురుకుల లాంటి పోటీ పరీక్షల్లో ఉపాధ్యాయుల పిల్లలు సీట్లు సాధించడం పట్ల ఆరో పణలు వెల్లువెత్తుతున్నాయి. ఉపాధ్యాయుల పిల్లలు ప్రత్యేక డ్రెస్ కోడ్‌తో పరీక్షలకు వెళ్తున్నారని, అక్కడికి ఉపాధ్యాయులు గుర్తించి సహకరించడంతో సీట్లు వస్తున్నట్టు విమర్శిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపుతూ ప్రభుత్వ పాఠశాలకు వచ్చే పేద మధ్య తరగతి విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని విద్యార్థుల తల్లి దండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు ఉన్నతాధికారం చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



ప్రమాదవశాత్తు మామిడి తోట దగ్ధం

రైతుకు రూ.3లక్షల ఆస్తి నష్టం

నవతెలంగాణ-చిట్యాల

ప్రమాదవశాత్తు మామిడి తోట దగ్ధమై రైతుకు రూ.3లక్షల ఆస్తి నష్టం జరిగిన సంఘటన మండలంలోని రామచంద్రాపురం గ్రామ శివారులో మంగళవారం జరిగింది. రైతు క్యాతం రాజయ్య తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలో శివారు రామచంద్రపురం గ్రామంలోని మూడు ఎకరాల మామిడి తోట ప్రమాదవశాత్తు నిప్పంటుకొని తోటలోని బోరు పైపులైను మామిడి తోట పూర్తిగా దగ్ధమైంది. కొన్ని రోజుల్లో మామిడి కాయలు చేతికొంది తరుణంలో ఇలాంటి సంఘటన జరగడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని రైతు క్యాతం రాజయ్య ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఉద్యాన శాఖ అధికారి సునీల్ కుమార్ సంఘటన స్థలాన్ని సందర్శించి రైతుకు జరిగిన నష్టాన్ని పరిశీలించి పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి నివేదిక అందజేస్తామని తెలిపారు. ఈ మంటల్లో రైతుకు సుమారు మూడు లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు రైతు రాజయ్య పేర్కొన్నారు. నష్టం జరిగిన తనను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నాడు.



బీఆర్ఎస్ అభ్యర్థి కవితను ఆదరించాలి

మండల అధ్యక్షుడు లకావత్ నరసింహ

నవతెలంగాణ-గోవిందరావుపేట

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాలోతు కవితను భారీ మెజారిటీతో ఆదరించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లాకావత్ నరసింహ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని పస్రా గ్రామంలో ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి నివాస గృహం వద్ద బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. పార్లమెంటు ఎన్నికల సమన్వయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ బీఆర్ఎస్ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితని మండలం నుండి భారీ మెజార్టీ ఇవ్వాల్సిందిగా పిలుపునిచ్చారు. ఒపు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబాబాద్ వస్తున్న సందర్భంగా మండలం నుండి నాయకులు అధిక సంఖ్యలో వెళ్లాలని, ర్యాలీని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. గోవిందరావుపేట పార్లమెంట్ సమన్వయ కమిటీ మండల సభ్యులుగా సూడి శ్రీనివాస్ రెడ్డి ఎంపీపీ తుమ్మల హరిబాబు, జడ్పిటిసి లకావత్ నరసింహ నాయక్, మండల అధ్యక్షులు పిన్నింటి మధుసూదన్ రెడ్డి, బుర్ర సురేందర్, స్వప్న లక్ష్మణ్ రెడ్డి,ఆలూరి శ్రీనివాస్ రావు, రామచందర్, వెలిశాల స్వరూప, చందూలాల్, దేవా నాయక్, సమ్మయ్య జీ నర్సిరెడ్డి, శ్రీనివాసరావు, ప్రసాద్, మల్లేష్, సురేష్, పక్రుద్దీన్, ఐలోని, ప్రసాద్, భూరెడ్డి మధును ఎన్నుకున్నారు.



ఎంజీఎం పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-గణపురం

రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎంజీఎం హై స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో సత్తా చాటారు. మొత్తం 30 మంది విద్యార్థులకు గాను 10/10 జిపిఏ జి. సాయి కీర్తన, 9.8/10 జిపిఏ జి. శివప్రసాద్,ఎస్. పూజిత, బి. వర్షిత, 9.7/10 జిపిఏ జె.స్పందన,సి.హెచ్. అక్షయ,9.0 /10 జిపిఎ పైన 19 మంది విద్యార్థులు సాధించి జిల్లాలో అగ్రశ్రేణి సంస్థగా ఎంజీఎం హై స్కూల్ ను నిలిపారు. పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ అద్భుతమైన ఫలితాలు సాధించడానికి కారణం వారి క్రమశిక్షణ, పట్టుదల, కఠోర, నిరంతర శ్రమ, అంకితభావం కలిగిన ఉపాధ్యాయుల బోధన అన్నారు. సకల సౌకర్యాలు వారికి అందించడం వల్ల జిల్లాలో మహోన్నత ఫలితాలు సాధించడం జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫ్రాబేల్ మోడల్ హై స్కూల్ విద్యార్థికి 10/10 జీపీఏ



నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని ఫ్రోబెల్ మోడల్ హై స్కూల్ విద్యార్థి 10వ తరగతి పరీక్షల్లో 10/10 సాధించింది. మంగళవారం 10వ తరగతి పరీక్షలు రిజల్ట్ రాగా పాఠశాలలో చదువుతున్న డి వైష్ణవి 10/10 జీపీఏ సాధించగా త్రివేణి 9.7 శ్రీవిద్య 9.5, సాయి కృప 9.3, తేజస్విని 9.5, జస్వంత్ 9.2, రాజ్ కుమార్, 9.2 జీపీఏ సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణ, కరస్పాండెంట్ పబ్బ శివ శంకర్ డైరెక్టర్లు జగన్‌రెడ్డి యాదగిరి తెలిపారు.అనంతరం విద్యార్థులను అభినందించారు

ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 78 మంది విద్యార్థులకు 67 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సి పల్ ఒక ప్రకటనలో తెలియజేశారు. స్కూల్ టాపర్ గా గోవర్ధన పావని 9.5 జీపీఏ సాధించగా మొత్తం 86శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

'పది' ఫలితాల్లో మల్హర్ 100 శాతం

మండల టాపర్‌గా తాండ్ర నక్షత్ర



నవతెలంగాణ-మల్హర్‌రావు

రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం పదోవతరగతి పలితాలు విడుదల కాగా మండలంలోని మొత్తం 165 విద్యార్థులు పరీక్షలకు హాజరైతే 165 మంది విద్యా ర్థులు ఉత్థిర్ణులై 100 శాతం సాధించారు. ఎడ్లపల్లి ఆదర్శ పాఠశాలలో 68 విద్యా ర్థులకు అందరూ ఉత్తీర్ణులై 100 శాతం సాధించారు. దుబ్బపెటలో కస్తూర్బా ఆశ్రమ పాఠశాలలో 25 మంది విద్యార్థులకు అందరూ ఉత్తీర్ణులై 100 శాతం సాధించారు. మల్లారం జిల్లా పరిషత్ పాఠశాలలో 17 మందికి అందరూ ఉత్తీర్ణులై 100 శాతం సాధించారు. వల్లేంకుంట జిల్లా పరిషత్ పాఠశాలలో 6 మందికి అందరూ ఉత్తీర్ణులై 100 శాతం సాధించారు. పెద్దతూండ్లలో 2 మందికి అందరూ ఉత్తీర్ణులై 100 శాతం సాధించారు. తాడిచెర్లలో 47 మంది విద్యార్థులకు 46 మంది ఉత్తీర్ణులై 100 శాతం సాధించారు. అయితే తాడిచెర్ల జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న తాండ్ర నక్షత్ర 9.5 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలవగా ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు అభినందించారు.

కాంగ్రెస్ తోనే దేశ అబివృద్ధి : మంత్రి సీతక్క



నవతెలంగాణ - ములుగు

కాంగ్రెస్‌తోనే ఈదేశ అభివృద్ధి సాధ్యమని, మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొరిక బలరాం నాయక్‌ని భారీ మెజార్టీ తో ఆదరించాలని మంత్రి డాక్టర్ సీతక్క అన్నారు. జిల్లా కేంద్రంలో ములుగు మండలం బరిగలోనిపల్లి గ్రామానికి చెందిన బిజెపి, బీఆర్ఎస్ నాయకులు కాయిత మొగిలి, కాయిత రాజురానబోయిన నారాయణ స్వామి, మాజీ ఉప సర్పంచులు కాయిత రాజయ్య,వైనాల రమేష్, పులి భద్రయ్య, చిలుక సురేష్‌తో పాటు 50 మంది కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారికి మంగళవారం మంత్రి సీతక్క కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు పేదల కోసం పొట్లాడే రాహుల్ గాంధీ బడ వ్యా పారులకు ప్రజా ధనాన్ని దోచిపెట్టే నరేంద్ర మోడీకి మధ్య జరుగుతున్నవని అన్నారు. లక్షల కోట్ల రూపాయలు పేదల వద్ద పన్నుల పేరుతో వసూలు చేసి కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేసిన మోడీకి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు. ప్రజలు ప్రజాస్వామిక వాదులు, యువకులు విద్యార్థులు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పొరిక బలరాం నాయక్‌ను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేజీవీబీ విద్యార్థికి 10/10 జీపీఏ



నవతెలంగాణ-చిట్యాల

పదవ తరగతి పరీక్షల్లో కస్తూర్బా పాఠశాల విద్యార్థిని కొత్తూరు అంజన 10/10 జీపీఏ సాధించి సత్తా చాటింది. మంగళవారం 10వ తరగతి విద్యార్థుల పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. ఫలితాల్లో మండల వ్యాప్తంగా బాలికలే అధిక ఉత్తీర్ణత సాధించినట్లు సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు పేర్కొన్నారు అందులో భాగంగా మండల వ్యాప్తంగా 10/10 జీపీఏ ఉత్తీర్ణత సాధించిన కేజీబీవీ విద్యార్థిని కొత్తూరు అంజనను ఉపాధ్యాయులు అభినందించారు.

పది ఫలితాల్లో ఎంజేపీ మండల టాపర్

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

పదవ తరగతి ఫలితాల్లో మండలకేంద్రంలోని మహాత్మా జ్యోతి బా పూలే గురుకుల పాఠశాలలోని విద్యార్థి నాగుల కార్తిక్ 9.8 జిపిఏ సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. మండలంలో 10 పాఠశాలల నుండి 295 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 287మంది విద్యార్థులు ఉత్తీర్ణులై మండలం 96. 96 ఉత్తీర్ణత శాతం సాధించినట్లు ఎంఇఓ వేల్పుల ప్రభాకర్ తెలిపారు. మోడల్ స్కూల్‌లో 64మందికి 61మంది, జెడ్పీహెచ్ఎస్ పర్లపల్లిలో 4 గురుకి 4 గురు, మొట్లపల్లిలో జెడ్పిహెచ్ఎస్‌లో 14మందికి 14 మంది,వేములపల్లి జెడ్పిహెచ్ ఎస్ లో 12మందికి 11మంది,పిడిసిల్ల జెడ్పిహెచ్ ఎస్ లో 14 మందికి 14 మంది, మొగుళ్ళ పల్లి జెడ్పిహెచ్ఎస్‌లో 40 మందికి 40మంది, కెజిబివి మొగుళ్ళ పల్లిలో 52 మందికి 49 మంది, ఇస్సిపేట జెడ్పిహెచ్ ఎస్ లో 10మందికి 10మంది, రంగాపురం జెడ్పిహెచ్ఎస్‌లో 10మందికి 9మంది,మండలకేంద్రంలోని ఎంజెపిలో 76 మందికి 75 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మండలకేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల నుండి మండల టాపర్‌గా 9.8 జిపిఏ సాధించిన నాగుల కార్తీక్‌ను పాఠశాల ప్రిన్సిపాల్ అలబోజు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు అభినందించారు.

257మందికి 239 మంది ఉత్తీర్ణత

నవతెలంగాణ-వెంకటాపురం

మంగళవారం ప్రకటిం చిన పదో తరగతి పరీక్షల ఫలితాల్లో మండలంలోని వివిధ పాఠశాలల్లో 257 మంది విద్యార్థినీ, విద్యార్థులు పదవ తరగతి పరీక్షల కు హాజరు కాగా 239 మంది ఉత్తీర్ణులయ్యారు. 93శాతం ఉత్తీర్ణత ఉంది. అయితే 160 మంది తెలుగు మీడియం విద్యార్థులు పరీక్షలు రాయగా 143 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇంగ్లీష్ మీడియంలో 97 మంది విద్యార్థులు పరీక్షలో హాజరుకాగా 97 మంది ఉత్తీర్ణత సాధించారు. తెలుగు మీడియం లో పదిహేడు మంది విద్యార్థులు ఫెయిలయ్యారు. మండలంలోని భారతీయ స్కూల్ చెందిన హారిక అత్యధికంగా 9. 8 జిపిఏ సాధించి మండల టాపర్‌గా నిలిచింది. ప్రైవేట్ పాఠశాలలో గల్లి గంపల గోపిక తెలుగు మీడియం లో 9.3 జిపిఏ సాధించింది. ఇంగ్లీష్ మీడియం లో ప్రశాంతి 9.3, సౌమ్య 9.3 జిపిఏ సాధించారు.

విద్యార్థులకు శుభా కాంక్షలు : మంత్రి సీతక్క



నవతెలంగాణ - ములుగు

పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి సీతక్క మంగళవారం శుభాకాంక్షలు తెలిపారు. పదవ తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన వారు నిరాశకు గురికాకుండా తిరిగి మళ్ళీ ప్రయత్నించి విజయం సాధించాలని అన్నారు. సమాజ అభివృద్ధికి ఉప యోగపడేలా చదవాలని సూచించారు. బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు.

పదిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు

మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు



నవతెలంగాణ-మల్హర్‌రావు

రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంగళ వారం ప్రకటనలో శుభా కాంక్షలు తెలిపారు. ఫెయిల్ అయిన విద్యార్థులు నిరాశకు గురికాకుండా మళ్ళీ ప్రయ త్నించి విజయం సాధించాలన్నారు. చదువే చదువు సమాజానికి సమాజ అభివృద్ధికి ఉప యోగపడేలా చదవాలని సూచించారు, ఉన్నతంగా చదివి బంగారు భవిష్యత్తుకు బాట లు వేసుకోవాలన్నారు. దేశ భవిష్యత్ విద్యార్థులపై ఆధారపడి ఉందన్నారు. తల్లీ తండ్రులు మీపైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు.

పరిపాలన వైపు అడుగులు వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

మంత్రి డాక్టర్ దనసరి సీతక్క



నవతెలంగాణ - ములుగు

అభివద్ధి కార్యక్రమాలు సంక్షేమ ఫలాలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ముందు ఉంటుం దని రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణ అభివద్ధి,స్త్రీ శిశు సంక్షే మ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సీతక్క మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో రైతుల రుణమాఫీ, రైతులకు వ్యవసాయ ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ళు,విద్యార్థులకు ఫీజు రియింబర్స్, వైద్య విధానంలో ఉన్నత ఫలాలను అందించిన ప్రభుత్వమని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఓడిపోతామని బిజెపి పార్టీ ఇప్ప టికే ఓడిపోయి ఉన్న బీఆర్ఎస్ ప్రజా పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై దుష్ప్రచారాలు చేస్తున్నాయని మండి పడ్డారు. ములుగు జిల్లా సాధన కోసం ఆరోజు సబ్బండ వర్గాల ప్రజలు ఏకమై ములుగు జిల్లా ఏర్పాటు కోసం పోరా టాలు చేసి సాధించుకున్నారని అనానరు. నేడు జిల్లా పో తుందని ప్రతి పక్షాలు ప్రజలను అయోమయానికి గురిచే స్తున్నాయని, ప్రజలు నమ్మద్దు అన్నారు. గత ప్రభుత్వం ములుగు జిల్లా జీవో జారీ చేసినప్పటికీ నూతన కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ములుగు జిల్లాకు కావాలసిన నిధులను కేటాయిస్తూ నూతన మల్లంపల్లి మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుందామని అన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీలు నాయకులు తమ వైఖరిని మార్చుకొని అభివద్ధిలో తమతో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ములుగు జిల్లా అభివృద్ధి తనదని అన్నారు. రానున్న రోజుల్లో ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని తమ ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. వచ్చే ఆగస్టు లో రైతు రుణమాఫీ చేసి రైతుల పక్షాన అండగా ఉంటామన్నారు. ఆమె వెంట పార్టీ రాష్ట్ర, జిల్లా,గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు సన్మానం

నవతెలంగాణ - ములుగు

ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించిన ములుగు జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులకు మంగళవారం అభినందన సభ నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ములుగు ప్రధానాచార్యులు డాక్టర్ కె మల్లేశం అధ్యక్షత వహించిన సమావేశానికి జిల్లా ఇంటర్మీడి యట్ విద్యాధికారి నోడల్ అధికారి పి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ములుగు ప్రధానా చార్యులు బి వెంకన్న, ప్రభుత్వ జూనియర్ కళాశాల, వెంకటాపూర్ ప్రధానాచార్యులు ఎల్ చందర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏటూర్ నాగారం ప్రధానాచార్యులు ఎంపి భగవద్గీత, ప్రభుత్వ జూనియర్ కళాశాల, మంగపేట ప్రధానాచార్యులు జి వెంకటయ్య, ప్రభుత్వ జూనియర్ కళాశాల, వాజేడు తెలుగు ఉపన్యాసకులు డాక్టర్ అమ్మిన శ్రీనివాస్ రాజు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, తాడ్వాయి వక్షశాస్త్ర ఉపన్యాసకులు కిషన్‌ని సత్కరించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ములుగు ప్రధానాచార్యులు డా కె మల్లేశం మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన ప్రాంతమైన ములుగు జిల్లాను వరుసగా రెండు పర్యాయాలు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలపడం గర్వకారణమన్నారు. విద్యార్థులను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరేలా ప్రోత్సహించాలని కోరారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ఇంటర్మీ డియట్ ఫలితాలు ప్రథమ స్థా నంలో ములుగు జిల్లాను నిలపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాల కోసం రూపొందించిన కర పత్రిక, గోడ పత్రికను ఆవిష్కరించారు. కళాశాల అకాడమిక్ కోఆ ర్డినేటర్ శ్రీ ఎం వెంకన్న మాట్లాడుతూ దోస్త్ అడ్మిషన్ ప్రక్రియ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పరిపాలనాధికారి వి. నవీన్, ఉపన్యాసకులు డాక్టర్ డి. సమ్మయ్య, డాక్టర్ బి. యుగంధర్, డాక్టర్ జి. మహేందర్, డాక్టర్ వీఎస్. ఉమా దేవి, తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1 పరీక్షా కేంద్రంను సందర్శన

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో గ్రూప్ వన్ పరీక్ష సెంటర్ ని మంగళవారం ఆర్డీవో మంగీలాల్ పరిశీలించారు. జూన్ 2024 లో నిర్వహించనున్న గ్రూప్ -1 ఎగ్జామ్స్ సంబంధించి మోడల్ స్కూల్ సెంటర్‌ని ఆర్డీవో మంగీలాల్ సందర్శించి వసతులను గూర్చి తెలు సుకొని తగు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి సుమన్‌ను అదరించాలి

నవతెలంగాణ-గణపురం

ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మేకల సుమన్ నుమ ఆదరించాలని ఆ పార్టీ మండల కన్వీనర్ కుర్రి స్వామినాథన్ పిలుపుని చ్చారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం తమసొంత జాగిరైనట్టు10 సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ అరాచకాలను , భారత రాజ్యాం గాన్ని మారుస్తామంటున్న బిజెపి, ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు. 93శాతం ఉన్న బీసీ, ఎస్సీఎస్టీ ప్రజల పార్టీ ధర్మ సమాజ్ పార్టీ అని ఏడు శాతం లేనీ వెలమరెడ్డి ఆధిపత్య పార్టీలే బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలనీ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, కోగిల జితేందర్, కార్యదర్శి పోనగంటి సతీష్, చెన్నూరి నరసింహ విక్రమ్, సాగర్ మండల నాయకులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలో ఇటీవలే బైక్ యాక్సిడెంట్ లో మృతి చెందిన కొలెపాక రాజు కుటుంబాన్ని మంగళవారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పరామర్శించి వారి కుటుంబానికి 25 కేజీల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు ఇంజపెల్లి సందీప్, సీనియర్ నాయకులు శనిగరపు రాజేందర్, కట్ల శంకరయ్య, కమిటీ అధ్యక్షులు తిక్క సంపత్ ఇంజపెల్లి రవికుమార్, చిలువేరు దయాకర్, మంద మహేష్, ఎండి సైదు, ఎండి మౌలా తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జన జాతర సభకు తరలిన ఐఎన్టీయూసీ నాయకులు

నవతెలంగాణ -కోల్ బెల్ట్

మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ లో జరిగిన జన జాతర కాంగ్రెస్ సభకు సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐ ఎన్‌టియుసి) భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు జోగ బుచ్చయ్య ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. సుమారు 200 మంది నాయకులు, కార్యకర్తలు మే 13న జరిగే పార్లమెంట్ ఎలక్షన్స్ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యే సభకు తరలి వెళ్లడం జరిగింది.

విద్యార్థులకు శుభా కాంక్షలు : మంత్రి దుద్దిళ్ల

నవతెలంగాణ-మహాదేవపూర్

పదవ తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన వారు నిరాశకు గురికాకుండా తిరిగి మళ్ళీ ప్రయత్నించి విజయం సాధించాలని చదువే చదువు సమాజానికి సమాజ అభివద్ధికి ఉపయోగపడేలా చదవా లని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచించారు. అదేవిధంగా మహాదేవపూర్ మండలంలోగుడ్ మార్నింగ్ గ్రామర్ హై స్కూల్ నలుగురు విద్యార్థులు 10 బై టెన్ సాధించినందుకు. గ్రీన్ వుడ్ కాన్సెప్ట్ హై స్కూల్ నలుగురు విద్యార్థులు9.8 జీపీఏ సాధించినందుకు, ప్రభుత్వ హైస్కూల్లోపాసైన విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు.



రక్త దాతలే ప్రాణ దాతలు

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు

రక్త దాతలే ప్రాణ దాతలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం స్వీప్ జిల్లా గ్రామీణభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి ఆమె మాట్లాడారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పార్లమెంట్ లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ శాతం పెంపొందించడానికి వినూత్నంగా జిల్లా కేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. సేకరించిన రక్తాన్ని రెడ్ క్రాస్ ద్వారా వివిధ ప్రాంతాలలో తలసేమియావ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ఇదే స్ఫూర్తితో అధికారులు, ఉద్యోగులు, యువకులు, ఓటర్లకు అవగాహన కల్పించి ఓటింగ్ శాతం పెంచాలన్నారు. మే 13వ తేదీన జరిగే పోలింగ్‌లో అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. పోలిం గ్ కేంద్రాల్లో వేసవి దృష్ట్యా తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లతో పాటు తదితన సౌకర్యాలను కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి రెండు కిలోమీటర్ల దూరం లోపు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లా స్వీప్ నోడల్ అధికారి డీఆర్‌డి ఎ శ్రీనివాస్ కుమార్ 55 సారి రక్తాన్ని దానం చేసిన ందుకు అభినందించారు. మొత్తం 174 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ) సిహెచ్ మహేందర్ జీ, ఎస్సి కార్పొరేషన్ ఈడి తుల రవి , పంచాయతి రాజ్ ఈఈ అజయ్ కుమార్, డిపిఆర్ఓ ఎండి రఫిక్, జిల్లా మైనారిటీ అధికారిని ప్రేమలత, జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లెనిన , జిల్లా వ్యవసాయ అధికారి విజయ చంద్ర, డిపిఎం సతీష్, ఏపీడీ ఈజీఎస్ వెంకటనారాయణ పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ తప్పనిసరి ప్రక్రియ

విధులు నిర్వర్తించే ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి ప్రక్రి య అని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టరేట్ కార్యాలయ సూపరింటెండెంట్ తహ సిల్దార్ సరికొమ్ముల సమ్మయ్య ఉద్యోగ విరమణ కార్యక్రమానికి అదనపు కలెక్టర్‌లు పి శ్రీజ, సిహెచ్ మహేందర్ జీతో కలిసి ఆమె హాజరై మాట్లాడారు.సరికొమ్ముల సమ్మయ్య కలెక్టరేట్ కార్యాలయ సూపరింటెం డెంట్ గా, వెంకటాపురం తహసిల్దార్‌గా నిర్వహించిన విధులు ప్రశంస నీయమని తెలిపారు. కార్యక్రమంలో కలెక్టరేట్ కార్యాలయ పరిపాలన అధికారి అల్లం రాజ్ కుమార్, తహసీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, సీనియర్ అసిస్టెంట్లు, కుటుంబ సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రులపై అవగాహన

నవతెలంగాణ - ములుగు

'ప్రైవేటు హాస్పిటల్ వద్దు-ప్రభుత్వ హాస్పిటల్ ముద్దు' అనే నినాదంతో ప్రజలకు మంగళవారం రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పోరిక రవీందర్ అవగాహన కల్పించారు. ములుగు మండలం మదనపల్లి గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి గర్భిణీలకు అవగాహన కల్పించారు. ప్రజలు ఎండ తీవ్రతను తట్టుకు నేందుకు తీసుకోవాలని వివరించారు. అనంతరం గర్భిణీలకు పండ్లు అం దించారు. అదే గ్రామానికి చెందిన టిబి బాధితురాలిని పరామర్శించి ఆరోగ్య స్థితి తెలుసుకుని తగు సూచనలు ఇచ్చారు.

భారతదేశ సుస్థిరత బీజేపీతోనే సాధ్యం

ఎంపీ అభ్యర్థి అజ్మీరా సీతారాంనాయక్

నవతెలంగాణ-గోవిందరావుపేట

భారతదేశ సుస్థిరత బీజేపీతోనే సాధ్యం అని బిజెపి మహబూబాద్ ఎంపీ అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్ అన్నారు. మంగళవారం మండ లంలో పార్టీ మండల అధ్యక్షుడు మద్దినేని తేజ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో సీతారాం నాయక్ పాల్గొని మాట్లాడారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో నేడు భారతదేశంలో ఒకటిగా ఉందంటే బీజేపీ ఆర్థిక వ్యవస్థ వల్లే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని అన్నారు. ఓట్ల కోసమే రుణమాఫీ ఘట్టాన్ని తెరపైకి తెచ్చారని అన్నారు. తనను అధిక మెజారిటీతో గెలిపించాలని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలోములుగు జిల్లా అధ్యక్షులుసిరికొండ బలరాం, గోవిందరావుపేట పార్లమెంట్ ఎన్నిక ఇంచార్జ్ రవీంద్ర చారి, మహబూబాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ తక్కలపల్లి దేవేందర్ రావు, మాజీ జెడ్పిటిసి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు నామవరపు విజయలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శికర్ర సాంబశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



'10' ఫలితాలలో 94.45 శాతం ఉత్తీర్ణత

ములుగు డీఈఓ జి పాణిని



నవతెలంగాణ - ములుగు

రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో ములుగు జిల్లా రాష్ట్రంలో 94.45 శాతం ఉత్తీర్ణత సాధించి13వ స్థానంలో స్థా నంలో నిలిచిందని, ఈ సందర్భంగా ఉత్తీర్ణులైన వి ద్యార్థులందరికీ ములుగు డీఈఓ పాణిని శు భాకాంక్షలు తెలిపారు. ములుగు జిల్లాలో ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో 16 మంది, ప్రైవేటు యాజమాన్యంలో ఐదుగురు విద్యార్థులు 10/10 జిపిఎ సాధించారన్నారు. సంబంధిత యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విషయ నిపుణులు, డిసి ఈబి కార్యదర్శి విజయమ్మ, ఏసిజిఇ అప్పని జయ దేవ్, సమగ్ర శిక్ష ఆర్డినేటర్లు రాజు, రమాదేవి, సాంబయ్యకు శుభాకాంక్షలు తెలి పారు. జిల్లా వ్యాప్తంగా 3081 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 2910 మంది ఉత్తీర్ణులు అ య్యారన్నారు. మొత్తంగా 94.45 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో 13వ స్థానంలో ములుగు జిల్లా నిలవడం జరిగిందన్నారు. ఇందులో బాలురు 1614 మంది విద్యార్థులు హాజరు కాగా 1494 మంది వి ద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 1467 మంది బాలికలు హాజరు కాగా 1416 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇం దులో బాలికల ఉత్తీర్ణత శాతం 96.52 శాతం కాగా, బాలుర ఉత్తీర్ణతశాతం 92.52 శాతంగా ఉంద న్నారు. ఏసిజిఈ జయదేవ్ మాట్లాడుతూ పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులు నిరుత్సాహ పడకుండా సప్లమెంటరీ పరీక్షలకు సంసిద్ధులు కావాలని కోరారు. కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలలో ములుగు జిల్లా వ్యాప్తంగా 94 శాతం మంది విద్యా ర్థులు ఉత్తీర్ణత సాధించగా 10 జిపిఏతో అత్యధికంగా కేజీబీవీ కన్నాయిగూడెం విద్యార్థిని కే శివాని అత్యు న్నత జిపిఏ సాధించడం జరిగిందన్నారు. జిల్లాలో కేజీబీవీ మంగపేట, కన్నాయిగూడెం పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఈ సంద ర్భంగా అత్యుత్తమ ఫలితాల సాధనకు కృషి చేసిన ఎస్ఓలు, ఉపాధ్యాయ బృందాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, జెండర్ అండ్ ఈక్విటీ కోఆర్డినేటర్ రమాదేవి అభినందించారు. ఉత్తీర్ణులైన విద్యార్థి నులకు అభినందనలు తెలిపారు.

మాలోత్ కవిత గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

జెడ్పీ చైర్మన్, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి



నవతెలంగాణ - ములుగు

బీఆర్ఎస్ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపే లక్ష్యంగా బిఆర్ఎస్ పార్టీ ప్రతి నాయకుడు, కార్యకర్త పనిచేయాలనీ జడ్పీ చైర్మన్,పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ అత్యవసర సమావేశాలు మండల అధ్యక్షులు పల్లెపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. బడే నాగజ్యోతి, మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి సుధీర్ హాజరై మాట్లాడారు. మాలోత్ కవితక్కను గెలిపించి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్‌కి కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. కెసిఆర్ తోనే తెలంగాణ అభివద్ధి సాధ్యమని అన్నారు. ములుగు జిల్లాలను ఇచ్చింది కేసీఆర్, ములుగు జిల్లాకు గిరిజన యూనివర్సిటీ తీసుకొచ్చింది కూడా కేసీఆర్ అన్నారు. మల్లంపల్లి గ్రామాన్ని మండలం గా ప్రకటించింది కూడా కేసీఆర్ అన్నారు. కవితను భారీ మెజార్టీతో పార్లమెంట్‌కు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వుర విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీటీసీలు లు,సత్యం స్వామి రావు, రమేష్ రెడ్డి, లాలు, మహేష్, నరసింహులు, మాజీ సర్పంచులు, సంపత్, రూప్ సింగ్, పాప, నారాయణ, రాజా హుస్సేన్, సంపత్ రావు, రామారావు, మల్లయ్య, ములుగు మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల అధ్యక్షులు సీనియర్ నాయకులు టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సీఎం సభ సక్సెస్...







జన జాతర సభకు సిపిఐ (ఎం) సిపిఐ మద్దతు

భారీగా తరలివచ్చిన ప్రజలు

కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం

నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో మంగళవారం జరిగిన సీఎం సభ సక్సెస్ అయింది. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో జరిగిన జనజా తర బహిరంగ సభకు రాష్ట్ర మంత్రులు దుద్దుల శ్రీధర్ బాబు, కొండ సురేఖ, ధనసరి అనసూయ (సీతక్క)లతోపాటు వరంగల్ పార్లమెంటు పరిధిలోని ఎమ్మెల్యేలు హాజరయ్యారు. సందర్భంగా మధ్యాహ్నం 4 గంటల నుండి మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజలను ఉద్దేశించి బిజెపి, టిఆర్ఎస్ ప్రభుత్వాల వైఫల్యాలను వివరించారు.సాయంత్రం 5 గంటల 4 నిమిషాలకు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ ప్రసంగాన్ని మొదలుపెట్టడంతో నాయకులు హోరె త్తించారు. దీంతో సభా ప్రాంగణమంతా కేరింత లతో దద్దరిల్లిపోయింది.

సీపీఐ(ఎం), సీపీఐ మద్దతు..

రేగొండ మండల కేంద్రంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధ్యక్షతన జరి గిన జన జాతర బహిరంగ సభకు నాయకులు కార్యకర్తలతో కలిసి జన జాతర సభలో పాల్గొని ఇండియా కూటమి అభ్యర్థి కడియం కావ్య గెలుపున కు సీపీఐ(ఎం), సిపిఐ పార్టీలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ఇందులో భాగంగానే సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జె .వెంకటేష్, సిపిఐ కేంద్ర కమిటీ సభ్యులు చాడ వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కలపల్లి శ్రీనివాసరావు లు ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. బిజెపి, టిఆర్ఎస్ ప్రభుత్వాల పరిపాలన వైఫల్యాలను ఎండగట్టి కూట మి అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలని పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం జిల్లా కార్య దర్శి బందు సాయిలు, సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, సిపిఐ(ఎం) నాయకులు వెలిశెట్టి రాజయ్య, సోతుకు ప్రవీణ్, వేముల శ్రీకాంత్, లతోపాటు సిపిఎం సిపిఐ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భారీగా తరలివచ్చిన ప్రజలు..

రేగొండ మండల కేంద్రంలో జరిగిన జనజాతర బహిరంగ సభకు ప్రజలు భారీగా తరలివచ్చారు. ఎండను సైతం లెక్కచేయకుండా, పురుషులతో పటు మహిళలు బహిరంగ సభ ముగిసే వరకు ఉన్నారు.

కాంగ్రెస్‌లో నూతనో త్సాహం..

జన జాతర బహిరంగ సభ సక్సెస్ కావడంతో జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల్లో నూతనో త్సాహం కనబడింది. సిపిఐ (ఎం) సిపిఐ మద్దతుతోవరంగల్ పార్లమెంటు బిజెపి ,బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థుల ఓటమి తప్పదని కడియం కావ్య గెలుపు ఖరారైందని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని హర్షం వ్యక్తం చేశారు.

ఎస్ఎస్‌సి ఫలితాల్లో తేజస్వి విజయదుందుబి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మంగళవారం విడుదలయిన ఎస్ఎస్‌సి 2024 పరీక్ష ఫలితాల్లో తేజస్వి పాఠశాల విద్యార్థులు తమ విజయ పరంపరను కొనసాగించి, 104 మంది, పది గ్రేడ్ పాయింట్స్ సాధించారు. నయీంనగర్, పోచమ్మకుంట, ప్రశాంత్ నగర్ బ్రాంచీలలో విద్యార్థులతో ఎక్కువ విద్యార్థులకు 10 గ్రేడ్ పాయింట్స్ సాధించడం తేజస్వి ఘనత. గత చరిత్రను ఎప్పటిలాగానే కొనసాగిస్తూ మొదటి స్థానాన్ని నిలబెట్టుకుంది. సంవత్సారాలు మారినా, విద్యార్థులు మారిన విజయం మాత్రం కొనసాగించడం తేజస్వి పాఠశాల లక్ష్యం. ఈ విజయ పరంపర కొనసాగించిన విద్యార్థులకు వారి వెనుక నుండి సహకరించిన బోధన, బోధనేతర సిబ్బందికి, తల్లిదండ్రులకు పాఠశాల చైర్మన్ రేవూరి జెన్నారెడ్డి , పిల్లలమర్రి చంద్రశేఖర్ , ప్రిన్స్ పాల్ జె.పి.రావు, సంధ్య, సహజ అభినందనలు తెలిపారు.



ఎస్ఎస్‌సీ ఫలితాల్లో వడ్డేపల్లి ప్రభుత్వ విద్యార్థుల విజయకేతనం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

హనుమకొండ జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించిన ఏకైక పాఠశాల గా ప్రభుత్వ ఉన్నత పాఠశాల వడ్డేపల్లి రికార్డు సాధించింది. మంగళవారం వెల్లడించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల వడ్డేపల్లి నుండి 25 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 25 మంది విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణతతో విజయం సాధించినట్లు హెచ్‌ఎం కుంట రవికుమార్ తెలిపారు. 9.8 జీపీఏతో మట్టెపల్లి రక్షిత, 9.2 జీపీఏతో అమీరి శెట్టి సహస్ర, 8.7 జీపీఏతో కళ్లెం ప్రకాష్, 8.7 జీపీఏతో మాకుల షరాణి, అందరు విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారన్నారు. ఈ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ఉత్తమ ప్రతిభ కనపరిచినారని హెచ్‌ఎం వివరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కస్తూరావు కందగట్ల సురేశ్, నర్సింహా రెడ్డి ప్రత్యూష, కృష్ణవేణి, రాజగోపాల చారి, భాగ్య కుమారి, మల్లా రెడ్డి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నాలుగు రాష్ట్ర ర్యాంక్‌లతో డిస్నీలాండ్ విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-దామెర

మండలం ఒగ్లాపూర్ డిస్నీల్యాండ్ ఈటెక్నిక్ పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో నాలుగు రాష్ట్ర ర్యాంకులతో విజయకేతనం ఎగురవేశారు. పరీక్షకు హాజరైన మొత్తం 122 మంది విద్యార్థులలో 10/10 జీపీఏ ర్యాంకులు సాధించిన విద్యార్థులు నలుగురు మట్టా ప్రణీత్ యాదవ్, భూమా యశ్వంత్, మట్టపల్లి శ్రీకాంత్, జాడి భవ్య, ఆరుగురు విద్యార్థులు 9.8 పదిమంది విద్యార్థులు 9.7 ఉత్తీర్ణతను సాధించినందుకు పాఠశాల ముఖ్య సలహాదారులు డి.మల్లయ్య, డి సదయ్య, లక్ష్మీనివాసం కరస్పాండెంట్ శోభారాణి డైరెక్టర్లు డి రాకేష్, దినేష్ చందర్ హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అందుకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని యజమాన్యం, తల్లిదండ్రులు అభినందించారు.

దొంతి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-దుగ్గొండి



మండల కేంద్రానికి చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్ కు రాజీనామా చేసి నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండలాధ్యక్షుడు ఎర్రబెల్లి బాబు ఆధ్వరంలో మంగళవారం నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి దొంతి ఆహ్వానించారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో బోటికే సంజీవ, మడిపెల్లి చంద్రమౌళి, అపరాధపు కుమారస్వామి, కుసుమ సత్యనారాయణ, ముప్పురపు రవీందర్, శ్రీనివాస్, వేముల రాజు పలువురు చేరారు. కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు వేముల ఇంద్రదేవ్, సీనియర్ నాయకులు బూర్గు రవీందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొలిపాక బుచ్చయ్య, తదితరులు ఉన్నారు.

సీఎం సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-శాయంపేట

రేగొండ మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొనే జన జాతర బహిరంగ సభకు మంగళవారం కాంగ్రెస్ నాయకులు వాహనాలలో భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. మండల పరిధిలోని గ్రామాల నుండి 6000 మంది తరలి వెళ్లినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి తెలిపారు. వీరిలో ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, మాజీ సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి, నాయకులు దుబాసి కష్ణమూర్తి, మారపల్లి రవీందర్, చిందం రవి, మార్కండేయ తదితరులు పాల్గొన్నారు.

మండల టాపర్‌గా మామిడి ఇందు



నవతెలంగాణ-నడికూడ

పదవ తరగతి పరీక్షల ఫలితాలలోమండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో చదువుతున్న మామిడి ఇందు 9.5 జీపిఎ సాధించి మండల టాపర్ గా నిలిచింది. ఉన్నత పాఠశాల రాయపర్తి, కంటాత్మకూర్ లో చదివిన అక్షయ 9 జీపిఎ, వర్షిత్ కుమార్ 9 జీపిఎ సాధించి ద్వితీయ స్థానం, ఉన్నత పాఠశాల రాయపర్తిలో చదివిన అక్షయ నందు 8.8 జీపిఎ సాధించి తృతీయ స్థానాలోల నిలిచారు. ఈ సందర్భంగా హెచ్‌ఎంలు హనుమంతరావు, వేణుగోపాలస్వామి, శోభారాణి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలతో పోటీ పడి మంచి జీపిఎ సాధించడానికి అహర్నిశలు కృషి చేసిన హెచ్‌ఎంలు, ఉపాధ్యాయ బృందానికి పిఆర్టియు నడికుడ మండల శాఖ అధ్యక్షులు అచ్చ సుదర్శన్, ప్రధాన కార్యదర్శి కటుకొజ్వాల సతీష్, మండల శాఖ కార్యవర్గము రాష్ట్ర బాధ్యులు జిల్లా బాధ్యులు అభినందనలు, కృతజ్ఞతలు, అలాగే మండల ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

పది ఫలితాల్లో బాలురదే హవా : ఎంఈవో

నవతెలంగాణ-చెన్నారావుపేట



రాష్ట్ర విద్యాశాఖ అధికారులు మంగళవారం పదవ తరగతి పరీక్ష ఫలితాలను విడుదల చేశారని మండల విద్యాశాఖ అధికారి వి. రత్నమాల తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ ఫలితాలలో చెన్నారావుపేట మండలం నుండి పదవ తరగతి పరీక్షలకు 369 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. ఇందులో బాలురు 205, బాలికలు164 మంది విద్యార్థులు పాల్గొన్నారు అని తెలిపారు. నేడు వెలువడిన పరీక్ష ఫలితాల్లో మొత్తం 334మంది విద్యార్థులకు గాను బాలురు 188, బాలికలు146 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్టు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక మార్కులను మోడల్ స్కూల్ నుండి ఎల్.నవ్యశ్రీ 9.7 జీపీఏ సాధించారన్నారు. సిద్ధార్థ ప్రైవేట్ పాఠశాల అత్యధిక మార్కులను జి.అజయ్ 9.8 జీపీఏ సాధించినట్లు తెలిపారు. మండలంలోని పదవ తరగతిపరీక్ష ఫలితాలలో 90.51 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్టు తెలిపారు. మండలం లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఎంఈవోఅభినందించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ బైరి సరళ, హెచ్‌ఎం పాపమ్మ, ప్రభాకరరావు, జయ, సలీమ్, రవీందర్, ప్రసన్నలక్ష్మి, జ్యోతి విద్యార్థులను అభినందించారు.

గురిజాల జెడ్పీహెచ్ఎస్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-నర్సంపేట



10వ తరగతి పరీక్షల్లో గురిజాల జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ఉత్తమ గ్రేడ్ పాయింట్ లను సాధించారు. మర్రి శ్రీష్మ 9.5 జీపీఏ సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. గొడిశాల చంద్రిక, నామాల దివ్యశ్రీ 9.3 జీపీఏ, ఎడ్ల ఈశ్వర్ సందేశ్, గట్టు ప్రమోద్, గుర్రం శిల్ప 9.3 జీపీఏతో ఉత్తమ ఫలితాలతో ఉత్తీర్ణులు అయ్యారు. విద్యార్థులను హెచ్‌ఎం గుడిపూడి రాంచందర్‌రావు, ఉపాధ్యాయులు అభినందించారు.

పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఎవరివైపు ..?

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఎన్నికల వాతావరణం వేడెక్కుతున్న సందర్భాలలో దేశ, రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు సంభవిస్తుంటాయి. అలాంటి తరుణంలో వివిధ పార్టీల నాయకులు ఓటర్లను వ్యయ ప్రయాసలతో మభ్యపెట్టి తమ పంతం నెగ్గించుకుంటారు. ప్రజాస్వామ్య దేశంలో స్వేచ్ఛ సమానత్వం కనుమరుగవుతున్న పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయి. ఈ ప్రభావాన్ని ఎదుర్కోవాలంటే కేవలం ఓటు ద్వారానే సాధ్యమవుతుంది. ప్రజాస్వామ్యంలో ప్రజా ప్రతినిధులు హక్కులను కాలరాస్తుంటే దీనిని అరికట్టవలసిన నాయకులలో నాయకత్వ లక్షణాలు కనుమరుగయ్యాయి. అది వివిధ పద్ధతుల్లో రూపాంతరాలు చెంది ఓటర్ల మనోభావాలను విచ్ఛిన్నం చేసి పరిస్థితులు అవతరించాయి. ఐదు సంవత్స రాలు అధికారం అనుభవిస్తారు. కాని మళ్లీ అదే నాయకులు స్వలాభం కోసం పార్టీలు మారి అధికార ఊబిలో తమ ప్రాబల్యాన్ని చాటుకుని నిలదొక్కుకుని కొనసాగుతుంటారు. మంచి అభిప్రాయం ఉన్న అధికార పార్టీలపై నమ్మకం సడలి అవి ఓట్ల రూపంలో బయటకు వస్తే ఎన్నికల్లో పార్టీల మనుగడకే ప్రమాదకరంగా మారుతుంది.

అధికార కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి ...

గత పదేళ్లుగా బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో నియంత పాలన జరిగింది. రాష్ట్రస్థాయి నుంచి గ్రామ, మండల, జిల్లాల వరకు ఆ పార్టీ నాయకులపై అనేక అవినీతి, అక్రమాలు, భూ కబ్జాలు, నిధుల కుంభ కోణం, సంక్షేమ పథకాల్లో కమీషన్ల దోపిడీ, ప్రభుత్వ నిబంధనల ఉల్లంఘన, ఇలా లెక్కకు మించి తగ్గని ఘనకార్యాలు. తాము అధికారమే అస్త్రంగా సామాజికవర్గ అభివద్ధి లక్ష్యంగా దోపిడీదారులు ఇష్టారాజ్యాంగా చెలరేగిపోయారు. ఊర్ల మీద పడి రజాకార్ల వలె మరీ దోచుకున్నారు. ప్రజల ఆస్తులతో పాటు ప్రభుత్వ ఆస్తులను పూర్తిగా ఎగనామం పెట్టారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో చేసిన అక్రమాలు బహిర్గతం అవడంతో శిక్షలు తప్పించుకోడానికి రక్షణ కోసం అధికార పార్టీ నీడలోకి ప్రవేశించేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. వాళ్లు అధికారంలో ఉన్నపుడు ప్రతిపక్ష పార్టీలుగా ఉన్న కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలను అనేక ఇబ్బందులకు గురిచేసిన వారే ప్రతిపక్ష పార్టీలు అధికారంలోకి రావడంతో ఆ పార్టీల కండువా కప్పుకునేందుకు సిద్ధమయ్యారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ, గ్రామస్థాయిలో అధికార పార్టీ కార్యకర్తలలో తీవ్ర అసంతప్తి పెరుగుతుంది. మమ్మల్ని కష్టాలు పెట్టిన వాళ్లను ఎలా పార్టీలోకి తీసుకుంటారని కార్యకర్తలు బాహాటంగానే నిలదీస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో స్థానిక కార్యకర్తలపై ఆధారపడి ఆయాపార్టీలకు ఓట్లు పడతాయి. వారి అసమ్మతి నాయకులు అయితే అధికార కాంగ్రెస్, బీజేపీలకు తీవ్రమైన నష్టం వాటిల్లుతుంది.

సాంప్రదాయ ఓట్లు విచ్ఛినం

నీ అంత పాలన నుంచి విముక్తి జరిగిందని భావించే ప్రజలకు, మేధావులకు, కవులకు, సమాజాన్ని ప్రభావితం చేయగలిగే వ్యాఖ్యతలు, జర్నలిస్టులు, విద్యావంతులు, విద్యార్థులు, కాం గ్రెస్, బీజేపీల్లో ప్రతీ అంకాన్ని నికితంగా పరిశీలిస్తున్నారు. ఇప్పటికే గతంలో గాయాలకు ఉపశమనం కోసం చూస్తున్న మెజార్టీ బాధితులు గ్రామాల్లో కుప్పలు, తెప్పలుగా ఉన్నారు. అధికార పార్టీల కు వ్యతిరేకంగా ఇతర ప్రత్యామ్నాయ పార్టీలను ప్రమోట్ చేయగలిగితే సాంప్రదాయ ఓట్లు చీలిపోయే ప్రమాదం ఉంది.

కష్టపడే కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వాలి

అధికార పార్టీలో చేరుతున్న నాయకుల గత పాలనలో వ్యవహార శైలిని తెలుసుకోవాలి. ప్రజల్లో దుర్మార్గంగా పేరు తెచ్చుకున్న నాయకులకు కండువాలు కప్పి భుజాన పెట్టుకోవద్దని ప్రజల బలమైన అభిప్రాయం. అలా పెట్టుకున్న బీఆర్ఎస్ పార్టీకి ఈరోజు ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను కూడ గట్టుకుంది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ కూడా అదే బాటలో ప్రయాణిస్తుంది. దీంతో భవిష్యత్లో కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ప్రజల్లో నుంచి ఇమేజ్ తోపాటు ఎలాంటి అవి నీతి, అక్రమాలు, మరకలు లేనివారిని చేర్చుకుంటే ఆయా పార్టీల కార్యకర్తలకు వారి పార్టీపై ప్రగాఢమైన నమ్మకం పెరుగుతుంది. అలా కాదనుకుంటే ఈరోజు బీఆర్ఎస్ పార్టీకి పట్టిన గతే పట్టే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

వెనుకడుగు వేస్తున్న యువత : వెవాలుగొండరాజు, స్థానికుడు



ప్రస్తుత రాజకీయాలు చూస్తుంటే యువత రాజకీయాలకు రావాలంటే వెనక అడుగు వేస్తున్నారు. మనకు రాజ్యాంగం ద్వారా వచ్చిన ఓటు హక్కును కూడా వినియోగించుకోవడానికి రాజకీయ నాయకులు చూస్తే అసహ్యం వేస్తుంది అన్నారు. ఎవరు నాయకులుఏ పార్టీలో ఉన్నారు తెల్లారేసరికి ఏ పార్టీ మారుతున్నారు అర్థం కావడం లేదు. ప్రస్తుత రాజకీయాలు, ఒక పార్టీలో గెలిచినవారు ఒకే పార్టీలో ఉండాలని చట్టం తీసుకురావాలి అప్పుడే న్యాయం జరుగుతుంది. ఈరోజు ఉన్న నాయకులు కేవలం వారి స్వార్థ ప్రయోజనాల గురించి వ్యాపారాల గురించి వారు చేసిన అవినీతి కప్పిపుచ్చుకోవడానికి ఏ పార్టీ అధికారంలో ఆ పార్టీలోకి ముందు వరుసలో ఉంటారు, ఇప్పుడు వరంగల్ పార్లమెంట్ నుంచి పోటీ చేసే ముగ్గురు అభ్యర్థులు కూడా బిఆర్ఎస్ లో మిత్రులుగ ఉన్నారు. ఇప్పుడు శత్రువులుగా ఒకరి గురించి ఒకరు విమర్శించుకుంటున్నారు.

గతంలో బి ఆర్ ఎస్ చేసిన తప్పులు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పథకాలపై అభివద్ధిపై దష్టి పెట్టాలని కోరారు.

ఎస్ఎస్‌సీలో ఎల్లాపూర్ ఎస్వీఆర్ విద్యార్థుల ప్రభంజనం



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎల్లాపూర్ శివారు ఎస్వీఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో అత్యంత ప్రతిభకనబర్చి ఉత్తమ శ్రేణి ఫలితాలు సాధించి విజయకేతనం ఎగురవేసారు. కేవలం బోధన మాత్రమే కాకుండా నిర్దిష్ట నైపుణ్యాల పరిజ్ఞానాన్ని అందిస్తూ విలువలే ప్రధానంగా కొనసాగుతున్న ఎస్వీఆర్ సూకల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాల గత 15 సంవత్సరాల నుంచి నూటికి నూరు శాతం ఫలితాలతో విజయఢంకా మోగిస్తూ వస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన 10వతరగతి ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా 6 మంది విద్యార్థులు 10 జీపీఏ, 12 మంది 9.8 జీపీఏ, 17 మంది 9.7 జీపీఏ, 19 మంది 9.5 జీపీఏ, 19 మంది 9.3 జీపీఏ, 24 మంది 9.2 జీపీఏ, 125 మంది 9 నుంచి ఆపైగా జీపీఏ ఫలితాలను సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా 10వ తరగతి ఫలితాలలో 10 జీపీఏ సాధించిన ఆర్.అద్విప్‌కుమార్, కె.మణిదీప్, యు.జశ్వంత్, టి.చరణ్‌సాయి,ఎం.ఆకాశ్, డి.విష్ణువర్ధన్‌లతో పాటు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ జగన్‌మోహన్, పాఠశాల ప్రిన్సిపాల్ శేషగిరి రావు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జగన్‌మోహన్ మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాదించడానికి గల కారణం పాఠశాలలో నిర్వహించే ప్రత్యేకమైన బోధనావ్యూహాలు, నిర్దిష్ట ప్రణాళికలేనని అన్నారు. ప్రతి కార్యక్రమంలో నైతిక, సామాజిక విలువలు ఉండేలా బోధిస్తూ విద్యార్థులలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేలా విద్యను అందించడమేనన్నారు.

పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన జ్యోతిబా పూలే విద్యార్థినీలు

నవతెలంగాణ-ఖానాపురం

రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల,గురుకులాల్లో చదువుతున్న బాల,బాలికలు అత్యధిక శాతం ఉత్తీర్ణత సాధించారు. ఫలితాల్లో మండల వ్యాప్తంగా బాలికలదే పైచేయిగా నిలిచింది.మండల వ్యాప్తంగా 350 మంది బాల బాలికలు పదవ తరగతి పరీక్షలు రాయగా 323 మంది ఉత్తీర్ణతతో 95.85 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు నోడల్ ఆఫీసర్ చరణ్ సింగ్ తెలిపారు.మండలంలోని ఐనపెల్లి గ్రామంలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమపాఠశాలలో 77 మంది విద్యార్థినిలకు గాను 100 శాతం ఉత్తీర్ణత సాధించగా 10 జీపీఏను ఐదుగురు విద్యార్థినిలు కుర్ర అమూల్య,నల్లపు తేజశ్రీ,అక్కల దివ్యశ్రీ,తాళ్లూరి గౌతమి,చెలిమల్ల కావేరి సాధించి మండల టాపర్లుగా నిలిచారని ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ తెలిపారు.కేజీబీవీ పాఠశాలలో 49 విద్యార్థినులకు గాను 49 మంది ఉత్తీర్ణత సాధించి 100% రిజల్ట్ తో 9.3 జీపీఏతో బోడ ఝాన్సీ టాపర్ గా నిలిచింది. ఆదర్శ పాఠశాల బుధరావుపేటలో 89 మందికి గాను 79 మంది ఉత్తీర్ణత సాధించగా ముగ్గురు విద్యార్థులు 9.5 జీపీఏతో పాఠశాలలో టాపర్లుగా నిలిచారు.ఈ సందర్భంగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని,విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

పది ఫలితాల్లో గుడిబడి విజయభేరి

నవతెలంగాణ-కాశిబుగ్గ

మంగళవారం విడుదలైన పదవ తరగతి ఫలితాలలో కాశిబుగ్గలోని నరేంద్రనగర్ ప్రభుత్వ పాఠశాల (గుడిబడి) విద్యార్థులు విజయభేరి మోగించారు. మొత్తం 177మంది విద్యార్థులు ఎస్ ఎస్ సి పరీక్షలకు హాజరు కాగా అందులో 153 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు. తెలిపారు. పాఠశాలకు చెందిన ధర్మపురి సురేందర్, కందుకూరి అక్షిత్ 10జీపిఏ సాధించగా, నలుగురు విద్యార్థులు 9.8జీపిఏ, ఇద్దరు 9.7జీపిఏ, నలుగురు విద్యార్థులు 9.5జీపిఏ సాధించినట్లు తెలిపారు. ఈసందర్భంగా 10 జీపిఏ సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాదం వెంకటేశ్వర రావు, కుమారస్వామి, శ్రావణ్ కుమార్, అజయ్ బాబు, షౌకత్ అలీ, కలీం, వేణు, తదితరులు పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలియజేశారు.



స్నేహితుడి కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-చెన్నారావుపేట



బాల్యమిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి స్నేహితులు ఔదార్యాన్ని చాటుకున్నారు. మండలంలోని తడక అనిల్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు, అనిల్ భార్య గతంలో అనారోగ్య మృతి చెందడంతో 7ఏళ్ల లోపు చిన్నారి నిరాధారణతో ఉన్నారని తెలుసుకున్న స్నేహితులు సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. 2006-07 చిన్ననాటి స్నేహితుల ద్వారా రూ.25 వేలు సేకరించి పాప పేరున పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేశారు. భవిష్యత్తులో పాపకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మిత్రులు మాదాసి రమేష్, మండ విక్రమ్, తడక రాజు, తడక నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాలలో సుజాత విద్యార్థుల జయకేతనం



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండల కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ విద్యార్థులు 2024 విద్యా సంవత్సరం పదవ తరగతి ఫలితాలలో విజయకేతనం ఎగురవేసినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఆకుతోట శాంతారాంకర్ణ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో జరిగిన విద్యార్థుల అభినందన సభలో పది ఫలితాలలో 9.8జీపీఏ సాధించిన ఆకుతోట హరిచందనను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరీక్ష రాసిన విద్యార్థుల్లో ఆకుతోట హరిచందన 9.8 గ్రేడు సాధించి మొదటి స్థానంలో నిలవగా గంట సహస్ర 9.5 జీపీఏ, జూపాక అమూల్య 9.3 జీపీఏ, ఆలేటి శ్రీనిత 9.0 జీపీఏ, కత్తెర ఐశ్వర్య 9.0 జీపీఏ సాదించినట్లు తెలిపారు. గత పది సంవత్సరముల నుండి 10వ తరగతి పరీక్షల్లో 10 జీపీఏతో పాటు ఉత్తమ గ్రేడ్లు సాధించి ఉన్నత విద్యను అర్జిస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరము కూడా ఆకుతోట హరిచందన 9.8 గ్రేడ్‌తో పాఠశాల ఉన్నత గ్రేడ్ సాధించడం అభినందనీయమన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ శాంతారామ్ కర్ణ, వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మణ్, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

కవులు, రచయితలపై మతోన్మాదుల దాడి దుర్మార్గం

నవతెలంగాణ-హనుమకొండ

లౌకిక విలువలు- సాహిత్యం అను అంశ పై వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయంలో ఇటీవల జరిగిన రచయితల సదస్సుపై ఏబీవీపీ మతోన్మాద గుండాలు దాడిచేయడం అత్యంత దుర్మార్గమని ,దుండగులపై కఠిన చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు పునరావృ తంకాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రచయితలపై భౌతిక దాడులకు పాల్పడడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. మతోన్మాదుల ఈ ఆగడాలను, దాడులను ప్రజలు ప్రజాస్వామికవాదులు ముక్తకంఠంతో ఖండించాలన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ మోడీ ప్రభుత్వ హయాంలో దేశవ్యాప్తంగా మేధావులపై,రచయితలపై,కవులపై కళాకారులపై, ప్రజాస్వామిక వాదులపై మతోన్మాద అల్లరి మూకల దౌర్జన్యాలు దాడులు పెరిగిపోయాయ న్నారు. ప్రముఖ కవులు రచయితలు గోవిందు పన్సారే , కల్బురిగి ,నరేంద్ర దబోల్కర్, గౌరీ శంకర్ లను ఈ మూకలు హతమార్చిన చర్యలు లేనందున ఇలాంటిదాడులుపెరుగుతున్నాయన్నారు.రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటనస్వేచ్ఛకు ,లౌకికప్రజాస్వామ్య వ్యవస్థకు, దేశ ఐక్యతకు మతోన్మాదుల విధానాలతో తీరని విఘాతం కలిగిందన్నారు. అనేక పోరాటాలు అశేషత్యాగాలతో సాధించుకున్న దేశ స్వాతంత్రానికి, ప్రజాస్వామ్యానికి తీరని ప్రమాదం వాటిలిందన్నారు. ప్రజలుప్రజాస్వామ్యవాదులు అప్రమత్తంగా ఉండి పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించి రాజ్యాంగాన్ని, లౌకిక ప్రజాస్వామ్యాన్ని, భావ ప్రకటన స్వేచ్ఛను రక్షించాలని వెంకట్రాములు అన్ని వర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-దామెర

మండలంలోని ఊరుగొండ బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్లో చేరినారు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నివాసంలోని క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో ముప్పు రామస్వామి మండల రైతు సమన్వయ కమిటీ కోఆర్డినేటర్, మల్లాడి కష్టారెడ్డి, పెండ్యాల మధుకర్ రెడ్డి, లక్కిడి చెన్నారెడ్డి, లక్కిడి శ్రీధర్ రెడ్డి, దామసాని ప్రవీణ్ రెడ్డి, నంద్యాల గోపాల్ రెడ్డి, ఐలేశం, అశోక్ తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్న ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు నెలల కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి ఆరు గ్యారంటీల అమలు పథకాల కు ఆకర్షితులై చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దామెర మండల అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేపాక శ్రీనివాస్, జిల్లా నాయకులు శ్రీధర్ రెడ్డి, బీరం సుధాకర్ రెడ్డి, జన్ను మల్లయ్య, జన్ను రామచందర్, నల్ల సుధాకర్, రవీందర్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బ తగలకుండా జాగ్రత్తపడాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఎండలు తీవ్రంగా ఉన్న దృష్ట్యా పిల్లలు, వద్దులు వడదెబ్బ తగలకుండా చూసుకోవాలని కార్పొరేటర్ కావటి కవిత, సంరక్ష హాస్పిటల్ మేడికల్ డైరెక్టర్, ప్రముఖ డయాబెటిక్ స్పెషలిస్ట్ డాక్టర్ అజిత్ మొహమ్మద్ అన్నారు. మంగళవారం నగరంలోని దేశాయిపేట లోని సీకేఎం కళాశాల వద్ద సంరక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక కార్పొరేటర్ కవిత, డాక్టర్ అజిత్ మహమ్మద్‌లు మాట్లాడుతూ షుగర్ వ్యాధి వలన శరీరంలో అన్ని అవయవాలు క్రమంగా దెబ్బతింటాయని అన్నారు. వరంగల్ నగరంలో సంరక్ష హాస్పిటల్ ఆధ్వర్యంలో 23 చోట్ల వేరువేరు తేదీలలో నిర్వహిస్తున్న ఉచిత డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో సంరక్ష హాస్పిటల్ సిబ్బంది రవి కిరణ్, సురేష్, సజన్, సారిక, రమాదేవి, సుమలత, రజిత, రమేష్ పాల్గొన్నారు.

కడియం కావ్యను అధిక మెజారిటీతో గెలిపించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో నిలిచిన అభ్యర్థి కడియం కావ్య ను అధిక మెజారిటీ తో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు. మండలంలోని గోపనపల్లి, అనంతారం ఎంపీటీసీ పరిధిలోని తుర్కల సోమారం, గోరుగుట్ట తండా లలో సమీక్షా సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ ప్రతీ కార్యకర్త ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జెడ్పీటీసీ సింగులాల్,జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు, చౌటపెల్లి సొసైటి చైర్మెన్ గొర్రె దేవేందర్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్, జడ్పీ కో ఆప్షన్ నెంబర్ ఎండి సర్వర్, సీనియర్ నాయకులు గొడుగు భిక్షపతి , మండల నాయకులు అబ్బురపురి వెంకటేశ్వర్లు,యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పదవ తరగతి ఫలితాల్లో ఆర్యభట్ట విద్యార్థుల ప్రభంజనం



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

మంగళవారం వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో ఆర్యభట్ట విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. గత 16 సంవత్సరాలుగా ఎలాంటి పోటీ పరీక్షలు నైనా పబ్లిక్ పరీక్షలోనైనా ఆర్యభట్ట విద్యార్థులదే ప్రభంజనం మార్చ్ 20 24 లో నిర్వహించిన ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించి మరోసారి ఆర్యభట్ట విద్యాసంస్థల ప్రతిభను చాటారు. మొత్తం 60 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా నలుగురు విద్యార్థులు నాగ ప్రసీద లాస్య నాయక్ హరిత్ర వైష్ణవి విద్యార్థులు 10/10 జీపీఏ మార్కులు సాధించారు. సాహితీ శ్రీ పూజ అభినవ్ ప్రీతం నందిని పటేల్ నలుగురు విద్యార్థులు 9.8 జీపీఏ మార్కులు సాధించారు. 9.7 జీపిఏ మార్కులను నలుగురు విద్యార్థులు సాధించారు. 9.0 జీపిఏ ఆ పైన మార్కులు 31 మంది విద్యార్థులు సాధించారు. గణిత శాస్త్రంలో 10 జీపీఏ 25 మంది విద్యార్థులు సాధించగా సామాన్య శాస్త్రంలో 10 జీపీఏ మార్కులు 29 మంది విద్యార్థులు సాధించారు. అత్యున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ నరేష్ చంద్రభారత ప్రిన్సిపల్ శ్రీమతి వీణ చంద్రభారత ఉపాధ్యాయ బందం తల్లిదండ్రులు అభినందించారు.



దాడులు, ఊచకోతలకు మోడీ గ్యారంటీ..

- వరంగల్‌లో కాంగ్రెస్ అభ్యర్థి కావ్యకు సీపీఐ(ఎం) మద్దతు : సీపీఐ(ఎం) వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ సమావేశంలో.. కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య
- హాజరైన కడియం శ్రీహరి, కావ్య

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

మోడీయే గ్యారంటీ అని బీజేపీ నేతలు ప్రచారం చేస్తున్నారని, గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు 2 వేల మంది ముస్లిం మైనార్టీలను ఊచకోత కోసిన మాదిరిగా వారిపై దాడులు చేయడానికి మోడీ గ్యారంటీ అని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య అన్నారు. మంగళవారం హన్మకొండ పట్టణంలోని డీ కన్వెన్షన్ హాలులో నిర్వహించిన సీపీఐ(ఎం) వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గస్థాయి సమావేశానికి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితోపాటు నాగయ్య హాజరై మాట్లాడారు. దేశంలో మతోన్మాద పార్టీ బీజేపీని ఓడించే ఏకైక లక్ష్యంగా తమ పార్టీ ఇండియా కూటమిలో చేరిందన్నారు. ఇందులో భాగంగానే రాష్ట్రంలో 16 పార్లమెంటు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి సీపీఐ(ఎం) భేషరతుగా మద్దతునిస్తున్నట్టు చెప్పారు. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయాలని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తన పదేండ్ల పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం వల్లనే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను చిత్తుగా ఓడించి కాంగ్రెస్‌ను గెలిపించారన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ అబ్బాస్ మాట్లాడుతూ.. దేశంలో ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసింది ప్రధాని మోడీనని అన్నారు. ఈడీ, సీబీఐ.. లాంటి స్వతంత్ర సంస్థలను ఉపయోగించి ఢిల్లీ, జార్ఖండ్ సీఎంలు కేజ్రీవాల్, హేమంత్ సోరెన్‌ను మోడీ జైల్లో పెట్టారని తెలిపారు. తాజాగా సీఎం రేవంత్‌రెడ్డిని కూడా ఉచ్చులో బిగించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

పేదల గుడిసెలను కాపాడే బాధ్యత నాదే : కడియం శ్రీహరి

ప్రభుత్వ స్థలాల్లో పేదలు వేసుకున్న గుడిసెలను కాపాడే బాధ్యత తనదేనని, పేద వర్గం నుంచి వచ్చిన బిడ్డగా, వామపక్షాల పక్షపాతిగా సీఎం రేవంత్‌రెడ్డికి చెప్పి పట్టాలిప్పిస్తానని కాంగ్రెస్ నాయకులు, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హామీనిచ్చారు. దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, అవి బలంగా ఉండాలంటే వామపక్షాలు బలంగా ఉండాలన్నారు. లేదంటే నియంత పాలన వస్తదని తెలిపారు. 25-30 ఏండ్ల క్రితం ఇలాంటి సమావేశాల్లో పాల్గొన్నానని, నాడు ఐక్య ఉద్యమాలు చేశామని, సీపీఐ(ఎం) నాయకులు వెంకటయ్య, జి. నాగయ్య, సీపీఐ నాయకులు భగవాన్‌దాస్, కాళిదాస్ వంటి నేతలతో కలిసి ఐక్యంగా పోరాటాలు చేశామని గుర్తుచేశారు. హయ గ్రీవాచారి భూములు పేదలకు పంచాలని పోరాడా మన్నారు. ఐక్య ఉద్యమాల వల్లనే ప్రజా సమస్యలపై తనకు అవగాహన వచ్చిందన్నారు. నాగయ్య, తాను కలిసి 3 వేల మందికి పట్టాలిప్పించామన్నారు. జన గామ నెల్లుట్ల వద్ద సీపీఐ(ఎం) నాయకత్వంలో వెయ్యి గుడిసెలు వేసుకుంటే వాటిని తొలగించడానికి తీవ్ర మైన ప్రయత్నం జరిగిందని, నాడు గుడిసెలు తొల గిస్తే బాగుండదని జనగామ కలెక్టర్‌కు తానే చెప్పానని తెలిపారు. కమ్యూనిస్టులు క్రమశిక్షణ కలిగిన వారని, ఊరూరు తిరిగి నా బిడ్డ కావ్యను గెలిపిం చాలని కోరారు.

Printed And Published By Nandayala Narsimha Reddy On Behalf Of Navatelangana Printers Private Limited, Printed At Nava Telangana Printers Private Limited Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State, Published At Navatelangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State. Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60887.